www.trinetnews.com
ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

### ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్

హైదరాబాద్: దసరా పండుగ సమీపిస్తున్న వేళ ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కారు శుభవార్త చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు 2024 నుంచి పెండింగ్‌లో ఉన్న డీఏల్లో రెండింటికి సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ ఆమోదం తెలిపింది. డీఏల వల్ల రాష్ట్రప్రభుత్వంపై రూ.2,500 కోట్ల అదనపు భారం పడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కేబినెట్ భేటీ ముగిసిన తర్వాత మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ .. మంత్రి వర్గ నిర్ణయాలను మీడియా సమావేశంలో వివరించారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో విద్యుత్ వినియోగం పెరిగిందని, నిన్న ఒక్కరోజే 19,892 మెగా వాట్ల విద్యుత్ వినియోగం జరిగిందన్నారు.

సంపుటి 01 సంచిక 58 ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు శుక్రవారం అక్టోబర్ 02, 2026 పేజీలు:12 వెల.10/-

# ఫ్లైదుబాయ్ ఘటన.. గొడ్డలితో దాడి చేశాడా?



కెప్టెన్ స్మిత్ మచ్చర్

వయసు: 39 | ఇద్దరు పిల్లలు




**ఫ్లైదుబాయ్ విమానంలో కెప్టెన్‌పై చాడి**

ఫ్లైదుబాయ్ మంటల్లో విమాన కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై తీవ్ర దాడులు అయ్యాయి. తల, చేతులపై కత్తి గాయాలతో తీవ్ర రక్తస్రావం జరిగింది.

**అపస్మారక స్థితిలోనూ.. ధైర్యం చూపిన మచ్చర్**



విమానంలోనే డెంటిస్ట్ ప్రథమ చికిత్స



గాయాలున్నా... కాక్‌పిట్ డోర్ తెరిచారు



తర్వాత అపస్మారక స్థితికి వెళ్లారు



వయసు 39, ఇద్దరు పిల్లలు ఉన్నారని డెంటిస్ట్‌కు తెలిపారు



ల్యాండింగ్ తర్వాత సౌదీ వైద్య బృందం చికిత్స అందించింది

ఒక పైలట్.. వేలాది ప్రయాణికులకు భద్రత। ధైర్యం, బాధ్యత, సేవకు నిదర్శనం

- పైలట్ ప్రాణాలకు ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు.
- మచ్చర్ కుటుంబంతో ప్రధాని మోదీ మాట్లాడారు.

2లో



"మీ ధైర్యాన్ని దేశం ఎప్పటికీ మర్చిపోదు."
--- నరేంద్ర మోదీ

# ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్



హైదరాబాద్: దసరా పండుగ సమీపిస్తున్న వేళ ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కారు శుభవార్త చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు 2024 నుంచి పెండింగ్‌లో ఉన్న డీఏల్లో రెండింటికి సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ ఆమోదం తెలిపింది. డీఏల వల్ల రాష్ట్రప్రభుత్వంపై రూ.2,500 కోట్ల అదనపు భారం పడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కేబినెట్ భేటీ ముగిసిన తర్వాత మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ .. మంత్రి వర్గ నిర్ణయాలను మీడియా సమావేశంలో వివరించారు.

ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో విద్యుత్ వినియోగం పెరిగిందని, నిన్న ఒక్కరోజే 19,892 మెగా వాట్ల విద్యుత్ వినియోగం జరిగిందన్నారు. నిన్నటితో వర్షాకాలం ముగిసినట్టు వాతావరణశాఖ తెలిపిందని, సగటున 17శాతం మేర తక్కువ వర్షపాతం నమోదైందన్నారు. దాదాపు 235 మండలాల్లో తీవ్ర వర్షాభావంతో కరవు పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఎల్‌నినో పరిస్థితులపై కేబినెట్ అత్యవసర నివేదిక సిద్ధం చేస్తోందని తెలిపారు. కేబినెట్ సబ్ కమిటీ నివేదిక సిద్ధం చేశాక.. త్వరలో కేబినెట్ సమావేశమవుతుందన్నారు. ఎల్‌నినో పరిస్థితులపై త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల మేరకు 5,800 మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు టెండర్లు పిలవాలని నిర్ణయించినట్టు తెలిపారు. తెలంగాణ డిజిటల్ మీడియా అడ్వర్టైజ్‌మెంట్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. తొలిదశలో కోహెడ ఫ్రూట్ మార్కెట్‌కు రూ.650 కోట్లు మంజూరుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని పొంగులేటి వివరించారు.

# 9/11 తరహా మారణహోమాన్ని భారతీయుడు నివారించాడు: మోదీ

**ఫ్లైదుబాయ్ పైలట్ స్మిత్ మచ్చర్‌పై మోదీ ప్రశంసలు.**

- ప్రాణాలకు తెగించి 174 మందిని కాపాడారు.
- 9/11 తరహా మారణహోమాన్ని నివారించారు: మోదీ.
- మచ్చర్ ధైర్యం, సమయస్ఫూర్తిని ప్రధాని కొనియాడారు.
- ఆయన దేశ గౌరవాన్ని పెంచారని మోదీ పేర్కొన్నారు.
- మచ్చర్ గతంలో స్పైస్‌జెట్‌లో 10 ఏళ్లు పనిచేశారు.
- మచ్చర్ ధైర్యసాహసాలను స్పైస్‌జెట్ ప్రశంసించింది.



ప్రాణాలకు తెగించి 174 మందిని కాపాడిన ఫ్లైదుబాయ్ పైలట్, భారతీయుడు స్మిత్ మచ్చర్ పై అంతర్జాతీయంగా ప్రశంసలు కురుస్తున్నాయి. ప్రధాని మోదీ మరోసారి ఆయన్ను కొనియాడారు. 9/11 తరహా మారణహోమాన్ని భారతీయుడు నివారించారని అభినందించారు. యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా దిల్లీలో జరిగిన కార్యక్రమంలో మోదీ మాట్లాడారు.

"నిన్న జరిగిన ఘటనలో కెప్టెన్ స్మిత్ మచ్చర్ అసాధారణ సహనం, సమయస్ఫూర్తి, ధైర్యంతో స్పందించారు. ఇజ్రాయెల్ ప్రధాని చెప్పినట్టుగా.. ఒక భారతీయుడు 9/11 తరహా మారణహోమాన్ని నివారించారు. ఆయన మన దేశ గౌరవాన్ని పెంచారు" అని ప్రధాని పేర్కొన్నారు.

**కెప్టెన్.. మీరు మా అందరికీ హీరో: స్పైస్‌జెట్**

ఫ్లైదుబాయ్ విమానయాన సంస్థలో చేరకముందు.. మచ్చర్ స్పైస్‌జెట్‌లో విధులు నిర్వర్తించిన సంగతి తెలిసిందే. తాజా ఘటన నేపథ్యంలో స్పైస్‌జెట్ స్పందించింది. "ఫ్లైదుబాయ్ విమానంలో కెప్టెన్ స్మిత్ మచ్చర్ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ఎన్నో ప్రాణాలను కాపాడాయి. ఆయన స్పైస్‌జెట్‌లో 10 ఏళ్లపాటు పనిచేశారు.

పేజి 2లో ▶

## సర్ ప్రక్రియ గడువు మళ్లీ పొడిగించే ఉద్దేశం లేదు:



2లో

- ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో భాగంగా 92 లక్షల మందికి నోటీసులు ఇచ్చామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ సుదర్శన్‌రెడ్డి తెలిపారు.

## ఖైరతాబాద్‌లో పొరపాటున ఓడిపోయాం.. ఈసారి గెలుపు ఖాయం: కిషన్‌రెడ్డి



తెలంగాణ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్‌తో భాజపాకు పొత్తు ఉండదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు.

2లో

# ఆస్తులపై విచారణకు సిద్ధమా?

## సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్

- ఆస్తులపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణకు సిద్ధమా? అని కేటీఆర్ సవాల్
- రేవంత్‌కు చిత్తశుద్ధి ఉంటే విచారణకు రావాలని డిమాండ్
- తప్పు తేలితే ఏ శిక్షకైనా సిద్ధమని కేటీఆర్ వెల్లడి
- అమెరికాలో ఉద్యోగం చేసి సంపాదించిన డబ్బుతో 2006లో హోటల్ ఏర్పాటు
- ప్రస్తుతం మూడు హోటళ్లు ఉన్నాయని కేటీఆర్ తెలిపారు
- తన హోటళ్లకు రేవంత్ ఉచిత ప్రచారం చేశారని వ్యాఖ్య
- అఫిడవిట్‌లోని వివరాలనే రేవంత్ చెప్పారని కేటీఆర్ పేర్కొన్నారు
- రేవంత్ విద్యపై కేటీఆర్ విమర్శలు చేశారు




2లో

## కరువు మండలాల గుర్తింపులో రెవెన్యూ అధికారులతో సమన్వయం చేయాలి



2లో

## ఖైరతాబాద్ ఉపఎన్నికపై విజయారెడ్డి పిటిషన్..

**విచారణ వాయిదా**



2లో

# వృద్ధుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది



- 33 జిల్లాల్లో దశలవారీగా వృద్ధాశ్రమాలు
- చేయూత పింఛన్ ద్వారా 15.60 లక్షల మందికి లబ్ధి
- వృద్ధాప్యంలో ఆర్థిక భారం పడకుండా పది లక్షల వరకు నగదు రహిత వైద్యం
- వృద్ధుల సంరక్షణ కోసం 1700 మందికి జెరియాట్రిక్ కేర్ వింగ్ లో

వృద్ధుల గౌరవం, భద్రత, ఆరోగ్యం, ఆర్థిక భరోసాకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పష్టం చేశారు. వృద్ధులు తమ సమస్యలను సులభంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా ప్రతి జిల్లాలో ప్రత్యేక అధికారిని నియమించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వృద్ధుల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాల అమలు, వారి హక్కుల పరిరక్షణ,

పేజి 2లో ▶

# సంపాదకీయం

## అభిశంసనకు సరిపడే దుర్వినియోగం!

అభిశంసనకు అర్హుడు అయ్యేందుకు ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రధానాధికారి ఇంకెంత అనుచితంగా వ్యవహరించాలి? ఈ ఏడాది తొలినాళ్లలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ప్రతిపాదించిన అభిశంసన తీర్మానాన్ని సమర్థిస్తూ ఆరు నెలల క్రితం ఇదే కాలమ్ ('సీఈసీ అభిశంసన అవివేకమా?' మార్చి 19)లో నేను అడిగిన ప్రశ్న అది. నేను పొరపడ్డాను. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) తీరు తెన్నులపై ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్‌సింగ్ సంధూ, వివేక్ జోషీల మధ్య నెలకొన్న అభిప్రాయ భేదాల గురించి 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ఇటీవల ప్రచురించిన ఒక పరిశోధనాత్మక కథనాన్ని చదివితే మీరూ, నేనూ ఊహించిన దానికంటే ఎక్కువగా వారు నిబంధనల ఉల్లంఘనకు పాల్పడగలరని, పాల్పడ్డారని విశదమవుతుంది. ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే ఈసీఐ సెప్టెంబర్ 26న స్వయంగా విడుదల చేసిన పత్రికా ప్రకటన (ప్రెస్‌నోట్) వాటిని పూర్తిగా తొలగిస్తుంది. ఈ ఈసీఐ ప్రెస్‌నోట్ అర్థం ఎన్నికల కమిషనర్లు తాము చేసిన తప్పులను స్వయంగా ఒప్పుకోవడమే. సీఈసీ జ్ఞానేశ్‌ను అభిశంసించేందుకు ఆ ప్రెస్‌నోట్‌లో చట్టపరమైన ఆధారాలు ఉన్నాయి. ఆ నోట్‌ను ఆమోదించిన ఇద్దరు ఎన్నికల కమిషనర్లను తొలగించేందుకు కూడా దానిలో చట్టపరమైన ఆధారాలు బలంగా ఉన్నాయి.

ఎన్నికల కమిషన్ అధికారాలకు సంబంధించిన రాజ్యాంగ అధికరణ 324(5) ప్రకారం, సుప్రీంకోర్టు న్యాయమూర్తిని పదవి నుంచి తొలగించేందుకు అనుసరించే పద్ధతినే సీఈసీని పదవి నుంచి తొలగించే సందర్భంలో పాటించాలి. అధికరణ 124(4) ప్రకారం 'దుష్ప్రవర్తన, అసమర్థత' అనే కారణాలు కాకుండా మరే కారణంతోనూ సీఈసీని తొలగించడానికి వీలు లేదు. సీఈసీ అభిశంసనకు 'నేరపూరిత స్వభావాన్ని' నిరూపించాల్సిన అవసరం లేదు. అయితే దుష్ప్రవర్తన, అసమర్థత అనేవి సాధారణ పొరపాటుకు, సదుద్దేశంతో పాల్పడిన తప్పుకు వర్తించవు. మరింత స్పష్టంగా చెప్పాలంటే సీఈసీ లాంటి అత్యున్నత పదవికి సంబంధించిన ప్రాథమిక బాధ్యతలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘిస్తూ తీవ్ర అక్రమాలకు పాల్పడిన సందర్భాలలో మాత్రమే అభిశంసన ప్రక్రియ చేపట్టాలి.

ప్రజాస్వామ్యంలో ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేందుకు ఎన్నికల సంఘం పూర్తి బాధ్యత వహించాలని, ఇందుకు ఆ రాజ్యాంగ సంస్థ అధికారంలో ఉన్నవారి ప్రభావాలు, ఒత్తిళ్లకు లోనుకాకుండా స్వతంత్రంగా పనిచేయాలని అనూప్‌బరన్‌వాల్ కేసులో సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన బెంగళూరు న్యాయ ప్రవర్తనా నియమాలను కూడా మనం పరిగణనలోకి తీసుకోవల్సిన అవసరమున్నది. అవి: స్వతంత్రత, నిష్పాక్షికత, నిజాయితీ, సముచిత ప్రవర్తన, సామర్థ్యం, శ్రద్ధ. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు ఈ సుగుణాలు ఉన్నాయని ఎవరైనా అనగలరా? ఘోర పక్షపాతం, అనౌచిత్యం, మూకుమ్మడిగా ఓట్ల తొలగింపునకు అధికారాల దుర్వినియోగం ప్రాతిపదికన సీఈసీ అభిశంసన న్యాయబద్ధమేనని గతంలో నేను గట్టిగా వాదించాను. ఇప్పుడు సీఈసీ, ఇద్దరు ఎన్నికల కమిషనర్లకు వ్యతిరేకంగా వాదించేందుకు వారు ఉద్దేశపూర్వకంగా పాల్పడిన మరిన్ని చట్ట ఉల్లంఘనలను మనం ప్రస్తావించవచ్చు.

ఈసీఐ పత్రికా ప్రకటన మొదటి పేరాలోని 6వ అంశం ఇలా ఉంది: 'ఎన్నికల సంఘం ఇకపై తన సమస్త సమావేశాలకు ముందే సంబంధిత అధికారులు అందరికీ సమావేశ అజెండాను లిఖితపూర్వకంగా తెలియజేస్తుంది. సమావేశంలో చర్చల, నిర్ణయాల వివరాలను నమోదు చేసి వాటిని అధికారికంగా విడుదల చేస్తుంది.' విస్మయం కలిగించే విషయమిది. ఎందుకని? గత ఏడాది కాలంగా ఎన్నికల సంఘం సమావేశాలకు సంబంధించి ఎప్పుడూ ఎలాంటి అజెండాను లిఖితపూర్వకంగా తెలియజేయడం గానీ, సమావేశంలో చర్చల, నిర్ణయాల నివేదికను అందించడంగానీ జరగనే లేదన్నది ఈ ఏడాది ఏప్రిల్ 16న ఎన్నికల కమిషనర్ వివేక్ జోషీ లేవనెత్తిన అభ్యంతరాలలో ఒకటి అని ఎక్స్‌ప్రెస్ కథనం వెల్లడించిన నేపథ్యంలో పై ఉద్ఘాటనను ఎలా అర్థం చేసుకోవాలి? ఇప్పటిదాకా విధుల నిర్వహణ నిబంధనలకు అనుగుణంగా జరగలేదని ఈసీఐ స్వయంగా ఒప్పుకున్నదని మనం భావించక తప్పదు. రాజ్యాంగబద్ధ సంస్థ వ్యవహరణ తీరు ఇలా ఉండడం సమంజసమేనా?

సరే, ఆయా సమావేశాలలో చర్చల వివరాలను అధికారికంగా వెల్లడిస్తే తప్ప, ఎన్నికల సంఘం తీసుకున్న కీలక నిర్ణయాలకు, మరీ ముఖ్యంగా సర్‌కు సంబంధించిన వాటికి న్యాయబద్ధమైన ఆధారాలు లేవని మనం విశ్వసించక తప్పదు. మరింత స్పష్టంగా చెప్పాలంటే ఈసీఐ చట్టవిరుద్ధంగా వ్యవహరించింది. 'ఏకగ్రీవం'గా నిర్ణయం తీసుకుని, జారీ చేశామని ఎన్నికల కమిషనర్లు ముగ్గురూ ఇప్పుడు 'ముక్తకంఠం'తో చెబుతున్న సర్ సంబంధిత మూడు ఉత్తర్వులు చట్ట విరుద్ధమైనవే అవుతాయి. ఎన్నికల కమిషనర్లు ముగ్గురూ అప్పుడైనా, ఇప్పుడైనా ఆ ఉత్తర్వులతో ఏకీభవిస్తున్నారా లేదా అన్నది ఇక్కడ ప్రశ్నకాదు. ఆ ఉత్తర్వులను ప్రకటించి, అమలుపరచడానికి ముందే, వాటికి సంబంధించిన నిర్ణయాన్ని ముగ్గురూ కలిసికట్టుగా ప్రతిపాదించి, చర్చించి, అంగీకరించి నమోదు చేశారా అన్నదే అసలు ప్రశ్న. ఇలా జరిగినట్టు ఆధారాలు లేనందున ఎన్నికల సంఘం రాజ్యాంగ విహితంగా వ్యవహరించలేదని మనం భావించక తప్పదు. ఒక అత్యున్నత రాజ్యాంగ సంస్థ చట్టబద్ధ నిబంధనలను నిర్లక్ష్యం చేయడం గర్హనీయం కాదా?

ఈసీఐ పత్రికా ప్రకటన ఫామ్ 6లో చేసిన మార్పుల గురించి ప్రస్తావించింది. కొత్తగా ఓటర్ల నమోదు కోసం ఉపయోగించే ఫామ్ 6లో ఎలాంటి ప్రాథమిక మార్పులు చేయలేదని ఈసీఐ పేర్కొంది. అయితే ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకున్న పౌరుడి బంధువుల వివరాలు పాత సర్‌లో ఉన్నాయో లేవో తెలుసుకునేందుకే ఒక అనుబంధ పత్రాన్ని చేర్చామని ఈసీఐ తెలిపింది. ఇంతవరకూ బాగానే ఉంది గానీ, ఈ మార్పును సుప్రీంకోర్టు సమర్థించిందని ఈసీఐ ప్రెస్‌నోట్ పేర్కొంది. న్యాయశాస్త్ర వ్యవహారాల వ్యాఖ్యాతలు పలువురు ఈ విషయంలో ఈసీఐతో ఏకీభవించలేదు. సుప్రీంకోర్టు ఆదేశాలను ఎన్నికల సంఘం తప్పుగా అన్వయించిందని న్యాయ నిపుణులు ఎత్తిచూపారు.

సర్ ప్రక్రియ అమలులో లేని సమయం (నాన్-- సర్ పీరియడ్)లో అసలు ఫామ్ 6ను ఉపయోగించాలని నిర్ణయం తీసుకున్నట్టు ఈసీఐ పత్రికా ప్రకటన పేర్కొంది. చట్టబద్ధమైన ఫామ్ 6లో చేసిన మార్పు 'అనధికారికం, చట్ట విరుద్ధం' అని ఎన్నికల కమిషనర్లు సంధూ, జోషీలు లేవనెత్తిన అభ్యంతరాలకు ప్రతిస్పందనగానే ఈ నిర్ణయం తీసుకున్నారని అనిపిస్తుంది. దీన్ని ఎలా అర్థం చేసుకోవాలి? కమిషన్ సభ్యులే ఆక్షేపించిన తరువాత కూడా ఎన్నికల సంఘం సవరించిన ఫామ్ 6ను ఇప్పటివరకు ఉపయోగించడం చట్ట ఉల్లంఘనగా అంగీకరించడమే అవుతుందని భావించక తప్పదు.

ఎన్నికల కమిషన్‌లోని ఇద్దరు సభ్యుల అభ్యంతరాలను దృష్టిలో ఉంచుకుని జుజ×చీజు వ్యవస్థ చట్టాలు, నిబంధనలకు అనుగుణంగా ఉందా లేదా అనే విషయాన్ని సమగ్రంగా పరిశీలించేందుకు ఒక నిపుణుల కమిటీ నేర్పాటు చేయాలని ఈసీఐ ప్రతిపాదించింది. దీని అర్థం.. చేసిన మరో తప్పును వారు అంగీకరించడమే. ఇది దిగ్భ్రాంతికరమైన అంగీకారం. 13 కోట్ల మందికి పైగా ఓటర్ల పేర్లను ఓటర్ జాబితాల నుంచి తొలగించేందుకు ఇప్పటివరకు ఉపయోగించిన ఆన్‌లైన్ పోర్టల్, సాఫ్ట్‌వేర్ చట్టానికి అనుగుణంగా ఉన్నవేనా అనే విషయాన్ని ఎన్నికల సంఘం ఇప్పటికీ కచ్చితంగా చెప్పలేకపోతోంది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం ప్రకారం ఆ డిజిటల్ వ్యవస్థ చట్టానికి అనుగుణంగా లేదని ఎన్నికల కమిషనర్లు ఇరువురూ గట్టిగా భావించారు. ఓటర్ జాబితాలలో పేర్లను చేర్చడానికి లేదా తొలగించడానికి చట్టబద్ధమైన అధికారాలు ఉన్న ఈఆర్‌ఓలతో సహా ఫీల్డ్ అధికారులకు మరిన్ని వెసులుబాట్లు కల్పిస్తామని ఈసీఐ ప్రెస్‌నోట్ హామీ ఇచ్చింది. అయితే ఈ వ్యవస్థ నుంచి తమను పక్కన పెట్టారని ఈఆర్‌ఓలు తదితరులు పదే పదే ఫిర్యాదులు చేశారన్న వాస్తవాన్ని మనం విస్మరించకూడదు. అయినా ఈసీఐ ప్రెస్‌నోట్ ప్రకారం విధుల నిర్వహణలో వారికి న్యాయబద్ధమైన పూర్తి అధికారాలు కాకుండా కొన్ని వెసులుబాట్లు మాత్రమే లభిస్తాయి!

ఎన్నికల సంఘం ప్రెస్‌నోట్‌లో లేని ఒక విషయాన్ని ప్రస్తావిస్తాను: బెంగాల్‌లో ఓటర్ జాబితాలలో తమ పేర్లను తిరిగి చేర్పించుకోవడంలో సఫలమైన 16లక్షల మంది ఓటర్లకు వ్యతిరేకంగా అప్పీళ్లు దాఖలు చేసేందుకు అధికారం ఇచ్చింది ఎవరు? ఇది చట్ట ఉల్లంఘన అనడంలో ఎవరికీ రవ్వంత సందేహం కూడా ఉండదు. కనుకనే కాబోలు, ఈ అంశాన్ని పత్రికా ప్రకటనలో ప్రస్తావించడం తమకు మరింత కళంకం తెచ్చుకోవడమేనని ఎన్నికల సంఘం భావించి ఉంటుంది.

ప్రజా ప్రాతినిధ్య చట్టం--1950లోని సెక్షన్ 32(1)ని మనం తెలుసుకోవల్సిన అవసరమున్నది. ఓటర్ జాబితాలను రూపొందించే విధులలో పాల్గొనే ఏ ఎన్నికల అధికారి అయినా తగిన కారణం లేకుండా తన విధ్యుక్తధర్మ నిర్వహణలో తప్పు చేయడం, లోపభూయిష్ఠంగా బాధ్యతలు నిర్వహించడం నేరం కిందకు వస్తుందని ఆ సెక్షన్ స్పష్టం చేసింది. ఈ దృష్ట్యా ఎన్నికల సంఘం మొత్తం --ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇద్దరు ఎన్నికల కమిషనర్లు-- గా అటువంటి నేరానికి పాల్పడలేదా అని మీరు ప్రశ్నించుకోవాలి.

## కరువు మండలాల గుర్తింపులో రెవెన్యూ అధికారులతో సమన్వయం చేయాలి

మొదటిపేజీ తరువాయి

**వర్షాభావ పరిస్థితులపై రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని, కరువు మండలాల ప్రతిపాదనలకు అవసరమైన సమాచారాన్ని అందించాలి: మంత్రి తుమ్మలలి**

**ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో మద్దతు ధర ప్రకటించిన పంటలన్నింటినీ మద్దతు ధరకు 100 శాతం కేంద్రం కొనుగోలు చేయాలి**

**ప్రకటించిన మద్దతు ధర ప్రతి రైతుకు అందేలా కేంద్రం చిత్తశుద్ధి చూపించాలి: మంత్రి తుమ్మల**

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న ప్రాంతాలను గుర్తించి, రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని మండలం యూనిట్‌గా కరువు మండలాల ప్రతిపాదనలకు డిపార్ట్ మెంట్ సేకరించిన సమాచారాన్ని వారికి అందచేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. కేంద్ర వ్యవసాయ శాఖ రూపొందించిన కరువు నిర్వహణ మార్గదర్శకాల ప్రకారం కేవలం వర్షపాతం లోటును మాత్రమే పరిగణనలోకి తీసుకోకుండా, వర్షపాతం వ్యత్యాసం, ఎస్పీఐ

పొడి కాలం, విత్తిన విస్తీర్ణం, ఎన్డీవీ /ఎన్డీడబ్ల్యూవీ , వీసీఐ , నేల తేమ, రిజర్వాయర్ నిల్వలు, భూగర్భజల పరిస్థితులు, ప్రవాహ జలాలు, పశుగ్రాసం, తాగునీరు, ఉపాధి, వలసలు తదితర అంశాలను సమగ్రంగా పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, దీనికి గాను వ్యవసాయశాఖ ద్వారా అందించాల్సిన నివేదికలను వారికి ఇవ్వాల్సిందిగా మంత్రి ఆదేశించారు. కరువు తీవ్రతను బహుళ సూచికల ఆధారంగా అంచనా వేసి, అవసరమైన చోట క్షేత్రస్థాయి పరిశీలనతో పంట నష్టాన్ని నిర్ధారించాలని పేర్కొన్నారు.

సాధారణ వర్షపాతంతో పోలిస్తే 20 నుంచి 59 శాతం లోటు ఉంటే లోటు వర్షపాతంగా, 60 నుంచి 99 శాతం లోటు ఉంటే భారీ లోటుగా, వర్షం పూర్తిగా లేకపోతే అత్యంత తీవ్రమైన పరిస్థితిగా పరిగణించాలని కరువు నిర్వహణ మార్గదర్శకాలు పేర్కొంటున్నాయి. అదే విధంగా, సాగు విస్తీర్ణం సాధారణంతో పోలిస్తే 85 శాతం కంటే తక్కువగా ఉండటం కరువు పరిస్థితికి, 75 శాతం లేదా అంతకంటే తక్కువగా ఉండటం తీవ్రమైన కరువు పరిస్థితికి సూచికగా పరిగణించాలని పేర్కొన్నట్లు మంత్రి తెలిపారు.

మద్దతు ధర ప్రకటించిన పంటలన్నింటినీ 100 శాతం కొనుగోలు చేయాలి -- కేంద్రానికి మంత్రి తుమ్మల సూచన

మద్దతు ధర ప్రకటించడంతో కేంద్రం బాధ్యత అయిపోదని, ఆ మద్దతు ధర ప్రతి రైతుకు అందేలా చూడటం కూడా కేంద్ర ప్రభుత్వం యొక్క బాధ్యతే అని మంత్రి తుమ్మల అన్నారు. నిన్న కేంద్ర కేబినెట్ రబీ మార్కెటింగ్ సీజన్ 2027-28కు సంబంధించి కనీస మద్దతు ధరలను పెంచింది. ఇందులో కుసుమ పంటకు క్వింటాల్‌కు రూ.675, రేప్‌సీడ్--ఆవాలకు రూ.413, మసూర్‌కు రూ.390, బార్లీకి రూ.136, శనగకు రూ.83, గోధుమకు రూ.25 చొప్పున పెంపు ప్రకటించింది.

ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పిఎస్ఎస్ లో ఆయా రాష్ట్రాలలో సాగవుతున్న పప్పుధాన్యాలు, నూనెగింజల మొత్తం ఉత్పత్తిలో నాఫెడ్ ద్వారా కేవలం 25 శాతం మాత్రమే సేకరిస్తుందని, అలా కాకుండా ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులు, వాతావరణ మార్పుల నేపథ్యంలో మద్దతు ధర ప్రకటించిన పంటలన్నింటినీ మద్దతు ధరకు కేంద్ర ప్రభుత్వం 100 శాతం కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. మద్దతు ధర ప్రకటించడం మాత్రమే కాకుండా, రైతు పండించిన పంటను ఆ ధరకు విక్రయించుకునే అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రతి రైతుకు అందేలా చిత్తశుద్ధితో కేంద్రం చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల కోరారు. ప్రకటించిన మద్ధతు ధరకు 100 శాతం పంటల సేకరణ జరిగినప్పుడే రైతులకు కలుగుతుందని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సెక్రటరీ సురేంద్ర మోహన్, మార్కెటింగ్ ఎండి రాహుల్ రాజ్ హార్టికల్చర్ ఎండి యాస్మిన్ బాషా పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ ఉపఎన్నికపై విజయారెడ్డి పిటిషన్..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఖైరతాబాద్ ఉప ఎన్నిక అంశంలో మాజీ మంత్రి పీజేఆర్ కుమార్తె విజయారెడ్డి దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు లో విచారణ జరిగింది. అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఖైరతాబాద్ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వకుండా ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలంటూ విజయారెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దానం నాగేందర్ ఎన్నికపై 2024లో పిటిషన్ వేశామని కోర్టుకు తెలిపారు. అఫిడవిట్‌లో దానం తప్పుడు సమాచారం ఇచ్చారని.. ఆ పిటిషన్ ప్రస్తుతం విచారణ దశలో ఉందని విజయారెడ్డి తరఫు న్యాయవాది చెప్పారు. గతంలో వేసిన పిటిషన్‌పై తీర్పు వచ్చే వరకు ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వకుండా ఆదేశించాలని విజయారెడ్డి కోరారు.

## వృద్ధుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది

మొదటిపేజీ తరువాయి

ఫిర్యాదుల పరిష్కారాన్ని జిల్లా స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం రవీంద్రభారతిలో రవీంద్ర భారతిలో తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగులు, వయో వృద్ధులు ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రస్థాయి కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ముఖ్య అతిథిగా అలాగే సహచర

బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ, ఐక్యరాజ్యసమితి 1990 డిసెంబర్ 14న తీర్మానం 45/106 ద్వారా అక్టోబర్ 1ను అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంగా ప్రకటించిందని గుర్తు చేశారు. వృద్ధుల సేవలను గుర్తించడం, వారి జీవనాన్ని ప్రభావితం చేస్తున్న సమస్యలపై సమాజంలో అవగాహన కల్పించడం ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశమన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 3.53 కోట్ల జనాభాలో 32.69 లక్షల మంది వృద్ధులు ఉన్నారని, వృద్ధుల సంక్షేమంపై అవగాహన పెంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 1 వరకు వారోత్సవాలు నిర్వహించారని, ఇందులో భాగంగా జిల్లాల వారీగా వివిధ అవగాహన, వైద్య, సామాజిక కార్యక్రమాలు చేపట్టారని మంత్రి తెలిపారు

తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయకుండా పిల్లల్లో బాధ్యత పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. తల్లిదండ్రుల పోషణ, సంరక్షణకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలను సమర్థంగా అమలు చేస్తూ వృద్ధులకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

30 డే కేర్ కేంద్రాల్లో ఉచిత సేవలులి

వృద్ధుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా 30 డే కేర్ కేంద్రాలను ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు.ఆయా కేంద్రాల్లో పౌష్టికాహారం, వైద్య సేవలు, ఆటలు, వినోద కార్యక్రమాలను ఉచితంగా అందిస్తున్నారనీ వివరించారు. వృద్ధుల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు నిర్వహణ ట్రిబ్యునళ్లలో కేసుల దాఖలు ప్రక్రియను సులభతరం చేశారు. గత ఏడాది నిర్వహణ ట్రిబ్యునళ్లలో 2,505 భరణం కేసులు దాఖలు కాగా 1,346 కేసులు పరిష్కారమయ్యాయన్నారు. అప్పిలేట్ ట్రిబ్యునల్‌లో దాఖలైన 409 అప్పీళ్లలో 234 పరిష్కరించారనీ తెలిపారు.

తల్లిదండ్రులను నిరాదరించిన పిల్లల నుంచి ఆస్తిని తిరిగి తల్లిదండ్రుల పేరున బదలాయించేందుకు కలెక్టర్ల ఆధ్వర్యంలోని అథారిటీల వద్ద 209 కేసులు నమోదుకాగా 135 పరిష్కరించారనీ అప్పిలేట్ అథారిటీ వద్ద నమోదైన 18 అప్పీళ్లలో 15 పరిష్కరించడం జరిగిందని వివరించారు

## ఫ్లైదుబాయ్ ఘటన.. గొడ్డలితో దాడి చేశాడా?

మొదటిపేజీ తరువాయి

ఫ్లైదుబాయ్ విమానం కాక్‌పిట్‌లో భారత పైలట్ స్మిత్ మచ్చుర్‌పై కో-పైలట్ దాడి చేసిన ఘటనలో అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది. పైలట్‌పై దాడికి కత్తిని వాడినట్లు తొలుత కథనాలు వచ్చాయి. దీంతో పదునైన ఆయుధం కాక్‌పిట్‌లోకి ఎలా వచ్చిందనే ప్రశ్నలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో దర్యాప్తు చేస్తున్న అధికారులు.. దాడికి కత్తి ఉపయోగించలేదని, క్రాష్ యాక్స్‌ను వాడి ఉంటాడని భావిస్తున్నారు.

పైలట్‌పై దాడి చేసేందుకు కో-పైలట్ బయట నుంచి ఎలాంటి ఆయుధం తేలేదని దర్యాప్తు అధికారులు ప్రాథమికంగా నిర్ధరించారు. కాక్‌పిట్‌లో ఉండే గొడ్డలి మాదిరి పదునైన పరికరంతోనే దాడి చేసినట్లు భావిస్తున్నారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కూడా ఇదే విషయాన్ని ప్రస్తావించారు.

కాక్‌పిట్‌లో ఎందుకు ఉంది?

అంతర్జాతీయ విమానయాన నిబంధనల ప్రకారం.. ఈ క్రాష్ యాక్స్ (ఎఱీఝంష్ట్ర ఖఇవ శీతీ టఱతీవ ఖఇవ) పరికరాన్ని విమాన తయారీ సమయంలో ఫ్యాక్టరీలోనే అమర్చుతారు. అత్యవసర భద్రతా పరికరాల్లో ఒకటైన దీనిని ప్రతి వాణిజ్య విమానంలో తప్పనిసరిగా ఉంచుతారు. విమానం కూలిపోయిన సందర్భాల్లో లేదా ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో తలుపులు జామ్ అయినప్పుడు.. అత్యవసర మార్గం ఏర్పాటు చేసేందుకు దీనిని ఉపయోగిస్తారు. ప్రయాణికులకు కాకుండా పైలట్లు, సిబ్బందికి మాత్రమే అందుబాటులో ఉండేలా భద్రపరుస్తారు. గతంలో దీనిని మెయిన్ క్యాబిన్‌లోనే ఉంచేవారు. కానీ, అమెరికాలో 9/11 ఉగ్రదాడి తర్వాత (ప్రయాణికులకు అందుబాటులో ఉండకుండా) నుంచి భద్రతా కారణాల దృష్ట్యా కాక్‌పిట్‌లోకి మార్చారు.

## 9/11 తరహా మారణహోమాన్ని భారతీయుడు నివారించాడు: మోదీ

మొదటిపేజీ తరువాయి

ఆయన ధైర్యం, నిస్వార్థ సేవ.. స్పైస్‌జెట్‌లో మేము అమూల్యంగా భావించే విలువలకు నిజమైన ప్రతిరూపం. ఆయన త్వరగా కోలుకోవాలని మేం కోరుకుంటున్నాం. కెప్టెన్.. మీరు మా అందరికీ హీరో" అని ఎయిర్‌లైన్ కొనియాడింది.

## ఆస్తులపై విచారణకు సిద్ధమా?

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: సిరిసిల్లలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తాతల కాలం నుంచి మా ఆస్తులు, మీ ఆస్తులపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణకు సిద్ధమా? అని కేటీఆర్ సవాల్ విసిరారు. సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే విచారణకు రావాలని డిమాండ్ చేశారు. తమది తప్పని తేలితే ఏ శిక్షకైనా సిద్ధమేనని స్పష్టం చేశారు.

"నా బండారం బయటపెడతానని రేవంత్‌రెడ్డి నిన్న సిరిసిల్ల వెళ్లారు. శత్రుదేశంపై దండయాత్రకు వెళ్లినట్టు కాంగ్రెస్ నేతలు వెళ్లారు. అంతమంది పోలీసులు ఎందుకు.. అరెస్టులు ఎందుకు? నిన్న సీఎం సభలో పోలీసులు తప్ప ఎవరూ లేరు. మా తాతకు వందల ఎకరాలు ఉండేవి. కేసీఆర్ ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి, కేంద్రమంత్రి, డిప్యూటీ స్పీకర్‌గా పనిచేశారు. అమెరికాలో ఆరేళ్లు ఉద్యోగం చేశాను.. ఎంతో కొంత సంపాదించా. ఆ డబ్బులతో 2006లో ఒక హోటల్ పెట్టాను. నాడు ఒక హోటల్ పెడితే.. ఇప్పుడు మూడు హోటళ్లు అయ్యాయి. నేను రాజకీయాల్లో లేకపోయుంటే.. పది హోటళ్లు చేసేవాడిని. నా హోటళ్లకు రేవంత్‌రెడ్డి నిన్న ఫ్రీ పబ్లిసిటీ ఇచ్చారు. అమెరికాలో ఎవరి పనులు వారే చేసుకుంటారు. బాత్‌రూమ్‌లు కడుక్కుంటే తప్పా? నేను అఫిడవిట్‌లో పెట్టిన సమాచారాన్నే.. నిన్న రేవంత్‌రెడ్డి చెప్పారు. మా నాన్న చదివించారు.. చదువుకున్నా.. రేవంత్‌రెడ్డికి చదువు రాలేదు. ఎవరైనా డిగ్రీ మూడేళ్లు చదువుతారు.. రేవంత్‌రెడ్డి 8 ఏళ్లు చదివారు" అని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

## సర్ ప్రక్రియ గడువు మళ్లీ పొడిగించే ఉద్దేశం లేదు:

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో భాగంగా 92 లక్షల మందికి నోటీసులు ఇచ్చామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. 65 లక్షల మంది నోటీసులకు సమాధానం ఇచ్చారని, 54 లక్షల మందిని తుది జాబితాలోకి తీసుకున్నామని వెల్లడించారు.

"ఖైరతాబాద్ నియోజకవర్గంలో 80వేల మందికి నోటీసులు ఇచ్చాం. నోటీసులు అందుకున్న వారిలో 20శాతం మంది సమాధానాలు ఇచ్చారు. నోటీసులు అందిన వారి ఇళ్ల వద్దకే బీఎల్‌వోలు వెళ్లి సంబంధిత పత్రాలు తీసుకుంటారు. నోటీసులు అందిన కుటుంబ సభ్యులు అందరూ ఉండాల్సిన పనిలేదు.. ఒక్కరే మిగిలిన కుటుంబ సభ్యుల వివరాలు ఇస్తే సరిపోతుంది. సర్ ప్రక్రియ గడువు మళ్లీ పొడిగించే ఉద్దేశం లేదు" అని సుదర్శన్‌రెడ్డి తెలిపారు.

## ఖైరతాబాద్‌లో పొరపాటున ఓడిపోయాం.. ఈసారి గెలుపు ఖాయం: కిషన్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్: తెలంగాణ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్‌తో భాజపాకు పొత్తు ఉండదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు.

"యాదాద్రి థర్మల్ ప్లాంట్ కోల్ లింకేజీకి సంబంధించి సానుకూల నిర్ణయం తీసుకుంటాం. సింగరేణిలో ఉన్న బొగ్గును వినియోగించుకునేలా యాదాద్రి థర్మల్ ప్లాంట్ ఎందుకు నిర్మించలేదో సీఎం రేవంత్, మాజీ సీఎం కేసీఆర్ సమాధానం చెప్పాలి. ఖైరతాబాద్‌లో గతంలో పొరపాటున ఓడిపోయాం. ఇప్పుడు భాజపా గెలుపు ఖాయం. భాజపా ఓటు చోరీ చేయదు.. ప్రజల హృదయాలు మాత్రమే చోరీ చేస్తుంది. దేశ రాజకీయాల్లో మార్పు వస్తుందని రాహుల్‌గాంధీ చెబుతున్నారు. ప్రతిపక్ష నేత పదవి వేరొకరికి ఇస్తారేమో. దేశంలో మార్పు ప్రజల చేతుల్లో ఉంటుంది.. రాహుల్ గాంధీ చేతిలో కాదు. రాజ్యాంగ బద్ధ సంస్థలతో పాటు భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్‌ను ఆయన విమర్శిస్తున్నారు.

హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా సీఎం వ్యాఖ్యలు

'సర్' విషయంలో హైదరాబాద్‌లో ఏం తప్పు జరిగిందో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ నుంచి 8 మంది ఎంపీలు ఎలా గెలిచారు? శివుడు, రాముడి గురించి సీఎం బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నారు. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా. ప్రజలను అన్ని రకాలుగా విభజించే అలవాటు కాంగ్రెస్ పార్టీకే ఉంది. ప్రజలను ప్రాంతాల వారీగా విభజించి వైషమ్యాలు సృష్టించిన చరిత్ర ఆ పార్టీది. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా సీఎం మాట్లాడారు.

తొలగించిన ఓట్లను చేర్చాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. చనిపోయిన వారి ఓట్లనూ చేర్చాలా?బంగ్లాదేశ్ ఓటర్లను తిరిగి చేర్చాలా? బెంగాల్ నుంచి లక్షల మంది బంగ్లాదేశ్‌కు వెళ్లిపోయారు. బెంగాల్, బిహార్‌లో ఓట్ల శాతం పెరగడానికి 'సర్' కారణం. దేశంలో బంగ్లాదేశ్ ఓటర్లను చేర్చి విధ్వంసం సృష్టించాలని కాంగ్రెస్ చూస్తోందా?తెలంగాణలో ప్రభుత్వం పోకుండా ఆ పార్టీ చూసుకోవాలి. ఓటమి కడుపు మంటతో కాంగ్రెస్, విపక్షాలు భాజపాతో పాటు ఎన్నికల సంఘాన్ని విమర్శిస్తున్నాయి"అని కిషన్‌రెడ్డి అన్నారు.

# వృద్ధుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది

- 33 జిల్లాల్లో దశలవారీగా వృద్ధాశ్రమాలు
- చేయూత పింఛన్ ద్వారా 15.60 లక్షల మందికి లబ్ధి
- ప్రతి జిల్లాలో వృద్ధుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అధికారి
- వృద్ధాప్యంలో ఆర్థిక భారం పడకుండా పది లక్షల వరకు నగదు రహిత వైద్యం
- వృద్ధుల సంరక్షణ కోసం 1700 మందికి జెరియాట్రిక్ కేర్ వింగ్ లో శిక్షణ
- 30 డే కేర్ కేంద్రాల్లో ఉచిత సేవలు
- ట్రిబ్యునళ్లలో కేసుల దాఖలు ప్రక్రియ సులభతరం
- ట్రిబ్యునళ్లలో 2,505 భరణం కేసులు దాఖలు కాగా 1,346 కేసులు పరిష్కారం
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్: అక్టోబర్ 1:**
వృద్ధుల గౌరవం, భద్రత, ఆరోగ్యం, ఆర్థిక భరోసాకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పష్టం చేశారు.వృద్ధులు తమ సమస్యలను సులభంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా ప్రతి జిల్లాలో ప్రత్యేక అధికారిని నియమించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వృద్ధుల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాల అమలు, వారి హక్కుల పరిరక్షణ, ఫిర్యాదుల పరిష్కారాన్ని జిల్లా స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ముఖ్య అతిథిగా అలాగే సహచర బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ...ఐక్యరాజ్యసమితి 1990 డిసెంబర్ 14న తీర్మానం 45/106 ద్వారా అక్టోబర్ 1ను అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంగా ప్రకటించిందని గుర్తు చేశారు.వృద్ధుల సేవలను గుర్తించడం, వారి జీవనాన్ని ప్రభావితం చేస్తున్న సమస్యలపై సమాజంలో అవగాహన కల్పించడం ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశమన్నారు.2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో



3.53 కోట్ల జనాభాలో 32.69 లక్షల మంది వృద్ధులు ఉన్నారని, వృద్ధుల సంక్షేమంపై అవగాహన పెంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 1 వరకు వారోత్సవాలు నిర్వహించారని, ఇందులో భాగంగా జిల్లాల వారీగా వివిధ అవగాహన, వైద్య, సామాజిక కార్యక్రమాలు చేపట్టారని మంత్రి తెలిపారు తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయకుండా పిల్లల్లో బాధ్యత పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. తల్లిదండ్రుల పోషణ, సంరక్షణకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలను సమర్థంగా అమలు చేస్తూ వృద్ధులకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.30 డే కేర్ కేంద్రాల్లో ఉచిత సేవలువృద్ధుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా 30 డే కేర్ కేంద్రాలను ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు.ఆయా కేంద్రాల్లో పౌష్టికాహారం, వైద్య సేవలు, ఆటలు, వినోద కార్యక్రమాలను ఉచితంగా అందిస్తున్నారనీ వివరించారు.వృద్ధుల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు నిర్వహణ ట్రిబ్యునళ్లలో కేసుల దాఖలు ప్రక్రియను సులభతరం చేశారు. గత ఏడాది నిర్వహణ ట్రిబ్యునళ్లలో 2,505 భరణం కేసులు దాఖలు కాగా 1,346 కేసులు పరిష్కారమయ్యాయన్నారు. అప్పిలేట్ ట్రిబ్యునల్‌లో దాఖలైన 409 అప్పీళ్లలో 234 పరిష్కరించారనీ తెలిపారు.తల్లిదండ్రులను నిరాదరించిన పిల్లల నుంచి ఆస్తిని తిరిగి తల్లిదండ్రుల పేరున బదలాయించేందుకు కలెక్టర్ల ఆధ్వర్యంలోని అథారిటీల వద్ద 209 కేసులు నమోదుకాగా 135 పరిష్కరించారనీ అప్పిలేట్ అథారిటీ వద్ద నమోదైన 18 అప్పీళ్లలో 15 పరిష్కరించడం జరిగిందని వివరించారు.14567కు ఫోన్ చేస్తే చేయూతవృద్ధులకు అత్యవసర సమయంలో సహాయం అందించేందుకు 14567 టోల్‌ఫ్రీ ఎల్డర్ లైన్ అందుబాటులో ఉందనీ మంత్రి తెలిపారు.వేధింపులు, నిరాదరణ, ఒంటరితనం, ఆశ్రయం వంటి సమస్యలపై వృద్ధులు ఈ సేవలను వినియోగించుకోవచ్చన్నారు. అవసరమైన సందర్భాల్లో క్షేత్రస్థాయిలో సహాయక బృందాలు స్పందించి వారికి అండగా నిలుస్తున్నాయన్నారు.రాష్ట్రంలో సామాజిక భద్రతకు చేయూత పింఛన్లు కీలకంగా నిలుస్తున్నాయనీ అర్హులైన 15.60 లక్షల మంది వృద్ధులకు నెలకు రూ.2,016 చొప్పున పింఛన్ అందిస్తూ ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు.వృద్ధాప్యంలో ఎదురయ్యే తీవ్రమైన అనారోగ్య సమస్యలతో కుటుంబాలపై ఆర్థిక భారం పడకుండా ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షల వరకు నగదు రహిత వైద్య చికిత్స అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.నిరాదరణకు గురైన, నిరాశ్రయులైన వృద్ధులకు సురక్షితమైన ఆశ్రయం, దుస్తులు, పౌష్టికాహారం, ప్రాథమిక సౌకర్యాలు కల్పించేందుకు 33 జిల్లాల్లో దశలవారీగా వృద్ధాశ్రమాలను ఏర్పాటు చేస్తున్నమన్నారు. ప్రస్తుతం 10 వృద్ధాశ్రమాలు నిర్వహణలో ఉన్నాయన్నారు.వృద్ధుల సంరక్షణలో నైపుణ్యం కలిగిన సిబ్బందిని తీర్చిదిద్దేందుకు 1,700 మందికి జెరియాట్రిక్ కేర్‌గివింగ్‌లో శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు వృద్ధులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు తమ సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. వృద్ధుల కోసం ప్రత్యేక సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ప్రత్యేక గుర్తింపు కార్డులు, మెరుగైన వైద్య సదుపాయాలు, ఆర్థిక భద్రత వంటి అంశాలపై ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేశారు.వృద్ధులు తమ జీవితానుభవాన్ని, జ్ఞానాన్ని సమాజానికి అందించిన మార్గదర్శకులని, వారిని గౌరవించడం ప్రతి కుటుంబం, ప్రతి పౌరుడి బాధ్యత అని వక్తలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వృద్ధుల సంక్షేమం, సేవా కార్యక్రమాలకు విశేషంగా కృషి చేసిన పలువురు ప్రముఖులను మంత్రులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీమతి విజేంద్ర బోయి, దివ్యాంగుల సంక్షేమ శాఖ సంచాలకులు సర్వేశ్వర్‌రెడ్డి, పలువురు అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, వృద్ధులు పాల్గొన్నారు.

# ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహించాలి : తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

- ఓటర్లను కార్యాలయాలకు పిలిచి నోటీసులు, పత్రాల స్వీకరణ చేయరాదు
- బీఎల్‌ఓలు ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేసి, పత్రాలను ఇంటి వద్దే స్వీకరించాలి
- ఫారం-6, 7, 8 పెండింగ్, పరిష్కార వివరాలను రాజకీయ పార్టీలకు అందించాలి
- ఎస్ఐఆర్-2026, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఈఓ

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్: అక్టోబర్ 1:**
ఎస్ఐఆర్–2026 ప్రక్రియను భారత ఎన్నికల సంఘం తాజా మార్గదర్శకాలకు అనుగుణంగా, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లను నోటీసులు అందుకోవడానికి లేదా అవసరమైన పత్రాలు సమర్పించడానికి కార్యాలయాలకు పిలవరాదని స్పష్టం చేశారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌ఓలు) ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు, అవసరమైన పత్రాలను వారి ఇళ్ల వద్దే స్వీకరించాలని సూచించారు.ఇకపై సాధారణంగా ఓటర్లను విచారణ (హియరింగ్) కోసం కార్యాలయాలకు పిలవరాదని సీఈఓ తెలిపారు. తప్పనిసరి పరిస్థితుల్లో విచారణ నిర్వహించాల్సి వస్తే ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఫారం–6 డిక్లరేషన్ తప్పనిసరికొత్త ఓటరు నమోదు కోసం ఫారం–6 సమర్పించే సమయంలో డిక్లరేషన్ తప్పనిసరిగా ఉండాలని సీఈఓ స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ నిర్వహించని రాష్ట్రాల్లో డిక్లరేషన్ అవసరం లేకపోయినప్పటికీ, తెలంగాణలో కొత్త ఓటర్ల నమోదు సందర్భంగా డిక్లరేషన్ తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు.ఈఆర్‌ఓ కార్యాలయాల నోటీసు బోర్డులపై ఫారం–6, ఫారం–7కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను ప్రదర్శించాలని సూచించారు. ఓటర్లకు జారీ చేయాల్సిన పెండింగ్ నోటీసులపై కూడా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు.ఫారం–6, పెండింగ్ నోటీసులు, ఫారం–7, ఫారం–8కు సంబంధించిన వివరాలను అన్ని స్థాయిల్లోని రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎప్పటికప్పుడు అందించాలని సీఈఓ ఆదేశించారు.ఎస్ఐఆర్–2026 ప్రక్రియలో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు చేస్తూ, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి దశను పారదర్శకంగా పూర్తి చేయాలని సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో లు గంగయ్య, సురేష్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరెండెంట్ విజయ్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా దమ్మాయిగూడలో సహజ నిర్మాణ పద్ధతులకు టీజీఎస్పీడీసీఎల్ ప్రాధాన్యం

- తక్కువ వ్యయం -- అధిక మన్నిక -- పర్యావరణ హితం -- దీర్ఘకాలిక ప్రయోజనాలే లక్ష్యం

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్: అక్టోబర్ 1:**
విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో నాణ్యత, సుస్థిరత మరియు పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ టీజీఎస్పీడీసీఎల్ ఆధునిక, సహజ నిర్మాణ పద్ధతులను ప్రోత్సహిస్తోందని సంస్థ ఛైర్మన్ ఔ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ తెలిపారు.హబ్సిగూడ సర్కిల్ పరిధిలోని కాప్రా డివిజన్‌లో దమ్మాయిగూడ వద్ద ప్రతిపాదిత 33/11 కేవీ హైబ్రిడ్ సబ్‌స్టేషన్‌కు నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సంప్రదాయ నిర్మాణ విధానాలకు ప్రత్యామ్నాయంగా అమలు చేస్తున్న సహజ నిర్మాణ సాంకేతికతలను పరిశీలించి అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ, నిర్మాణ రంగంలో పర్యావరణ హిత సాంకేతికతలను ప్రోత్సహించడం కాలానుగుణ అవసరమని అన్నారు. స్థానికంగా లభించే సహజ వనరులను వినియోగించడం ద్వారా నిర్మాణ వ్యయాన్ని తగ్గించడంతో పాటు పర్యావరణంపై ప్రభావాన్ని కూడా తగ్గించవచ్చని పేర్కొన్నారు. విద్యుత్ రంగంలోనూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు టీజీఎస్పీడీసీఎల్ ఇటువంటి వినూత్న నిర్మాణ విధానాలను ప్రోత్సహిస్తోందన్నారు.ప్రస్తుతం కాంపౌండ్ వాల్



నిర్మాణంలో పోర్డ్ ఎర్త్ (ౡశీబతీవస జుఖతీ్త్ర), ర్యామ్డ్ ఎర్త్ (ఝఎఎవస జుఖతీ్త్ర), ఇంటర్‌లాకింగ్ బ్లాక్స్ (×త్వతీశ్రీశీషఎఱఅస్త్ర దీశ్రీశీషఎం) అనే మూడు సహజ నిర్మాణ పద్ధతులను అమలు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. స్థానిక మట్టి, సున్నం, జీజీబీఎస్, మెటల్ మరియు ఎం–సాండ్ వంటి పదార్థాలను వినియోగించడం ద్వారా నిర్మాణాలు మరింత బలంగా, మన్నికగా ఉండటంతో పాటు పర్యావరణానికి అనుకూలంగా ఉంటాయని తెలిపారు.టీజీఎస్పీడీసీఎల్‌లో ఈ సాంకేతికతలను తొలిసారిగా ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రాథమిక అంచనాల ప్రకారం సంప్రదాయ ఇటుక నిర్మాణాలతో పోలిస్తే సుమారు 20 నుంచి 30 శాతం వరకు నిర్మాణ వ్యయం తగ్గే అవకాశం ఉందని వివరించారు.సహజ నిర్మాణ పద్ధతుల ప్రధాన ప్రయోజనం వాటి దీర్ఘకాలిక మన్నిక (ౡశీఅస్త్ర ౡఱటవ), తక్కువ నిర్వహణ వ్యయం (ౡశీష మీఝఱఅ్తవఝఅషవ జశీర్), అధిక స్థిరత్వం (ణబతీఝఎఱశ్రీఱ్‌ఎ) అని సీఎండీ పేర్కొన్నారు. ముఖ్యంగా సున్నం ఆధారిత నిర్మాణ పదార్థాలు కాలక్రమేణా మరింత బలపడే స్వభావం కలిగి ఉండటంతో నిర్మాణాల జీవితకాలం పెరుగుతుందని చెప్పారు.అదేవిధంగా, ఈ పద్ధతులు కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటంతో పాటు భవిష్యత్ తరాలకు అనుకూలమైన నిర్మాణ వ్యవస్థలను అందిస్తాయని వివరించారు. "తక్కువ ఖర్చుతో ఎక్కువ కాలం మన్నే, పర్యావరణానికి మేలు చేసే నిర్మాణాలే భవిష్యత్తు" అని జితేష్ వి. పాటిల్ అన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (కమర్షియల్) సి. చక్రపాణి, చీఫ్ ఇంజనీర్ (ఆపరేషన్) మెడ్చల్ జోన్ పి.వి. రమేష్, సూపరింటెండింగ్ ఇంజనీర్ హబ్సిగూడ పి. వెంకన్న, సూపరింటెండింగ్ ఇంజనీర్ (సివిల్) వి. రవికాంత్ రెడ్డి, డివిజనల్ ఇంజనీర్ సైనిక్‌పురి అన్వర్ పాషా మొహమ్మద్, ఏడీఈ టి. రాజశేఖర్, ఏఈ (సివిల్) పి. బాలరాం తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాతలకు ఘన సన్మానం..

- అవార్డులను ప్రధానం చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్.

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్: అక్టోబర్ 1:**
జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రోజున కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన 30 మంది రక్తదాతలను ఘనంగా సన్మానించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ రాపోలు గోపికృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

అత్యవసర పరిస్థితులలో నిస్వార్థంగా ఎక్కువసార్లు రక్తదానం చేసిన దాతలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా 'ఆసరా ప్రాణదాత – 2026' జిల్లాస్థాయి



అవార్డులను ప్రధానం చేసి సత్కరించారు.

రక్తదాతలను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించడంతో పాటు, సమాజంలో ఆసరా ఫౌండేషన్ అందిస్తున్న సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి గొల్లె తిరుపతి, సభ్యులు ఎం. రవిచందర్, ఎస్. నిఖిల్, పి. సంతోష్, ఎస్. అద్వైత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యుత్ రంగం ప్రతిరోజూ కొత్త రికార్డులను సృష్టిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది.

- రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా విశ్వసనీయంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంలో తెలంగాణ విద్యుత్ సంస్థలు నిరంతరం కృషి చేస్తున్నాయి.

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్: అక్టోబర్ 1:**
రాష్ట్రం 19,892 మెగావాట్ల గరిష్ఠ విద్యుత్ డిమాండ్‌ను విజయవంతంగా తీర్చడం ద్వారా మరో చారిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. అదే రోజు ౧+ఖ్రాణజూ పరిధిలో 12,299 మెగావాట్ల గరిష్ఠ విద్యుత్ డిమాండ్‌ను సరఫరా చేయడంతో పాటు 223.34 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను పంపిణీ చేసి సరికొత్త రికార్డు నెలకొల్పింది.
హైదరాబాద్ అక్టోబర్ 1 జన తెలంగాణ
ఈ సందర్భంగా ౧+ఖ్రాణజూ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ మాట్లాడుతూ, తెలంగాణలో విద్యుత్ డిమాండ్ రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ, వినియోగదారులకు ఎటువంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడం మా ప్రధాన లక్ష్యం. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మార్గదర్శకత్వం, ఇంజినీర్లు, అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమష్టి కృషి వల్లనే ప్రతిరోజూ కొత్త రికార్డులు నమోదు అవుతున్నాయి. భవిష్యత్తులో మరింత అధిక డిమాండ్‌ను కూడా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల బలోపేతం, సబ్‌స్టేషన్ల సామర్థ్య పెంపు, నెట్‌వర్క్ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా కొనసాగిస్తున్నాం" అని తెలిపారు.ప్రతి రోజు ఒక కొత్త రికార్డు, ప్రతి రికార్డు తెలంగాణ అభివృద్ధికి నిదర్శనం. ప్రజలకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే మా కర్తవ్యం అని సీఎండీ పేర్కొన్నారు.

# అబ్దుల్లాపూర్‌మెట్ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్య పెంపు

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్: అక్టోబర్ 1:**
విద్యుత్ వినియోగదారులకు మరింత నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు టీజీఎస్పీడీసీఎల్ చేపడుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా, రంగారెడ్డి జోన్ పరిధిలోని అబ్దుల్లాపూర్‌మెట్ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో 8 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ (ౡ=) సామర్థ్యాన్ని 12.5 ఎంవీఏకు పెంచి గురువారం విజయవంతంగా ఛార్జింగ్ చేశారు.ఈ కార్యక్రమాన్ని రంగారెడ్డి జోన్ చీఫ్ ఇంజనీర్ గోపయ్య సరూర్‌నగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ప్రారంభించారు.ఈ సామర్థ్య పెంపు ద్వారా అబ్దుల్లాపూర్‌మెట్ పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను సమర్థవంతంగా తీర్చడంతో పాటు, లోడ్ పంపిణీ మెరుగుపడి వినియోగదారులకు మరింత విశ్వసనీయమైన విద్యుత్ సరఫరా



అందనుంది. అలాగే భవిష్యత్తులో పెరిగే విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ అప్‌గ్రేడేషన్ చేపట్టినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈ/ఆపరేషన్ ఇబ్రహీంపట్నం, డీఈ/ప్రొటెక్షన్ ఔ టెస్టింగ్ సరూర్‌నగర్, డీఈ/లైన్స్ సరూర్‌నగర్, ఏడీఈ/ఆపరేషన్ తుర్కయంజల్‌తో పాటు సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిభను ప్రోత్సహించాలి

- ప్రభుత్వ విప్ విజయ రమణారావు

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్: అక్టోబర్ 1:**
పెద్దపెల్లి జిల్లాలో ప్రతిభ ఉన్న కళాకారులను ప్రోత్సహించాలని ప్రభుత్వ విప్ విజయ రమణారావు అన్నారు జూలై 21న సింధూరం స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ భాష సంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించిన కల్చరల్ ప్రోగ్రామ్ కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడినారు పెద్దపెల్లి లో చాలా పేద కళాకారులు ఉన్నారని వారి ప్రతిభను ప్రోత్సహిస్తే సమాజానికి ఉపయోగపడతారని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సైతం ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి ప్రతి కళాకారుడు ముందుకు రావాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు చైతన్య మాజీ కౌన్సిలర్లు వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి కళాకారుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

- ప్రభుత్వ విప్ విజయ రమణారావు

**పెద్దపల్లి జూలై 22 (ప్రభాతవార్త)**
ప్రతి కళాకారుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లో కి తీసుకువెళ్లడానికి ముందుకు రావాలని ప్రభుత్వ విప్ విజయ రమణారావు పేర్కొన్నారు సింధూరం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ భాష సంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించిన తెలంగాణ జానపద కోలాటం కల్చరల్ ప్రోగ్రాం లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు కళాకారులను ఆదుకోవడానికి వారి ప్రతిభను ముందుకు తీసుకురావడానికి స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావాలని పేద కళాకారులకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ప్రతి కళాకారుడు ఇన్సూరెన్స్ తప్పక చేసుకుంటే వారి కుటుంబానికి ఎంతో భరోసా ఉంటుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ఆర్ చైతన్య మాజీ కౌన్సిలర్లు వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

# ఓబీసీ కులగణన సాధనకై మైలార్‌దేవపల్లిలో సన్నాహక సమావేశం

**సైబరాబాద్ అక్టోబర్ 1 జన తెలంగాణ**
జాతీయ జనగణనలో ఓబీసీ (ూదీజ) కులాల గణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ టీపీసీసీ (ూజజ) ఓబీసీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో రాబోయే 4వ తేదీన జరగనున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై ఈరోజు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ముఖ్యమైన సన్నాహక సమావేశం నిర్వహించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గారి మైలార్‌దేవపల్లిలోని నివాసంలో ఈ కార్యక్రమం జరిగింది. 4వ తేదీన జరగబోయే ఓబీసీ కులగణన సాధన సభను రాజేంద్రనగర్ నియోజకవర్గం తరఫున విజయవంతం చేయడంపై స్థానిక నాయకులతో ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. ఈ భారీ బహిరంగ సభకు నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు, బీసీ ప్రజాప్రతినిధులు, మరియు వివిధ బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి మద్దతు తెలపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్యూర్ పరిధిలో బార్ల ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ..

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్: అక్టోబర్ 1:**
క్యూర్ పరిధిలో 14 బార్లకు ఎక్సైజ్ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది.
ఈ మేరకు దరఖాస్తుదారులు బార్ల కోసం రూ. లక్ష దరఖాస్తు ఫీజుగా చెల్లించి, బార్ కోసం దరఖాస్తు కోవాలని సికింద్రాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్ జీవన్ కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. బార్లకు దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 12వ తేదీ చివరి తేదీగా ఉందని ఆయన తెలిపారు. క్యూర్ పరిధిలోని 14 బార్లకు గ్రేటర్ హైదరాబాద్,సైబరాబాద్, మల్కాజిగిరి డి సి, ఈ ఎస్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకొని అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎక్సైజ్ సూపర్డెంట్ జీవన్ కిరణ్ తెలిపారు.

# పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదలకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- **విద్యార్థుల అభ్యాసనా లోపాల సవరణకు రెమిడియేషన్ ఇంటర్వెన్షన్ పటిష్టంగా అమలు చేయాలి**
- **విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని మెరుగుపర్చేలా చర్యలు తీసుకోవాలి**
- **అక్టోబర్ నెల ప్రత్యేక అభ్యాసనాంశాల అమలుకు కార్యాచరణ రూపొందించాలి**
- **విద్యాభివృద్ధిపై జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**హైదరాబాద్, త్రినెట్ న్యూస్: అక్టోబర్ 1:**
పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదలకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. పెద్దపల్లి జిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుదల, పాఠశాలల పర్యవేక్షణపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పాఠశాలల్లో విద్యార్థుల అభ్యాసనా స్థాయిలను మెరుగుపర్చేందుకు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో రెమిడియేషన్ ఇంటర్వెన్షన్‌ను మరింత పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల్లో ఉన్న అభ్యాసనా లోపాలను గుర్తించి, వాటిని సరిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు తీరుతెన్నులను ప్రత్యేకంగా సమీక్షించి, హాజరు శాతాన్ని మరింత మెరుగుపర్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సెప్టెంబర్ నెలలో విజిబుల్, జంవీలు నిర్వహించిన పాఠశాలల క్షేత్రస్థాయి సందర్శన నివేదికలను పరిశీలించారు. విద్యార్థుల అభ్యాసన స్థాయిలను అంచనా వేసేందుకు నిర్వహించిన స్టాట్ అసెస్మెంట్ ఫలితాలు, వాటి తీరుతెన్నులను సమీక్షించారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో మండల స్థాయిలో తీసుకున్న నిర్ణయాలు, వాటి అమలు తీరును పరిశీలించి, అవసరమైన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. పాఠశాలల్లో అమలు చేస్తున్న ఎన్‌రిచ్‌మెంట్ పీరియడ్పై సమీక్ష నిర్వహించి, విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించేలా దాని అమలులో సమన్వయం పాటించాలని సూచించారు. అక్టోబర్ నెలకు నిర్దేశించిన ప్రత్యేక అభ్యాసనాంశాల (వీశీక్షృష్ణం ఖీశీఎం జశీఎజూవ్‌వఅషం) అమలుకు పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. దసరా సెలవుల్లో విద్యార్థుల అభ్యాసన కొనసాగింపు కోసం వారి అభ్యాసనా లోపాలను దృష్టిలో ఉంచుకుని తగిన హోమ్‌వర్క్ ప్రణాళికను రూపొందించాలని సూచించారు. విద్యార్థుల స్థాయికి అనుగుణంగా హోమ్‌వర్క్ ఉండేలా చూడాలని తెలిపారు. జిల్లా స్థాయిలో తదుపరి చేపట్టాల్సిన చర్యలు, వాటి గడువులను ఖరారు చేసి, నిర్దేశిత సమయంలోగా లక్ష్యాలను సాధించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. విద్యార్థుల సర్వతోముఖ వికాసానికి, విద్యా ప్రమాణాల పరిరక్షణకు విద్యాశాఖ అధికారులు, విజిబులు, జంవీలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలల్లో రెమిడియేషన్ ఇంటర్వెన్షన్ మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు అదనపు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ (ఏఎంఓ), మండల విద్యాశాఖ అధికారులు (విజిబులు), కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు (జంవీలు) పాల్గొన్నారు. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మొదటి అర్థ సంవత్సరంలో బొగ్గు రవాణా, ఓవర్ బర్డెన్ తొలగింపులో సింగరేణి ముందంజ

- **గత ఆర్థిక అర్ధ సంవత్సరం కన్నా బొగ్గు రవాణాలో 4 శాతం, ఓవర్ బర్డెన్ తొలగింపులో 11 శాతం వృద్ధి**
- **గత ఏడాది కన్నా తెలంగాణ జెన్ కో కు అధికంగా బొగ్గు సరఫరా**



**హైదరాబాద్, త్రినెట్ న్యూస్: అక్టోబర్ 1:**
సెప్టెంబర్ 30వ తేదీ నాటికి ముగిసిన తొలి ఆర్థిక అర్ధ సంవత్సరంలో సింగరేణి సంస్థ బొగ్గు రవాణా, ఓవర్ బర్డెన్ తొలగింపులో గణనీయమైన వృద్ధిని సాధించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలానికి సింగరేణి సంస్థ 287.6 లక్షల టన్నుల బొగ్గును వినియోగదారులకు రవాణా చేయగా ఈ ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధ సంవత్సరంలో గణనీయంగా 4 శాతం వృద్ధితో 299.4 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసింది. అంతే కాకుండా గత ఏడాది తొలి అర్ధ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు 159.1 లక్షల టన్నుల రవాణా చేసిన సింగరేణి ఈ సారి రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు రాష్ట్ర అవసరాలకు పెద్దపీట వేస్తూ 198.2 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేయడం గమనార్హం. ఇది గత ఏడాది సరఫరా చేసిన బొగ్గు పరిమాణం కన్నా 24.58 శాతం ఎక్కువ. దీనిని బట్టి సింగరేణి సంస్థ రాష్ట్ర విద్యుత్ అవసరాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అర్థం అవుతుంది. థర్మల్ విద్యుత్ కేంద్రాల వారీగా చూసినట్లయితే కొత్తగూడెం థర్మల్ విద్యుత్ కేంద్రానికి గత ఏడాది తొలి ఆర్థిక సంవత్సరంలో 26.4 లక్షల టన్నుల బొగ్గు సరఫరా చేయగా, ఈ ఏడాది తొలి ఆర్థిక సంవత్సరంలో 39.8 లక్షల టన్నుల బొగ్గును 50.76 శాతం వృద్ధితో రవాణా చేయడం గమనార్హం. అలాగే యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి గత ఏడాది ఇదే కాలానికి 21.5 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయగా ఈ ఏడాది 33.9 లక్షల టన్నుల రవాణాను 57.67 వృద్ధితో రవాణా చేసింది. మణుగూరు లోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ కు గత ఏడాది 19.5 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసిన సింగరేణి ఈ ఏడాది 24.4 లక్షల టన్నుల బొగ్గును 25.13% వృద్ధితో రవాణా చేయడం జరిగింది. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి 27.27 శాతం వృద్ధితో 26.6 లక్షల టన్నుల బొగ్గును సింగరేణి రవాణా చేసింది. అలాగే ఎన్.టి.పి.సి విషయానికొస్తే ఎన్.టి.పి.సి తెలంగాణ ప్లాంట్ కు గత ఏడాది ఇదే సమయానికి 19.4 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేయగా ఈ ఏడాది 25.3 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయటం జరిగింది ఇంకా ఎన్.టి.పి.సి రామగుండం ప్లాంట్ కు పోయిన ఏడాది సెప్టెంబర్ చివరికల్లా 43.5 లక్షల టన్నులు సరఫరా చేయగా ఈ ఏడాది 42.7 లక్షల టన్నుల బొగ్గు సరఫరా చేసింది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఆదేశాలతో ప్రత్యేక చర్యలు ఎల్ నినో పరిస్థితుల కారణంగా సింగరేణి సంస్థ రాష్ట్ర విద్యుత్ అవసరాలకు పెద్దపీట వేయాలని విద్యుత్ సంస్థలతో సమన్వయం జరుపుతూ, విద్యుత్ ప్లాంట్ లకు కావాల్సిన బొగ్గును శక్తి మేర సరఫరా చేయాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఆదేశాలతో సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తిని, రవాణాని పెంచడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంది. ప్రతినిత్యం సంస్థ చైర్మన్ మరియు ఎండీ దాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి అన్ని ఏరియాల జీఎంలతో మాట్లాడుతూ ఉత్పత్తి లక్ష్యాల సాధనతో పాటు, బొగ్గు రవాణాపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సజావుగా రవాణా జరపడం కోసం ఐదుగురు ఉన్నతాధికారులకు ప్రత్యేక అధికారులుగా బాధ్యతలను అప్పగించి పర్యవేక్షిస్తున్నారు. సింగరేణి సంస్థ బొగ్గు అమ్మకాన్ని వ్యాపార దృక్పథంతో కాకుండా రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడమే నైతిక కర్తవ్యంగా భావిస్తూ స్వరాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ఎక్కువ శాతం బొగ్గును రవాణా చేస్తోంది. ఈ వివరాలను తెలియజేస్తూ సంస్థ చైర్మన్ మరియు ఎండీ దాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఏడాదికి నిర్దేశించిన 620 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 650 లక్షల టన్నుల బొగ్గు రవాణా సాధించడానికి పూర్తి ప్రణాళికాబద్ధంగా ముందుకు పోతున్నట్లు వివరించారు.

# పాకిస్తాన్ నుండి అక్రమంగా దిగుమతి చేసుకున్న కాస్మెటిక్ ఉత్పత్తుల విక్రయం, పంపిణీపై దాడి -- సుమారు 7 లక్షల విలువైన కాస్మెటిక్స్ స్వాధీనం.



**హైదరాబాద్, త్రినెట్ న్యూస్: అక్టోబర్ 1:**
పాకిస్తాన్ నుండి దిగుమతి చేసుకున్నట్లు అనుమానిస్తున్న అనధికార కాస్మెటిక్ ఉత్పత్తుల విక్రయం మరియు పంపిణీపై అందిన నమ్మదగిన సమాచారం మేరకు 30.09.2026 న హైదరాబాద్ సిటీ, రాజేంద్రనగర్ జోన్ కమిషనర్స్ టాస్క్‌ఫోర్స్ బృందం, సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (జబాజూ) అధికారులతో కలిసి నాంపల్లి, హబీబ్ నగర్‌లోని బ్యూటీ లేడీస్ ఎంపోరియం, బ్యూటీ క్వీన్ షాప్ మరియు ఎస్.జె. మెడికల్ షాప్‌లలో తనిఖీలు నిర్వహించింది. దాడి సమయంలో తనిఖీ బృందాలు ఆయా ప్రాంతాలలో అక్రమంగా, అనధికారికంగా విక్రయిస్తున్న కాస్మెటిక్ ఉత్పత్తులను గుర్తించాయి. తదుపరి చట్టపరమైన చర్యల కోసం సిడిఎస్‌సిఓ (జబాజూ) అధికారులు ఆ ఉత్పత్తులను పరిశీలించి ధృవీకరించారు.
ఈ తనిఖీలలో సిడిఎస్‌సిఓ జోనల్ ఆఫీస్ (హైదరాబాద్) డ్రగ్స్ ఇన్స్పెక్టర్లు డాక్టర్ శ్రీధర్ మిట్టపల్లి మరియు శ్రీ అంజన్ గౌడ్ పెండెం పాల్గొని, లభించిన కాస్మెటిక్ ఉత్పత్తులను సమగ్రంగా పరిశీలించారు. 08.09.2026 నాటి జబాజూ/జఙ+× ప్రజా నోటీసులో పేర్కొన్న నిషేధిత/అనధికారిక కాస్మెటిక్ ఉత్పత్తుల జాబితాలో ఇవి ఉన్నాయని, భారతదేశంలోకి దిగుమతి చేసుకోవడానికి సంబంధిత అధికారుల నుండి ఎలాంటి అవసరమైన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ పొందలేదని అధికారులు స్పష్టం చేశారు. గుర్తించిన ఉత్పత్తులలో చర్మ కాంతి (కాఉఅఆ-ఎష్టశీవఅఱఅఐ) కోసం విక్రయిస్తున్న బ్యూటీ క్రీములు, సబ్బులు ఉన్నాయి. ఇవి పాకిస్తాన్‌లో తయారయ్యాయని ఎలాంటి ముందస్తు అనుమతులు, రిజిస్ట్రేషన్ లేకుండా భారత్‌లోకి అక్రమంగా దిగుమతి చేసుకున్నట్లు తేలింది. ఈ ఉత్పత్తులను భారతదేశంలో అమ్మకానికి మరియు దిగుమతికి అనధికారికమైనవిగా సిడిఎస్‌సిఓ వర్గీకరించింది. ఇటువంటి ఉత్పత్తులలో నిర్దేశిత పరిమితి కంటే ఎక్కువ మోతాదులో భార లోహాలు (ఎముఖఎ వీముఖ్తీం) ఉన్నాయని, వీటి వల్ల వినియోగదారుల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు కలగడమే కాకుండా విషపూరిత ప్రభావాలు (ఆశీఞఱష జఱటటవఛ్తిం) ఉంటాయని సిడిఎస్‌సిఓ ప్రజా నోటీసులో హెచ్చరించింది.
ప్రాథమిక విచారణ వివరాలు:
ప్రాథమిక విచారణలో ఈ కాస్మెటిక్ ఉత్పత్తులను ముంబైకి చెందిన ఒక డీలర్/సప్లయర్ నుండి కొనుగోలు చేసినట్లు తెలిసింది. అతను విదేశాల నుండి ఈ ఉత్పత్తులను దిగుమతి చేసి హైదరాబాద్‌లోని డీలర్లకు సరఫరా చేస్తున్నట్లు అనుమానిస్తున్నారు. స్థానిక విక్రేతలు ఈ పాకిస్తాన్ ఆధారిత ఉత్పత్తుల కొనుగోలుకు సంబంధించి ఎలాంటి సరైన బిల్లులు, ఇన్వాయిస్‌లు లేదా రసీదులు నిర్వహించడం లేదని ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఇదే తరహాలో హైదరాబాద్, సంతోష్‌నగర్‌లోని మదీనా కాస్మెటిక్ యజమాని సయ్యద్ ఇస్మాయిల్ కూడా తన షాపులో ఇటువంటి అనధికార కాస్మెటిక్ ఉత్పత్తులను విక్రయిస్తున్నట్లు కనుగొన్నారు. ఆయన పాత్ర, సరుకు ఎక్కడి నుండి వస్తుందనే విషయాన్ని పోలీసులు పరిశీలిస్తున్నారు. షాపులలో లభించిన సరుకుతో పాటు, అదనపు స్టాక్‌ను ఒక గోడౌన్‌లో భద్రపరిచినట్లు కనుగొన్నారు. ఆ గోడౌన్ స్థానం, యజమాన్యం అక్కడ ఉన్న సరుకు పరిమాణాన్ని అధికారులు నిర్ధారిస్తున్నారు. ఎస్.జె. మెడికల్ యజమాని, ఫార్మాసిస్ట్‌గా పనిచేస్తున్న సయ్యద్ ఆబిద్ అలీ కూడా ఈ కాస్మెటిక్ ఉత్పత్తులను విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. అదే ప్రాంతంలో వ్యాపారం చేస్తున్న రియాజుద్దీన్ అనే మరో వ్యక్తి కూడా ఈ విక్రయాలలో భాగస్వామిగా ఉన్నట్లు గుర్తించారు.
నిందితుల/సమాచారకర్తల వివరాలు:
మొహమ్మద్ ఫజల్, తండ్రి: మహమ్మద్ షర్ఫుద్దీన్, వయస్సు: 35 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇంటి నంబర్ 11-2-240, మార్కెట్ రోడ్, మల్లేపల్లి (బ్యూటీ లేడీస్ ఎంపోరియం). మొహమ్మద్ అయాన్, తండ్రి: మహమ్మద్ అఫ్జల్, వయస్సు: 23 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇంటి నంబర్ 11-2-240, మార్కెట్ రోడ్, మల్లేపల్లి.
మొహమ్మద్ రియాజుద్దీన్, తండ్రి: మహమ్మద్ గౌసుద్దీన్, వయస్సు: 41 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇంటి నంబర్ 5-7-425, నాంపల్లి మార్కెట్, నాంపల్లి (బ్యూటీ క్వీన్ షాప్). సయ్యద్ ఆబిద్ అలీ, తండ్రి: సయ్యద్ జహంగీర్, వయస్సు: 54 సంవత్సరాలు, వృత్తి: ఫార్మాసిస్ట్, నివాసం: ఇంటి నంబర్ 17-2-38, నాంపల్లి మార్కెట్, నాంపల్లి (ఎస్.జె. మెడికల్ షాప్). సయ్యద్ ఇస్మాయిల్, తండ్రి: సయ్యద్ ముబారక్ హుస్సేన్, వయస్సు: 22 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: రియాసత్ నగర్, సంతోష్ నగర్, హైదరాబాద్ (మదీనా కాస్మెటిక్ షాప్, సంతోష్ నగర్). స్వాధీనం చేసుకున్న బ్రాండ్ల వివరాలు:
గోరీ వైటెనింగ్ సోప్ అండ్ బ్యూటీ క్రీమ్
చాందినీ వైటెనింగ్ క్రీమ్ అండ్ సోప్
ఫైజ్ బ్యూటీ క్రీమ్ & సోప్
నావియా వైటెనింగ్ క్రీమ్
పార్లీ గోల్డ్ సోప్ & క్రీమ్
అనీజా ఫేస్ క్రీమ్
నూర్ గోల్డ్ క్రీమ్
అర్జూ బ్యూటీ క్రీమ్
సందల్ బ్యూటీ క్రీమ్
ఫేస్ ఫ్రెష్ బ్యూటీ క్రీమ్
ఫ్రెష్ గోల్డ్ బ్యూటీ క్రీమ్ & యాడెడ్ సీరమ్
ఫేస్‌ఫ్రెష్ గోల్డ్ బ్యూటీ క్రీమ్ అండ్ బ్యూటీ సీరమ్
స్టైల్‌మాన్స్ స్కిన్ ఫ్రెష్ క్రీమ్
అనీజ్ గోల్డ్ బ్యూటీ క్రీమ్
గోల్డెన్ పెర్ల్ బ్యూటీ క్రీమ్ అండ్ సోప్
సదఫ్ బ్యూటీ క్రీమ్
వెల్కమ్ బ్యూటీ క్రీమ్
ఈ తనిఖీలలో స్వాధీనం చేసుకున్న కాస్మెటిక్ ఉత్పత్తుల మొత్తం విలువ సుమారు ?7,00,000/- (రూపాయలు ఏడు లక్షలు మాత్రమే) ఉంటుందని అంచనా వేశారు.
కేసు వివరాలు:
సంబంధిత అధికారుల నుండి వచ్చిన ఫిర్యాదు/సమాచారం మేరకు డీసీఎ లోని సెక్షన్లు 123, 318(4) మరియు డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్, 1940 లోని సెక్షన్లు 18-జ, 27-జ కింద ఐఙ.వీ.జీ.245/2026 నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రింది అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది: ముంబైకి చెందిన సప్లయర్/డీలర్ మరియు సరఫరా గొలుసులో భాగమైన ఇతర వ్యక్తులను గుర్తించడం. ఈ కాస్మెటిక్ ఉత్పత్తుల దిగుమతి మూలాలు మార్గాలను కనిపెట్టడం. కొనుగోలు బిల్లులు, ఇన్వాయిస్‌లు మరియు రవాణా రికార్డులను తనిఖీ చేయడం. ఇందులో భాగస్వాములైన వ్యక్తుల బ్యాంక్ ఖాతాలు/లావాదేవీలను పరిశీలించడం. గోడౌన్ మరియు ఇతర అమ్మకపు ప్రదేశాలలో ఉన్న నిల్వలను తనిఖీ చేయడం. చట్టబద్ధమైన అనుమతులు/రిజిస్ట్రేషన్ లేకుండా ఉత్పత్తులు దిగుమతి అయ్యాయా లేదా అని నిర్ధారించడం. ఇదే తరహా ఉత్పత్తుల విక్రయం, పంపిణీలో పాల్గొన్న ఇతర షాపులు/వ్యక్తులను గుర్తించడం.
అభినందనలు:
పాకిస్తాన్ నుండి అక్రమంగా దిగుమతి చేసుకున్న నిషేధిత కాస్మెటిక్స్ నెట్‌వర్క్‌ను సమర్థవంతంగా ఛేదించిన రాజేంద్రనగర్ & శంషాబాద్ జోన్ అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ జి. వా. రావు గారి పర్యవేక్షణలో పనిచేసిన కమిషనర్స్ టాస్క్‌ఫోర్స్ (రాజేంద్రనగర్ జోన్) మరియు హబీబ్ నగర్ లా అండ్ ఆర్డర్ పోలీసులను హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ అభినందించారు.
హెచ్చరిక/సలహా:
పాకిస్తాన్ తయారీ ఆధారిత ఉత్పత్తుల అక్రమ విక్రయం, నిల్వ, రవాణా లేదా సరఫరాకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా ప్రజలు వెంటనే డైల్-112 లేదా హైదరాబాద్ సిటీ పోలీస్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాల్సిందిగా కోరడమైనది. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచబడతాయి. అలాగే ఇటువంటి హానికరమైన ఉత్పత్తులను కొనుగోలు చేయవద్దని, వాడవద్దని వినియోగదారులను, వీటిని విక్రయించవద్దని, పంపిణీ చేయవద్దని లేదా ప్రకటనలు ఇవ్వవద్దని వ్యాపార సంస్థలను, వ్యక్తులను పోలీస్ శాఖ హెచ్చరిస్తోంది.

# నెక్నాంపూర్ డివిజన్‌లో డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి పర్యటన

**హైదరాబాద్, త్రినెట్ న్యూస్: అక్టోబర్ 1:**




మన వార్డు -- మన సమస్యలు కార్యక్రమంలో భాగంగా నెక్నాంపూర్ డివిజన్‌లో డిప్యూటీ కమిషనర్ శ్రీ లక్ష్మారెడ్డి గారు పర్యటించారు. ఈ కార్యక్రమంలో నెక్నాంపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు జితేందర్ గారు పాల్గొని, డివిజన్‌లోని పలు ప్రధాన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటికే టెండర్లు పూర్తైన పనులను ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని కోరారు. ముఖ్యంగా డివిజన్‌లోని కనెక్టింగ్ రోడ్ల సమస్యలపై సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని, భూసేకరణతో పాటు ఇతర అడ్డంకులను త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.
రోడ్ కనెక్టివిటీపై ముఖ్యమైన అప్‌డేట్స్
1. రోడ్ నెం.30 కనెక్టివిటీ:
ఎ+జూ రోడ్ నెం.30 కనెక్టివిటీని మాస్టర్ ప్లాన్‌లో చేర్చింది. తదుపరి దశలో నార్సింగి రోడ్డుతో అనుసంధానానికి భూసేకరణ ప్రక్రియ చేపట్టాల్సి ఉంటుంది.
2. నెక్నాంపూర్ చెరువు బండ్ రోడ్డు:
నెక్నాంపూర్ చెరువు బండ్‌పై రోడ్డు నిర్మాణానికి ఎ+జూ ప్రతిపాదించింది. ఈ రోడ్డు అందుబాటులోకి వస్తే టౌన్‌షిప్‌లోని కొంత ట్రాఫిక్‌ను మళ్లించేందుకు ఉపయోగపడుతుంది.
3. రోడ్ నెం.13 కనెక్టివిటీ:
రైతులతో కొన్ని రోజుల క్రితం సమావేశం జరిగింది. ప్రస్తుతం చర్చలు ప్రాథమిక దశలో ఉన్నాయి. భూసేకరణ అధికారుల ముందు రైతులు తమ అభిప్రాయాలు, షరతులను వెల్లడించారు. అన్ని వర్గాలతో చర్చించి, సమస్యలను పరిష్కరించి త్వరగా రోడ్డు కనెక్టివిటీకి మార్గం సుగమం చేయాలని ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.
4. కమ్యూనిటీ హాల్:
కమ్యూనిటీ హాల్ అంశం ప్రస్తుతం ఎజీజూ కమిషనర్ పరిశీలనలో ఉంది. కమ్యూనిటీ హాల్‌కు అవసరమైన అమెనిటీ ల్యాండ్ కేటాయింపు జరగకపోవడంతో ఇది పాలసీకి సంబంధించిన అంశంగా చర్చలో ఉంది. ఈ సమస్య పరిష్కారం కోసం రేపు మరోసారి అధికారులను కలిసి చర్చించనున్నారు.
5. పెండింగ్ పనులు:
ఇప్పటికే టెండర్లు పూర్తైన పనులతో పాటు పెండింగ్‌లో ఉన్న పనులను కూడా త్వరగా ప్రారంభించేందుకు డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందించారు.
ఈ కార్యక్రమంలో నెక్నాంపూర్ డివిజన్‌కు చెందిన రెసిడెంట్స్, వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొని స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.
ఈరోజు పర్యటన అలకాపూర్ టౌన్‌షిప్ పరిధిలోని సమస్యలపై మాత్రమే కేంద్రీకృతమైంది.

# చిన్నారుల సంక్షేమం కోసం మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉంది.



**మోడీ ప్రభుత్వ పాలనలో అంగన్వాడీలు పటిష్టంగా మారాయి..**
**బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం..**

**హైదరాబాద్, త్రినెట్ న్యూస్: అక్టోబర్ 1:**
చిన్నారుల సంక్షేమం కోసం మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉందని, మోడీ ప్రభుత్వ పాలనలో అంగన్వాడీలు పటిష్టంగా మారాయని బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం అన్నారు. దేశవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా గురువారం బిజెపి వెస్ట్ జోన్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని స్థానిక అంగన్వాడీ కేంద్రాన్ని బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అంగన్వాడీ కేంద్రంలో అందుతున్న సేవల తీరును పరిశీలించి, చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పండ్లను పంపిణీ చేసి, అంగన్వాడీ టీచర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ సిబ్బంది పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సంరక్షణ సేవలను ఆయన అభినందించారు. సమాజంలో బలహీన వర్గాలు, చిన్నారుల సంక్షేమం కోసం అంగన్వాడీ కేంద్రాలు వేదికగా మారుతున్న తీరు అభినందనీయమన్నారు దేశ ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన 25 ఏళ్ల రాజకీయ, పాలనాపరమైన ప్రస్థానం గురించి విశేషాలను ప్రజలకు గంగాడి కృష్ణారెడ్డి వివరించారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా సుపరిపాలన అందించి, ఆ తర్వాత దేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు మోడీ చేపట్టిన సంస్కరణలు దేశ రూపురేఖలను మార్చేశాయని కొనియాడారు. ప్రజాసేవనే పరమావధిగా భావించి, నిరంతరం దేశం కోసం శ్రమిస్తున్న ఏకైక నాయకుడు నరేంద్ర మోడీ అని కొనియాడారు. అంగన్వాడీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు.
మహిళా శిశు సంక్షేమం, అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ప్రతి ఒక్కరూ గ్రహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానంగా చిన్నారుల్లో పౌష్టికాహార లోపాన్ని పూర్తిగా నివారించడానికి మరియు గర్భిణీలు, బాలింతల ఆరోగ్యాన్ని కాపాడడానికి కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. దేశవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలను డిజిటల్ టెక్నాలజీతో అనుసంధానించడం, మెరుగైన భవనాలు, తాగునీరు మరియు ఆటవస్తువులను సమకూర్చడం జరుగుతోందన్నారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాలు అందించే సేవలను గౌరవిస్తూ వారి గౌరవ వేతనాలను పెంచడంతో పాటు, వారికి కేంద్ర ప్రభుత్వ తరపున వివిధ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తున్నట్లు చెప్పారు.
ప్రధాన మంత్రి మాతృ వందన యోజన తోగర్భిణీ స్త్రీలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ సురక్షిత ప్రసవాలకు బాటలు వేస్తుందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి వెస్ట్ జోన్ అధ్యక్షులు జాడి బాల్ రెడ్డి, స్థానిక బీజేపీ నాయకుల వేణు , కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.
కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో పార్టీలోకి చేరికలు..
కరీంనగర్ పట్టణం 13వ డివిజన్ కు చెందిన గంగిపల్లి అంజలి , ఉస్మాన్ పురకు చెందిన దక్షత లతా విశ్వజన్ గురువారం రోజున బిజెపి లో చేరారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో ఆ ఇరువురు మహిళలను బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం సాదరంగా ఆహ్వానించి , పార్టీ కండువా వేశారు.

# లోకుర్తి దళితుల ఇళ్ల కూల్చివేత తహసీల్దార్ కార్యాలయం ముట్టడి - పెత్తందార్లపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- ఇళ్లకు రక్షణ కల్పించాలని తహసీల్దార్ కు వినతి
- గ్రామంలో గిర్దవారి శ్రవణ్ కుమార్ విచారణ నిర్వహణ





**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్: అక్టోబర్ 1:** దామరగిద్ద మండలం లోకూర్తి గ్రామంలో దళితుల ఇండ్లను కూల్చివేసి, ఆ భూమి తమదంటూ దళితులపై దౌర్జన్యానికి దిగిన లోకూర్తి పెత్తందార్లపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రజా సంఘాల ఆద్వర్యంలో తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ధర్నా నుద్దేశించి సీపీఎం రాష్ట్ర నాయకులు భూపాల్ మాట్లాడుతూ వందల సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్న దళితుల గుడిసెలు కూల్చిన పెత్తందారులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా బాధిత దళితుల కూల్చిన స్థలాల్లో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.గ్రామం ఏర్పడ్డనాటినుండి వందల సం రాలుగా ఇళ్లు,గుడిసెలలో నివాసముంటున్న దళితులను గ్రామ పెత్తందారులు తమకు పట్టా ఉందనే నెపంతో గుడిసెలను కూల్చిన పెత్తందారుల ను చట్టప్రకారం శిక్షించాలన్నారు వారిపేరా ఉన్న పెట్టభూమినుండి వారి పేర్లను తొలగించాలని డిమాండ్ చేసారు.ధర్నా అనంతరం దామరగిద్ద తహసీల్దార్ తిరుపతయ్య కి వినతి పత్రం అందజేసిన ప్రజా సంఘాల నాయకులు. తహశీల్దార్ మాట్లాడుతూ ఈ రోజే గ్రామానికి గిర్దవారిని పంపించి విచారణ చేపట్టి న్యాయం చేస్తామని హామీనిచ్చారు. లిలిలోకుర్తి గ్రామాన్ని గిర్దవారి శ్రవణ్ పంచనామ నిర్వహించారు, సాయంత్రం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గారు గ్రామాన్ని సందర్శించి దళితులతో ,గ్రామ పెద్దలతో మాట్లాడి సమాచారం తీసుకున్నట్లు ప్రజాసంఘాల నాయకులు తెలిపారు.

కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి గోపాల్,రైతుసంఘం జిల్లాకార్యదర్శి అంజిలయ్య, దళిత బహుజన కార్మిక సంఘం జిల్లా సెక్రటరీ చిన్నయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్, మాలల జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గ్యాంగ్ హనుమంతు, సిపిఐ (ఎమ్ ఎల్ )మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు రామకృష్ణ, సిఐటియు మండల కార్యదర్శి జోషి,వ్యవసాయ కార్మికసంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు శివకుమార్,విజయ్ బాబు, రైతుసంఘం మండల కార్యదర్శి నర్శిములు, డివైఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు హన్మంతు, కెవిపిఎస్ నాయకులు మల్లేష్, సంజీవ్,వెంకటేష్,బాలకిష్టప్పఏఐయుకేఎస్ జిల్లా కోశాధికారి తాయప్ప, లోకుర్తి దళితులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ సెల్ పట్టణ ఉపాధ్యక్షుడిగా బిల్లా సృజిత్

- పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా.. ఎస్సీ వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం: సృజిత్




**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్: అక్టోబర్ 1:** కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ ఉపాధ్యక్షుడిగా బిల్లా సృజిత్ నియమితులయ్యారు. టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టారు. పాల్వంచలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు గోలి సదాశివ సృజిత్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా బిల్లా సృజిత్ మాట్లాడుతూ.. పార్టీ అప్పగించిన బాధ్యతను పదవిగా కాకుండా ప్రజలకు సేవ చేసే అవకాశంగా భావిస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించడంలో చిత్తశుద్ధితో పనిచేస్తానని తెలిపారు.యువత రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించినప్పుడే పార్టీకి మరింత బలం చేకూరుతుందని, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి నాయకత్వం వహించాల్సిన బాధ్యత యువ నాయకులపై ఉందని పేర్కొన్నారు. తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎస్సీ వర్గాల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని సృజిత్ స్పష్టం చేశారు. అణగారిన వర్గాల హక్కులు, సంక్షేమం, అభ్యున్నతికి పార్టీ వేదికగా తనవంతు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ కార్యకర్తలతో సమన్వయంతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీ నరహరి, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గద్దల రమేష్‌తో పాటు పార్టీ పెద్దలు, నాయకులు, కార్యకర్తలకు బిల్లా సృజిత్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రటరీ ధార చిరంజీవి, పాల్వంచ టౌన్ అధ్యక్షుడు గోలి సదాశివ, నకిరేకంటి ఉమా, బొల్లెపోగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఐ సమాచారానికి ఇంత



- రెండు ఆర్టిఐ దరఖాస్తులకు పూర్తి సమాచారం ఏది
- ఖజానా దోపిడీకి "సోయి " సమాచారం ఇవ్వడానికి మాత్రం "నిద్ర"?
- డెంకాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బరితెగించిన అధికారులు
- డిఎం హె ఛ్ ఓ కు ఫోన్ లో




తెలియజేసిన పట్టించుకోలేదని ఆవేదన

- చట్టాన్ని తుంగలో తొక్కుతున్న మెడికల్ ఆఫీసర్

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్: అక్టోబర్ 1:** ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ పాలనలో పారదర్శకత బాధ్యతారహిత్యాన్ని అరికట్టేందుకు తీసుకొచ్చిన సమాచార హక్కు చట్టం-2005 ఆర్టిఐ విజయనగరం జిల్లాలో పూర్తిగా నిర్వర్యమైపోతుందని ఆర్టిఐ కార్యకర్త లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు చట్టాలను ఏమాత్రం బే ఖా తరు చేస్తూ నిరుపేద ప్రజలు, ఆర్టిఐ కార్యకర్తలు కోరే కీలక సమాచారాన్ని తొక్కేస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. విజయనగరం జిల్లా మెంటాడ మండలం పెదమేడపల్లి గ్రామానికి చెందిన సిరిపురం జగదీష్ డెంకాడ గ్రామంలో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన సమాచారాన్ని 03/08/2026 తేదీన సమాచార హక్కు దరఖాస్తు సమర్పించారు. 26/08/2026దీనికి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పౌర సమాచార అధికారి ఎస్. భాగ్యరేఖ సమాధానం ఇస్తూ ూ4 కాపీకి రెండు రూపాయలు చొప్పున ూ5 కాఫీకి 5 రూపాయలు చొప్పున కాఫీల రూపేనా తొమ్మిది వేల రూపాయలు డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించాలని నమోదు తపాలా ద్వారా లేక పంపినట్లు పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పని దినాల్లో వచ్చి సమాచారం చూసుకోవాలని ఆ లెటర్ లో ఉన్న కనీసం నాలుగు సార్లు వెళ్లిన కనీసం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఆర్టిఐ కార్యకర్త ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై డిఎంహెచ్వో ఫోన్లో ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా అప్పి లేట్ అధికారులు వారికి కొమ్ము కాయడం శ్వాచనీయమన్నారు సెక్షన్19.1 కింద దరఖాస్తు వచ్చిన స్పందించిన అధికారులు చూస్తుంటే అసలు ప్రభుత్వ అధికారులకు ఆర్టిఐ చట్టంపై కనీస అవగాహన ఉందా లేదా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. చట్టాన్ని రక్షించాల్సిన అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సామాన్యుడికి న్యాయం ఎక్కడ దక్కుతుందో ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు చర్యలు తీసుకొని సమాచారాన్ని తొక్కి పెడుతున్న అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని పెనాల్టీలు విధించి ఆర్టిఐ కార్యకర్తకు తక్షణమే పూర్తి సమాచారాన్ని అందజేసి న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు

# మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ కె.గోవిందు,ఓ ఎం ఎఫ్ డిస్టిక్ కోఆర్డినేటర్ ఆజమ్మ

- స్వయం ఉపాధితో ఆర్థిక స్వావలంబన సాధించాలి







**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్: అక్టోబర్ 1:** దామరిగిద్ద మండలం క్యాతన్‌పల్లి గ్రామంలో మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ అందించేందుకు ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాన్ని గురువారం డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆజమ్మ,గ్రామ సర్పంచ్ కె.గోవిందు ప్రారంభించారు.వారు మాట్లాడుతూ..ఆపరేషన్ మెర్సీ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల మహిళలకు ఈ శిక్షణను అందించనున్నారు.మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శిక్షణ ద్వారా మహిళలు కుట్టుపనిలో నైపుణ్యాలను పెంపొందించుకొని భవిష్యత్తులో సొంతంగా ఉపాధి అవకాశాలను ఏర్పరచుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని శిక్షణను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. మహిళల ఆర్థిక స్వావలంబనతో పాటు సాధికారతకు ఇటువంటి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆపరేషన్ మండల సమన్వయకర్త ఆశమ్మ, పంచాయతీ కార్యదర్శి సీతబాయి,వార్డు సభ్యులు,ప్రతినిధి టి.హన్మంతు,మండల ఆరోగ్య కార్యకర్తలు ఇందిరమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## చందాయిపేట ఎంఎస్ఎన్ పరిశ్రమలో గ్యాస్ లీక్: రోడ్డుపై ప్రయాణికుల ఉక్కిరిబిక్కిరి.. యాజమాన్యం నిర్లక్ష్యంపై ఆగ్రహం




**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్: అక్టోబర్ 1:** మెదక్ జిల్లా, చిన్న శంకరంపేట మండల పరిధిలోని చందాయిపేట శివారులో ఉన్న ప్రముఖ ఔషధ కంపెనీ ఎంఎస్ఎన్ (ఎమ్ ఎస్ ఎన్ ల్యాబరెటోరీస్) పరిశ్రమలో గురువారం ఉదయం భారీ ప్రమాదం తప్పింది. పరిశ్రమ నుంచి ప్రమాదకర వాయువు (గ్యాస్) లీకై పక్కనే ఉన్న ప్రధాన రహదారిపైకి దట్టంగా వ్యాపించడంతో తీవ్ర కలకలం రేగింది. ఆ సమయంలో అటుగా వెళ్తున్న వాహనదారులు, బాటసారులు ఊపిరాడక, కళ్ల మంటలతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విషవాయువుల తీవ్రతకు జనాలు భయాందోళనలకు గురై పరుగులు తీయాల్సి వచ్చింది. ?కంపెనీ యాజమాన్య వైఫల్యం, భద్రతా ప్రమాణాల లోపం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. ఈ లీకేజీ కారణంగా ప్రాణనష్టం జరిగి ఉంటే అమాయక ప్రజల ప్రాణాలకు బాధ్యత ఎవరిదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. పరిశ్రమ యాజమాన్యం తమ నిర్లక్ష్య వైఖరిపై సమాధానం చెప్పాలని, కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులు సమగ్ర విచారణ జరిపి తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్: అక్టోబర్ 1:** ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పేదలకు వరం లాంటిదని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 16వ వార్డు కు సంబంధించిన ఖాజమైనుద్దీన్ కు గురువారం రూ" 60,000/-చెక్కును అందించినారు. అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్న నిరుపేదలకు ఈ సీ.ఎం.ఆర్.ఫ్ చెక్కు ఆర్థిక సహాయంగా ఎంతో ఆసరగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్, పట్టణ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ చిన్న నరసింహులు, అష్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల ఎస్సి సెల్ అధ్యక్షునిగా మాసైపేట్ శ్రీనివాస్ కి నియామక పత్రం



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్: అక్టోబర్ 1:** కవ్వంపల్లె సత్యనారాయణ

మణికొండూర్ మ్మెల్యే రాష్ట్ర ఎస్సి డిపార్ట్మెంట్ చైర్మన్ గారి ఆదేశాల మేరకు ఈ రోజు బుధవారం రోజున మైనాంపల్లి హనుమంతరావు మల్కజిగిరి మాజీ ఎమ్మెల్యే మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస రెడ్డి డీసీసీ మెదక్ జిల్లా అధ్యక్షులు శివన్న గారి ఆంజనేయులు తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ స్టేట్ సర్పంచ్ ల ఫారం అధ్యక్షులు చిటకుల మహిపాల్ రెడ్డి కృషితో మరియు మెదక్ జిల్లా కాంగ్రెస్ ఎస్సి డిపార్ట్మెంట్ చైర్మన్ తాడేం మహేందర్ ఆధ్వర్యంలో చేగుంట మండల ఎస్సి డిపార్ట్మెంట్ చైర్మన్ గా మాసైపేట్ శ్రీనివాస్ కి నియామక పత్రాన్ని అందజేయడం జరిగినది ఈ కార్యక్రమం లో మనోహరాబాద్ ఉపసర్పంచ్ టేక్మాల్ వెంకటరెడ్డి వెన్నెల కృష్ణ బక్క శ్రీనివాస్ తూప్రాన్ ంఎ డిపార్ట్మెంట్ మండల్ చైమన్ ఎష్ట్ర సుదర్శన్ పంచమి చంద్రం మ్సకూరి మహేందర్ జండపల్లి శ్రీను టిదితరులు పాల్గొన్నారు

## జక్కువలో భారీ చేరికలు

- వైసీపీ నుంచి టీడీపీలోకి 175 మంది చేరిక
- పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానించిన మంత్రి సంధ్యారాణి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్: అక్టోబర్ 1:** మెంటాడ మండలం జక్కువ, ఆగూరు గ్రామాలకు చెందిన 175 మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు మంత్రి గుమ్మడి సంధ్యారాణి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి వారికి టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన గ్రామ ప్రజలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాల్లో గతంలో ఎన్నడూ చూడని విధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీలో చేరుతున్నామని తెలిపారు.మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గుర్తింపు కల్పిస్తామని అన్నారు. జక్కువ, ఆగూరు గ్రామాల అభివృద్ధికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చలుమూరి వెంకట్రావు, అరకు పార్లమెంటు ఉపాధ్యక్షుడు గెద్ద అన్నవరం, మెంటాడ పీఏసీఎస్ అధ్యక్షుడు గొర్లె ముసలి నాయుడు, జక్కువ సొసైటీ అధ్యక్షుడు సత్యం, సిరిపురం గురునాయుడు, తాడ్డి నాగరాజు, తాడ్డి తిరుపతి, రెడ్డి సత్యనారాయణ తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు,

# జక్కువలో రూ.20 లక్షలతో సీసీ రోడ్లకు శంకుస్థాపన

- పల్లె పండుగ--3.0లో భాగంగా అభివృద్ధి పనులకు శ్రీకారం
- గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల బలోపేతమే లక్ష్యం: మంత్రి సంధ్యారాణి





**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్: అక్టోబర్ 1:**
కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పల్లె పండుగ--3.0 కార్యక్రమంలో భాగంగా మెంటాడ మండలం జక్కువ గ్రామంలో రూ.20 లక్షల నిధులతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి శంకుస్థాపన చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను బలోపేతం చేసి, ప్రతి గ్రామానికి మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలోని పంచాయతీరాజ్ శాఖ ద్వారా మెంటాడ మండల పరిధిలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు సుమారు రూ.10 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. మంజూరైన నిధులతో గ్రామాల్లో అవసరమైన సీసీ రోడ్లు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులను చేపడుతున్నామని పేర్కొన్నారు. సాలూరు నియోజకవర్గంలోని మెంటాడ మండలం లో గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని, ప్రతి గ్రామాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు పల్లెలకు కొత్త శోభ తీసుకురావడమే పల్లె పండుగ కార్యక్రమం ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చలుమూరి వెంకట్రావు, అరకు పార్లమెంటు ఉపాధ్యక్షుడు గెద్ద అన్నవరం, మెంటాడ పీఏసీఎస్ అధ్యక్షుడు గొర్లె ముసలి నాయుడు, జక్కువ సొసైటీ అధ్యక్షుడు సత్యం, సిరిపురం గురునాయుడు, శెరకాన రామునాయుడు, తాడ్డి తిరుపతి, తాడ్డి నాగరాజు, రెడ్డి ఆదినారాయణ, రెడ్డి సత్యనారాయణ, జనసేన నాయకుడు సబ్బవరపు రాజశేఖర్, బీజేపీ మండల అధ్యక్షుడు మణిపూరి అప్పలనాయుడు, ఎంపీడీవో విమల కుమారి, డిప్యూటీ డీఈవో కె.మోహన్‌రావు, ఏపీఎం అన్నపూర్ణ, ఏపీవో చిన్నప్పయ్య, పంచాయతీరాజ్ జేఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సంబంధిత అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ పాపం ఎవరిది...?

- ఇంటర్వ్యూలలో ఏమైనా మతలబు ఉన్నదా
- ఆత్మహుతికి పాల్పడితే బాధ్యులెవరు..?
- సర్పంచ్ పర్యవేక్షణ ఉన్నదా లేదా
- అభాగ్యులకు ఆశలు రేపింది ఎవరు..?
- గుడ్డిగా నమ్మించి గుమ్మం వరకు పిలిచారు
- ఉన్నతాధికారుల సమక్షంలోనే ఇదంతా జరుగుతుందా



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్: అక్టోబర్ 1:**
ఇటీవలే తెలంగాణ రాష్ట్రంలో విడుదలైన అంగన్వాడి ఆయాల పోస్టుల భర్తీలో జరుగుతున్న పరిణామాలు కొడితే వీపు మీద కొట్టు కానీ పొట్ట మీద కొట్టు అనే సామెత పరిశీలన చేస్తున్న అధికారుల ప్రస్తుత ప్రస్తావన వేదికగా మారుతుందని స్థానిక ప్రజలు అవివర్ణిస్తున్నారు,
ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడం ఒక వంతుగా మారితే, మరో పరునామంగా నిరుద్యోగ అభ్యర్థులకు ఉపాధి కల్పించే పరిణామం గానే కాంగ్రెస్ ప్రభుత్వం పటిష్టమైన చర్యను ఏర్పరిచారు, పరిశీలన అవశేషాలను క్షుణ్ణంగా పరిశీలించారు ఏమో గాని నిర్దిష్ట స్పష్టంగానే కొత్తగూడెం జిల్లాలోని ములకలపల్లి మండలంలో ఓ గ్రామ పంచాయతీ హెడ్క్వార్టర్ నిర్ధారణ దిశ పక్కదారి పట్టిందన్న వాస్తవం స్పష్టమవుతుంది అని అనర్హులుగా నిర్ధారించిన అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,
లంచం అడిగితే నిరాకరించారు ఏమో తెలియదు కానీ ముందుగా నిర్ధారణ చేశారు,
తరువాత ఆన్లైన్ చేపించారు, తర్వాత వెరిఫికేషన్ చేశారు, ఉద్యోగం వచ్చినట్లే అని ఏకంగా ఇంటర్వ్యూకు హాజరవ్వాలని ప్రత్యేకంగా కూడా పిలిచారు, కానీ తర్వాత ఘోరంగా అవమానించి వెనుతిరిగి పంపించిన సంఘటనలు ఇంటర్వ్యూ జరిగే క్రమంలో వారి యొక్క వేణు తిరిగి వెళుతున్న చిత్రీకరణ లు స్పష్టమవుతున్నాయని మండల వాసులు తెలుపుతున్నారు, కొండంత ఆశతో బయలుదేరిన నిరుద్యోగ కుటుంబాలు అవమానాలు భరించలేక జరగరాని పరిణామాలు ఏమైనా జరిగితే వాటికి ఎవరు బాధ్యులని , అసలు అర్హత లేనప్పుడు ఇంటర్వ్యూ కొరకు ఎందుకు కాల్ లెటర్ పంపించి పిలిచావిరని కుటుంబ సభ్యులు సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, ఏజెన్సీ ప్రాంతమైన సాధారణ మారుమూల పల్లె ప్రాంతం , నన్నెవరూ ఏమీ చేయలేరు అన్న ధీమా అధికారుల వీధిలోపం వల్ల ప్రత్యక్షంగా స్పష్టమవుతుంది, అవమానించే బదులు సరైన సమాధానం చెప్పి ఉంటే మాలు ఆశలు చిగురించేవే కాదు కదా అని ముగ్గురు అభ్యర్థులు మనోవేదన వ్యక్తం చేస్తున్నారు,
మా చంటి పిల్లలను చూసి కూడా కాస్తయినా జాలి కలగలేదా ఇంతటి మోసపూరిత కుట్రలకు పాల్పడటం ఎందుకని కన్నీటితో దిక్కుతోచని స్థితిలో కృంగిపోతున్నారు,
సంబంధిత ఉన్న అధికారులు వివరణ
పిల్లలను ఎత్తుకొని ప్రధాన రహదారి వద్ద ఉంటే ఇటువైపు రమ్మని పిలిచాము కానీ రాలేదు,
ఫోన్ చేసాము స్పందించలేదు, అప్పటికే వారు బస్టాప్ కి వెళ్లి బస్సు ఎక్కి వెళ్ళిపోయారు, అటెండర్ కూడా వెంటనే వెళ్లి పిలిచినప్పటికీ రాలేదు, మమ్మల్ని ఏం చేయమంటారు, అసలు వాళ్ళు రావడానికి మాకు సంబంధం లేదు, వాళ్లని ఎవరు పిలిచారో వాళ్లనే ప్రశ్నించండి, అని చెప్పుకొస్తున్నారు,
అసలు అర్హులు ఎవరు, అనర్హులు ఎవరు
ఇటీవల జరిగిన అంగన్వాడీ ఆయాల పోస్టులకు, భారీ స్థాయికి అందరి గోల మీద జరుగుతుందని, సంబంధిత పరిశోధన అధికారులు, బంధుత్వాన్ని, బాషద్వేదాన్ని, పరిగణంలోకి తీసుకొని వారి సభ్యులనే నిర్ధారణ చేసే పరిణామాలు పుష్కలంగా కనిపిస్తున్నాయని పలువురు నిపుణులు చర్చించుకుంటున్నారు,
ఇదే కోణం కొనసాగితే, బానిసకత్వం కొత్తగూడెం జిల్లాకు రానుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,
ఇదంతా ఎవరు చేశారు, ఎందుకు చేశారు, అసలు కాల్ లెటర్ ఇచ్చింది ఎవరు, అనే పూర్తి పరిణామాలు మాత్రం అసంపూర్ణంగానే ఉన్నాయి,
ప్రస్తుతం సంతోషకరమైన బాధను అనుభవిస్తున్న అభాగ్యుల పరిస్థితి ఏమిటో తెలుసుకోవాలని పలువురు తాపత్రయ పడుతున్నారు,

# పేదరికాన్ని అధిగమించి డాక్టరేట్ పట్టా సాధించిన దూసకల్ ముద్దుబిడ్డ






## పట్టుదల, కృషితో ఉన్నత శిఖరాలకు చేరుకున్న డాక్టర్ సంగెం ప్రభాకర్

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్: అక్టోబర్ 1:**
దూసకల్ గ్రామం, ఫరూఖ్ నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా ఒక నిరుపేద కుటుంబానికి చెందిన సంగెం సుశీల మరియు బుచ్చయ్య ల కుమారుడు ఎన్నో ఆర్థిక ఇబ్బందులు, కష్టనష్టాలను ఎదుర్కొంటూనే తన లక్ష్యాన్ని వదలకుండా పట్టుదలతో విద్యను కొనసాగించిన సంగెం ప్రభాకర్ అరుదైన ఘనతను సాధించారు. తన కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ఉన్నత అత్యున్నత విద్యను అభ్యసించి డాక్టరేట్ పట్టా అందుకుని గ్రామానికి పేరుప్రతిష్టలు, తల్లిదండ్రులకు గౌరవాన్ని తీసుకొచ్చారు.
ప్రతిష్టాత్మక హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో 01-10-2026 గురువారం రోజున నిర్వహించిన 26వ స్నాతకోత్సవ వేడుకల్లో తెలంగాణ గౌరవ గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా గారి ఆధ్వర్యంలో డాక్టరేట్ పట్టా ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఇంచార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అనురాధ గారు, డీ ఆర్ డీ ఓ చైర్మన్ డా. సమీర్ వి. కామత్ గారి చేతుల మీదుగా డాక్టర్ సంగెం ప్రభాకర్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. చిన్ననాటి నుంచి పట్టుదలతో ఎన్నో పరిస్థితులను ఎదుర్కొంటూ, ఆర్థిక ఇబ్బందులు తన చదువుకు అడ్డంకిగా మారకుండా ముందుకు సాగిన ప్రభాకర్ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు. డాక్టరేట్ సాధించాలనే సంకల్పం, నిరంతర శ్రమ, గురువుల మార్గదర్శకత్వం, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఉంటే ఎలాంటి పరిస్థితులనైనా అధిగమించి ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని ఆయన తన విజయంతో నిరూపించారు. డాక్టరేట్ పట్టా అందుకున్న ఈ రోజు తన విద్యా ప్రస్థానంలో ఒక చిరస్మరణీయమైననా జీవితంలో ఈ రోజు ఎంతో ప్రత్యేకమైనది. డాక్టరేట్ పట్టా అందుకున్న ఈ ఆనంద క్షణంలో నా కళ్ల ముందు కనిపించేది కేవలం ఒక విజయమే కాదు... ఈ స్థాయికి నన్ను తీసుకువచ్చిన అనేక మంది మనుషుల ప్రేమ, త్యాగం, ప్రోత్సాహం, ఆశీర్వాదాలు మైలురాయిగా నిలిచిపోతుందని డాక్టర్ సంగెం ప్రభాకర్ తెలిపారు. ఈ స్థాయికి చేరుకోవడానికి తనకు అండగా నిలిచిన గురువులు, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, మిత్రులు, అందరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరి ప్రోత్సాహం, ఆశీర్వాదాలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. ఈ డాక్టరేట్ పట్టా తన ఒక్కరి విజయం మాత్రమే కాదని, తనపై నమ్మకం ఉంచిన కుటుంబ సభ్యులు, గురువులు, మిత్రులు మరియు తన స్వగ్రామ ప్రజలందరి విజయంగా భావిస్తున్నానని తెలిపారు.
నిరుపేద కుటుంబం నుంచి ప్రారంభమైన ప్రయాణం డాక్టరేట్ పట్టా వరకు సాగిన ఈ విజయ ప్రస్థానం దూసకల్ గ్రామ యువతకు, విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తోంది. పట్టుదల ఉంటే పేదరికం ప్రతిబంధకం కాదని, కష్టపడితే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని డాక్టర్ సంగెం ప్రభాకర్ నిరూపించారు.
ఈ సందర్భంగా దూసకల్ గ్రామ ప్రజలు, మిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు మరియు పలువురు అభినందనలు తెలియజేస్తూ,
కష్టం ఎంత పెద్దదైనా... లక్ష్యం ముందు అది చిన్నదే.

# కరాటే పోటీల్లో సత్తా చాటిన ఏటూరునాగారం విద్యార్థులు

## మూడు బంగారు పతకాలు.. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక




**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్: అక్టోబర్ 1:**
హనుమకొండలోని జేఎన్ఎస్ ఇండోర్ స్టేడియంలో గురువారం నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ కరాటే సెలెక్షన్స్‌లో ఏటూరునాగారం విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఏటూరునాగారం జడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థులు పతకాలు సాధించి సత్తా చాటారు.
ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన వసంత విశాల్ సాయి యాదవ్, గడ్డం వర్షశ్రీ, కుంట వర్షిత్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మూడు బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. ఈ విజయంతో వీరు ఖమ్మం వేదికగా జరగనున్న రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ కరాటే పోటీలకు ఎంపికయ్యారు.
గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చి జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించడంపై తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను కరాటే కోచ్ హుస్సేన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, ములుగు జిల్లా కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.డి. అబ్బు అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఇదే జోరును కొనసాగించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ప్రజాసేవే నా రాజకీయం.. భూక్య జంపన్న

## 32వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

## 17,300 మందికి వైద్య పరీక్షలు.. 4 వేల మందికి ఉచిత కంటి ఆపరేషన్లు

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్: అక్టోబర్ 1:**
ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతోనే రాజకీయాల్లో కొనసాగుతున్నానని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకుడు భూక్య జంపన్న అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో గురువారం ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన 32వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది.



ఈ సందర్భంగా జంపన్న మాట్లాడుతూ.. గత రెండున్నర సంవత్సరాలుగా ములుగు నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో 32 ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పటివరకు సుమారు 4 వేల మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించినట్లు, 17,300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించినట్లు చెప్పారు.



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఈ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు జంపన్న తెలిపారు. వైద్యం, విద్య, ఉపాధి, ఆపదలో ఆర్థిక సహాయం తదితర రంగాల్లో ఇప్పటివరకు సుమారు 20 వేల కుటుంబాలకు తన వంతు సహాయం అందించినట్లు పేర్కొన్నారు.
ప్రజలకు అండగా ఉంటా
"రాజకీయాల్లోకి వచ్చింది ప్రజలకు సేవ చేయడానికి. రాజకీయం అంటేనే ప్రజాసేవ. గెలిస్తే అసెంబ్లీలో కూర్చోవడం, ఓడిపోతే ఇంట్లో కూర్చోవడం నా విధానం కాదు. ప్రజలకు అవసరమైన ప్రతి సమయంలో నా శక్తి మేరకు అండగా నిలవడమే నా రాజకీయ విధానం. ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తాను" అని భూక్య జంపన్న పేర్కొన్నారు.
జంపన్న పెద్ద కొడుకులా అండగా నిలిచారు
ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా లబ్ధి పొందిన పేదలు, వృద్ధులు మాట్లాడుతూ.. జంపన్న నిర్వహిస్తున్న వైద్య శిబిరాల ద్వారా తమకు కంటిచూపు మెరుగుపడిందని తెలిపారు. హైదరాబాద్‌కు తీసుకెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించడంతో పాటు, ఆపరేషన్ అనంతరం కూడా ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటూ తమకు అండగా నిలిచారని పేర్కొన్నారు.
"జంపన్న గారు మా కుటుంబంలో పెద్ద కొడుకులా అండగా నిలిచారు. ఆయన సేవలకు జీవితాంతం కృతజ్ఞులమై ఉంటాం" అని లబ్ధిదారులు తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని భూక్య జంపన్న అన్నారు

# హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు డా. జాడి రామరాజు

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్: అక్టోబర్ 1:**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు డా. జాడి రామరాజు డిమాండ్ చేశారు. గురువారం ఏటూరునాగారం మండల కేంద్రంలో విడుదల చేసిన ప్రకటనలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు.



కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, నిరుద్యోగ యువతకు నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి సహా పలు హామీలను ప్రకటించిందని రామరాజు పేర్కొన్నారు. ఎన్నికల హామీల అమలుపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన వివరాలు వెల్లడించాలని ఆయన కోరారు. మహిళలకు రూ.2,500 ఆర్థిక సహాయం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం వంటి హామీల అమలుపై ప్రజల్లో ఉన్న ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం ఇవ్వాలని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించి, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డా. జాడి రామరాజు డిమాండ్ చేశారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
శుక్రవారం అక్టోబర్ 02, 2026
www.trinetnews.com



# ఆసియా క్రీడలు..

## శ్రీలంకపై ఘన విజయం:

## పాక్‌తో 'ఫైనల్' పోరుకు భారత్

ఆసియా క్రీడల్లో భారత పురుషుల క్రికెట్ జట్టు స్వర్ణం దిశగా అడుగులు వేసింది. సెమీస్‌లో శ్రీలంకను అలవోకగా చిత్తు చేసి ఫైనల్‌కు చేరుకుంది. దీంతో శనివారం పాకిస్థాన్‌తో గోల్డ్ మెడల్ కోసం పోటీపడనుంది. ఒకవేళ ఈ మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయినా టీమ్ఇండియాదే బంగారు పతకం. ఇక కాంస్యం కోసం శ్రీలంక - బంగ్లాదేశ్ జట్ల మధ్య ఆ రోజే మ్యాచ్ జరగనుంది. శ్రీలంకతో జరిగిన సెమీస్‌లో టీమ్ఇండియా 124 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన టీమ్ఇండియా 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 169 పరుగులు చేసింది. ఇషాన్ కిషన్ (80లి) అద్భుతంగా ఆడాడు. అనంతరం లక్ష్య ఛేదనలో శ్రీలంక ఏ దశలోనూ పోటీలో నిలవలేదు. పిచ్ నుంచి బౌలర్లకు సహకారం లభించడంతో శ్రీలంక బ్యాటింగ్ లైనప్ కుప్పకూలింది. దీంతో 9.5 ఓవర్లలో 45 పరుగులకే ఆ జట్టు ఆలౌటైంది.

జస్‌ప్రీత్ బుమ్రా తొలి ఓవర్‌లోనే రెండు వికెట్లు తీసి లంక పతనానికి నాంది పలికాడు. తొలి ముగ్గురు బ్యాటర్లు డకౌట్ అయ్యారు. ఆ జట్టులో నువానిదు ఫెర్నాండో (15) టాప్ స్కోరర్. ఆ తర్వాత భారత బౌలర్లు ఇచ్చిన 11 ఎక్స్‌ట్రాలే అత్యధికం కావడం గమనార్హం. ముగ్గురు బ్యాటర్లు రనౌట్ రూపంలో పెవిలియన్‌కు చేరారు. తొమ్మిది మంది బ్యాటర్లు కనీసం రెండంకెల స్కోరు కూడా చేయలేకపోయారు. భారత బౌలర్లలో బుమ్రా 2, అక్షర్ 2, అభిషేక్ శర్మ 2, సుందర్ ఒక వికెట్ తీశారు.

### మొదట్లో వైభవ్.. ఆఖరి వరకూ ఇషాన్

టాస్ గెలిచిన శ్రీలంక బౌలింగ్ ఎంచుకుని భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. పిచ్‌పై బంతి టర్న్ ఎక్కువగా ఉండటంతో శ్రీలంక తొలి నుంచీ స్పిన్నర్లతో బౌలింగ్ చేయించింది. అభిషేక్ శర్మ (7), సంజు శాంసన్ (7) త్వరగానే పెవిలియన్‌కు చేరారు. అయితే, వైభవ్ సూర్యవంశీ (38: 21 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లు) దూకుడుగా ఆడి భారత్‌ను వెనుకడుగు వేయనీయకుండా చేశాడు. శ్రేయస్(13)తో కలిసి ఇన్నింగ్స్‌ను నడిపించేందుకు చూశాడు. కానీ, స్వల్ప వ్యవధిలో వారిద్దరూ పెవిలియన్‌కు చేరారు. అలాగే అక్షర్ పటేల్ (8), తిలక్ వర్మ (2), దూబే (3) పెద్దగా ప్రభావం చూపించలేదు. ఓ వైపు వికెట్లు పడుతున్నా.. మరో ఎండ్‌లో ఇషాన్ కిషన్ పట్టువదల్లేదు. చెత్త బంతులను శిక్షిస్తూ స్కోరు బోర్డును ముందుకు నడిపించాడు. దీంతో భారత్ మెరుగైన స్కోరును (169/7) సాధించగలిగింది. శ్రీలంక బౌలర్లలో తరిందు 2, సహన్ 2.. వనుజ, లసిత్, నువానిదు తలో వికెట్ తీశారు.

అంతకుముందు మరో సెమీస్‌లో బంగ్లాదేశ్‌పై విజయం సాధించిన పాకిస్థాన్ (ఞూఖ జం దీూచీ) ఫైనల్‌కు చేరుకుంది. వర్షం కారణంగా మ్యాచ్‌ను 13 ఓవర్లకు కుదించారు. తొలుత బంగ్లా 13 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 111 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో పాక్ 11.3 ఓవర్లలో నాలుగు వికెట్లను కోల్పోయి 112 పరుగులు చేసి విజయం సాధించింది.







# ఆసియా క్రీడలు..

## పాక్‌ను చిత్తు చేసి ఫైనల్‌కు భారత హాకీ జట్టు

ఆసియా క్రీడల్లో భారత హాకీ జట్లు ఫైనల్‌కు చేరుకున్నాయి. మహిళల విభాగంలో నిన్న దక్షిణ కొరియాపై గెలిచి భారత్ స్వర్ణ పోరుకు సిద్ధమైంది. తాజాగా చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై అప్రతిహత విజయంతో భారత పురుషుల జట్టు కూడా ఫైనల్‌లో అడుగు పెట్టింది. హోరాహోరీగా సాగిన సెమీస్‌లో భారత్ 4-3 తేడాతో పాక్‌ను చిత్తు చేసింది.

తొలి అర్ధ భాగంలో భారత్ 3-1తో ఆధిపత్యం ప్రదర్శించింది. అయితే, సెకండ్ హాఫ్‌లో పాకిస్థాన్ బలంగా పుంజుకొని స్కోర్లను సమం చేసింది. ఆఖరి నిమిషంలో అభిషేక్ అద్భుతమైన గోల్‌తో భారత్‌ను 'గోల్డ్ మెడల్' పోరులో అడుగు పెట్టేలా చేశాడు. ఈ మ్యాచ్‌లో భారత (ఞఖుఎ ×అఎఖు) క్రీడాకారులు హర్మన్‌ప్రీత్ సింగ్ రెండు గోల్స్.. సుఖ్‌జీత్ సింగ్, అభిషేక్ చెరో గోల్ చేశారు. గత పదేళ్ల వ్యవధిలో పాక్‌పై భారత్ ఇప్పటివరకు వరుసగా 21 మ్యాచ్‌ల్లో గెలవడం విశేషం.

ఇదిలా ఉండగా.. ఇప్పటి వరకు ఆసియా గేమ్స్ ఒకే ఎడిషన్‌లో పురుషుల, మహిళల హాకీ జట్లు బంగారు పతకాలను నెగ్గలేదు. ఈసారి ఆ అవకాశం మన ఆటగాళ్లకు వచ్చింది. అలాగే గోల్డ్ గెలిస్తే.. రాబోయే లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌లో నేరుగా అర్హత సాధించే అవకాశం లభిస్తుంది. మలేసియా/కొరియా మ్యాచ్ విజేతతో శనివారం భారత పురుషుల జట్టు ఫైనల్‌లో తలపడనుంది. ఇక మహిళా టీమ్ శుక్రవారం చైనాతో స్వర్ణం కోసం పోటీపడనుంది.

ఆర్చరీలో భారత్‌కు కాంస్య పతకం దక్కింది. కాంపౌండ్ మెన్స్ వ్యక్తిగత విభాగంలో గణేశ్ మణిరత్నం 149 - 144 తేడాతో వియత్నాంకు చెందిన కాంగోపై విజయం సాధించాడు. దీంతో ఆర్చరీ విభాగంలో భారత్ మూడు స్వర్ణాలు, ఒక కాంస్యంతో తన క్యాంపెయిన్‌ను ముగించింది. సెయిలింగ్ మెన్స్ స్కిఫ్ విభాగంలో భారత ద్వయం మను ఫ్రాన్సిస్ - ప్రిన్స్ కురిసింకల్ నోబుల్ రెండోస్థానం సాధించి రజతం దక్కించుకున్నారు. ఈ పోటీల్లో చైనా స్వర్ణం నెగ్గగా.. హాంకాంగ్ కాంస్య పతకం అందుకొంది. మరోవైపు క్రికెట్‌లో శ్రేయస్ నాయకత్వంలోని టీమ్ఇండియా ఇప్పటికే ఫైనల్‌కు చేరుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం భారత్ 62 పతకాలతో ఎనిమిదో స్థానంలో ఉంది. ఇందులో 10 స్వర్ణాలు, 21 రజతాలు, 31 కాంస్యాలు ఉన్నాయి.

# ఒకే చోట 'డబుల్' ధమాకా వీరులు..

## గిల్ - రోహిత్ స్పెషల్ చిట్‌చాట్

వెస్టిండీస్‌తో రెండో వన్డే మ్యాచ్‌లో కెప్టెన్ శుభమన్ గిల్ రికార్డు డబుల్ సెంచరీ.. అతడితోపాటు హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ సెంచరీ సాధించి చరిత్రలో నిలిచిపోయే విజయాన్ని భారత్‌కు అందించారు. వీరిద్దరూ కలిసి మాట్లాడిన వీడియోను బీసీసీఐ షేర్ చేసింది. గిల్ ఇన్నింగ్స్‌పై రోహిత్ ప్రశంసల వర్షం కురిపించారు. రోహిత్ భాయ్ సెలబ్రేషన్స్ బాగున్నాయంటూ గిల్ కూడా కితాబిచ్చాడు.

రోహిత్: క్రికెట్ కెరీర్‌లో శుభ్‌మన్ గిల్‌కు ఈ క్షణాలు అద్భుతమైన జ్ఞాపకాలుగా మిగిలిపోతాయి. అతడు ఎంత బాగా ఆడాడో మనమంతా చూశాం. పూర్తి నియంత్రణతో ఎలాంటి టెన్షన్ పడకుండా తొలి బంతి నుంచి చివరి వరకూ మంచి ప్రదర్శన ఇచ్చాడు. తొలుత 50 ఓవర్లపాటు ఫీల్డింగ్ చేయడమే కాకుండా.. ఆ తర్వాత భారత ఇన్నింగ్స్ చివరి వరకూ క్రీజ్‌లో ఉండటం మాములు విషయం కాదు. ఇదంతా ఏకాగ్రతతో కూడిన అతడి నిబద్ధతకు నిదర్శనం. తనపై నమ్మకం ఎక్కువ. డబుల్ సెంచరీలు అనేవి కెరీర్‌లో ఎక్కువ సార్లు రావు. ఆ ఇన్నింగ్స్‌ను ఆస్వాదించాలి.

గిల్: ఓ వైపు ఓపెనర్‌గా రోహిత్ భాయ్ ఉండటం వల్ల నా పని తేలికైంది. ఈ పిచ్ మీద తొలి పవర్ ప్లేలోనే వికెట్ నష్టపోకుండా కనీసం 80 పరుగులు చేయాలనుకున్నాం. అలాగే చేశాం. పవర్ ప్లే తర్వాత కూడా రోహిత్ దూకుడు ప్రదర్శించాడు. నేను కూడా జోరందుకున్నా. నాకిష్టమైన జోన్‌లో బంతి పడితే బౌండరీ పంపించడంపైనే దృష్టిపెట్టా. రోహిత్: మేం ఎప్పుడు బరిలోకి దిగినా మా లక్ష్యం ఒకటే. ఒక్కో మ్యాచ్‌ను గెలవాలి. ఒక్కో సిరీస్ నెగ్గుతూ వెళ్లాలి. ఇక్కడ పిచ్ నుంచి పెద్దగా సవాల్ ఎదురుకాలేదు. కానీ, వాతావరణం మాత్రం ఇబ్బందిపెట్టింది. ఈ మ్యాచ్‌తో నాకు మరింత ఆత్మవిశ్వాసం పెరిగింది. గిల్: మేం ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు ఉక్కపోత చాలా ఇబ్బంది పెట్టింది. 13 ఓవర్లకే చాలా అలసిపోయాం. మ్యాచ్‌లో సగం ఓవర్లు ముగిశాయేమో అనుకున్నా. ఇక్కడి వాతావరణం వల్లే అలా అనిపించింది. రోహిత్: ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో సెంచరీ సాధించడం సంతోషంగా అనిపిస్తోంది. భారీ లక్ష్యం ఉన్నప్పుడు జట్టు కోసం పోరాటం చేసేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటా. ఇక గిల్ (రాష్ట్రబఎఘుఅ +అశ్రీశ్రీ)

# ఇది క్రికెట్ కాదు.. ఓన్లీ బ్యాటింగ్:

## ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ అసంతృప్తి





వెస్టిండీస్‌పై 400ం టార్గెట్‌ను ఛేదించిన భారత్ జట్టుపై సర్వత్రా ప్రశంసల వర్షం కురుస్తోంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ద్విశతకం, రోహిత్ శర్మ సెంచరీతో మన జట్టు అలవోకగా విజయం సాధించింది. అయితే, ఈ మ్యాచ్‌కు వినియోగించిన పిచ్‌పై టీమ్ఇండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. "ఈ మ్యాచ్ ఫలితం చూశాక.. బ్యాట్‌కు బంతికి మధ్య మరింత పోటీ ఉండాలని నాకు అనిపిస్తోంది. మనం క్రికెట్ గురించి మాట్లాడుతున్నాం. కానీ, ఇది అసలైన క్రికెట్ మ్యాచ్ కాదు. కేవలం బ్యాటింగ్ మాత్రమే. ప్రత్యర్థి జట్టు 400ం పరుగులు చేయడం, ఆ తర్వాత మనం ఆ లక్ష్యాన్ని ఛేదించడం.. రికార్డుల పరంగా, ప్రేక్షకులకు, బ్రాడ్‌కాస్టర్లకు అద్భుతంగా అనిపించవచ్చు. కానీ ఒక నిజమైన క్రికెట్ అభిమానిగా, కోచ్‌గా మాత్రం నాకు అసంతృప్తిగానే ఉంది. బౌలర్లకూ అవకాశం ఉండాలని నేను చెబుతా. ఇదే పిచ్‌పై ఓ కుర్రాడు బౌలింగ్ చేస్తే అతడి మానసిక పరిస్థితి ఎలా ఉంటుందో కూడా అర్థం చేసుకోవాలి" అని గంభీర్ తెలిపాడు.

బౌలర్ల పట్ల దయ చూపాలి..

"కేవలం బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే పిచ్‌ను తయారు చేయడం సరికాదు. బౌలర్లపైనా కాస్త దయ చూపాలి. అయితే, ఇలాంటి పిచ్‌లపై బౌలింగ్ చేసినప్పుడు వారి గణాంకాల గురించి ఆందోళన పడనక్కర్లేదు. అకిబ్ నబీ తొలి మ్యాచ్ ఆడాడు. అతడికి మాత్రమే కాదు.. మిగతా బౌలర్లకూ ఈ మ్యాచ్‌లో కలిసిరాలేదు. వచ్చే మ్యాచ్‌లోనూ అకిబ్‌కు ఛాన్స్ ఇస్తాం. అందులో ఎలాంటి సందేహం లేదు. సిరీస్‌ల్లో గెలుపోటముల గురించి మేం ఒత్తిడికి గురవ్వట్లేదు. వరల్డ్ కప్‌లోనే బాగా ఒత్తిడి ఉంటుందని మాకు తెలుసు. నాలుగేళ్లకొకసారి వస్తుంది కాబట్టే అక్కడ అంత టెన్షన్. అంతేకానీ, క్రికెట్‌లో మరేది మారదు. గుర్నూర్ బ్రార్‌ను ఉదాహరణగా తీసుకుంటే.. అతడు తొలి పది ఓవర్లలో బౌలింగ్ వేశాడు. ఆ తర్వాత డెత్‌లోనూ సంధించాడు. అతడు చాలా కఠినమైన పరిస్థితుల్లో బౌలింగ్ చేశాడని గుర్తు పెట్టుకోవాలి" అని గంభీర్ వెల్లడించాడు.

వన్డే ప్రపంచ కప్‌పై..

"వన్డే ప్రపంచ కప్ టోర్నీకి ఏడాది మాత్రమే సమయం ఉంది. అందులో మూడు నెలలు ఐపీఎల్ వెళ్లిపోతుంది. మరో మూడు నెలలు భారత్ - ఆస్ట్రేలియా సిరీస్ జరుగుతుంది. మహా అయితే మేం 20 వన్డేలను మాత్రమే ఆడతాం. అందులోనే మా బ్యాటర్లు, బౌలర్లను పరీక్షించాలి. మా ముందున్న ఆప్షన్లతోనే సన్నద్ధమవుతాం. ఐపీఎల్ తర్వాతనే మా మెయిన్ ప్రాబబుల్స్‌తో ఎక్కువగా ఆడిస్తాం. అప్పటి వరకూ భిన్నమైన కాంబినేషన్లను ప్రయత్నిస్తూనే ఉంటాం. ఈసారి అకిబ్‌కు అవకాశం వచ్చింది. ఆ తర్వాత మరొకరికి రావచ్చు" అని గంభీర్ తెలిపాడు.

# నాలుగోరోజూ నష్టాలే...

## సెన్సెక్స్ 570 పాయింట్లు పతనం



స్టాక్ మార్కెట్లు వరుసగా 4వ రోజూ నష్టాల్లో.
సెన్సెక్స్ 570 పాయింట్లు పతనం.
నిఫ్టీ 198 పాయింట్లు నష్టం.
ఇంట్రాడేలో సెన్సెక్స్ 1,200 పాయింట్లు పడిపోయింది.
చివర్లో 600 పాయింట్లు రికవరీ.
ఎఫ్ఐఐలు భారీగా షేర్ల విక్రయాలు.
ఈ వారంలో రూ.26 వేల కోట్ల పెట్టుబడులు వెనక్కి.
అమెరికా బాండ్ రాబడులు లిలి5.33%లిలికి పెరుగుదల.
బ్రెంట్ క్రూడ్ ధర వి100 వద్ద.
రూపాయి 96.31కి క్షీణించింది.

ముంబయి: ఎఫ్ఐఐల విక్రయాలు, అమెరికాలో బాండ్ రాబడులు పెరగడం వంటివి మన మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం చూపాయి. చమురు ధరల పెరుగుదల కూడా సూచీలపై ఒత్తిడి పెంచింది. ఈ క్రమంలోనే సెన్సెక్స్ ఒక దశలో 1200 పాయింట్ల మేర పతనమైంది. ఆఖర్లో దాదాపు 600 పాయింట్లు రికవరీ అవ్వడం కొంతవరకు కలిసొచ్చింది. నిఫ్టీ 200 పాయింట్లు కోల్పోయి 22,400 మార్కుకు కాస్త ఎగువన ముగిసింది.

సెన్సెక్స్ ఉదయం 72,192.89 (క్రితం ముగింపు 72,480.29) పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. ఉదయం కాసేపు ఓ మోస్తరు శ్రేణిలో కదలాడిన సూచీ.. మధ్యాహ్నం తర్వాత ఒక్కసారిగా భారీ నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 71,292.88 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. ఆ తర్వాత కనిష్ఠాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో కొంత కోలుకుంది. చివరకు 570.59 పాయింట్ల నష్టంతో 71,909.70 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 198.50 పాయింట్లు తగ్గి 22,421.95 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ దాదాపు 37 పైసలు క్షీణించి 96.31గా ఉంది.

**శనివారం బ్యాంకులకు సెలవు పేరిట గెజిట్.. నిజమెంత?**

సెన్సెక్స్ 30 సూచీలో మారుతీ సుజుకీ, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా స్టీల్, అదానీ పోర్ట్స్, ఐటీసీ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 100 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4,162 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.




**కారణాలు ఇవీ..**

దేశీయ ఈక్విటీ మార్కెట్‌ల నుంచి విదేశీ మదుపర్లు తరలిపోవడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. బుధవారం ఒక్కరోజే 10,148 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను ఎఫ్ఐఐలు విక్రయించారు. మంగళవారం కూడా సుమారు మరో రూ.10 వేల కోట్ల విలువైన షేర్లను అమ్మేశారు. ఈ వారంలోనే దాదాపు రూ.26వేల కోట్ల పెట్టుబడులు తరలిపోయాయి.

అమెరికా బాండ్ రాబడులు పెరగడం కూడా మన మార్కెట్‌పై ప్రభావం చూపింది. అమెరికాలో 10 ఏళ్ల ట్రెజరీ బాండ్లపై రాబడులు 5.33 శాతానికి చేరాయి. 2007 తర్వాత ఈ స్థాయికి చేరడం ఇదే తొలిసారి. 30 ఏళ్ల ట్రెజరీ బాండ్లు సైతం (5.65%) 2002 తర్వాత గరిష్ఠ స్థాయికి చేరాయి.

ఇరాన్‌పై మరోసారి దాడి చేస్తామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచన ప్రాయంగా పేర్కొన్నారు. తన ముందు కేవలం రెండు ఆప్షన్లు మాత్రమే మిగిలి ఉన్నాయని, ఒకటి ఒప్పందం, రెండోది ఇరాన్‌ను పూర్తిగా నాశనం చేయడం అని స్థానిక విలేకరులతో పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు మరోసారి ఆందోళనలు రేకెత్తించాయి. పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు పెరగొచ్చన్న అంచనాలతో క్రూడాయిల్ ధరలకు రెక్కలు రావడం మన మార్కెట్‌కు ప్రతికూలంగా మారింది.

# ‘పశ్చిమాసియా’

## ఎగుమతులకు బీమా కవరేజీ గడువు పెంపు



దిల్లీ: మనదేశం నుంచి పశ్చిమాసియా దేశాలకు ఎగుమతి చేసే సరకులకు చెల్లింపు వైఫల్యం ఎదురైన పక్షంలో వచ్చే బీమా కవరేజీని 2027 మార్చి 31 వరకు కొనసాగిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఎక్స్‌పోర్ట్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ (ఈసీజీసీ) నుంచి ఎగుమతిదార్లు తీసుకుంటున్న క్రెడిట్ రిస్క్ బీమాకు కవరేజీ 2026 సెప్టెంబరు 30 వరకు అందుబాటులో ఉంది. ‘ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ మిషన్(ఈపీఎమ్) రిలీఫ్‌లోని కాంపోనెంట్ 2 కింద ఈ అర్హత గడువును 2027 మార్చి 31 వరకు పొడిగిస్తున్నాం. భారత ఎగుమతిదార్లకు మద్దతు ఇచ్చేందుకు, పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో తలెత్తిన లాజిస్టిక్స్ సవాళ్లను తట్టుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్న’ట్లు డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్ (డీజీఎఫ్‌టీ) నోటిఫికేషన్ వివరించింది. రిలీఫ్ (రీసైలెన్స్ అండ్‌లాజిస్టిక్స్ ఇంటర్‌వెన్షన్ ఫర్ ఎక్స్‌పోర్ట్ ఫెసిలిటేషన్) కింద ఈసీజీసీ కవర్ తీసుకునే ఎగుమతిదార్లకు 95% వరకు క్రెడిట్ రిస్క్ కవరేజీకి అర్హత ఉంటుంది. సాధారణంగా ఈసీజీసీ కవరేజీ 85-90% వరకే ఉంటుంది. మెరుగైన కవరేజీకయ్యే ఫీజును కూడా ప్రభుత్వమే చెల్లిస్తుంది. పశ్చిమాసియాకు వెళ్లే సరకులతో పాటు, ఆ మార్గం ద్వారా వెళ్లే ఇతర దేశాల సరకులకూ బీమా కవరేజీ వర్తిస్తుంది.

# సెప్టెంబర్‌లో

## 2 లక్షల కోట్లకు పైగా జీఎస్టీ వసూళ్లు



ఇంటర్నెట్ డెస్క్: దేశంలో వస్తు, సేవల పన్ను వసూళ్ల వివరాలను కేంద్ర ఆర్థిక శాఖ గురువారం విడుదల చేసింది. సెప్టెంబర్ నెలలో రూ.2.03 లక్షల కోట్లకు పైగా జీఎస్టీ వసూలైనట్లు తెలిపింది. గతేడాది ఇదే నెలతో పోలిస్తే 14.7 శాతం వృద్ధి నమోదైంది. దేశీయ లావాదేవీల నుంచి పన్ను వసూళ్లు 10.1 శాతం పెరిగి రూ.1.38 లక్షల కోట్లకు చేరాయి. దిగుమతుల నుంచి స్థూల ఆదాయం 26 శాతం పెరిగి రూ.65,525 కోట్లుగా ఉంది.

ఏడాది ప్రాతిపదికన.. జీఎస్టీ రీఫండ్‌ల విలువ 3 శాతం తగ్గి రూ.27,001 కోట్లకు చేరుకుంది. రీఫండ్‌ల అనంతరం నికర జీఎస్టీ వసూళ్లు 18.1 శాతం పెరిగి రూ.1.76 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగం (ఏప్రిల్- సెప్టెంబర్) జీఎస్టీ వసూళ్లు 11.6 శాతం పెరిగి రూ.12.46 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. నికరంగా 10.4 శాతం పెరిగి రూ.10.66 లక్షల కోట్లుగా ఉన్నాయి.

**జీఎస్టీ వసూళ్లలో తెలంగాణ ముందంజ..**

జీఎస్టీ వసూళ్లలో తెలంగాణ దూసుకుపోతోంది. జాతీయ సగటు వృద్ధి రేటును వెనక్కి నెట్టి తెలంగాణలో అత్యధికంగా జీఎస్టీ వసూలైంది. సెప్టెంబర్‌లో 18 శాతం వృద్ధితో రూ.5,327 కోట్ల జీఎస్టీ రెవెన్యూ నమోదైంది. ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య సర్దుబాటు అనంతరం రూ.22,231కోట్లు ఎస్‌జీఎస్‌టీ రూపంలో వసూలయ్యాయి. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో జీఎస్‌టీ వసూళ్లు స్థిరంగా కొనసాగుతున్నాయి. సెప్టెంబర్ నెలలో 6 శాతం వృద్ధితో రూ.3,599 కోట్ల వసూళ్లను సాధించింది. ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య సెటిల్‌మెంట్ అనంతరం 18 శాతం వృద్ధితో రూ.19,598 కోట్ల వసూళ్లను సాధించింది.




# 96% భారత సంస్థలపై సైబర్ దాడులు

## టెక్నాలజీ కంటే అంతర్గత లోపాలే అవరోధం: సిస్కో నివేదిక

దిల్లీ: మనదేశం లోని వ్యాపార సంస్థలు తీవ్రమైన సైబర్ ముప్పు ఎదుర్కొంటున్నాయని అంతర్జాతీయ టెక్నాలజీ దిగ్గజం సిస్కో తాజా నివేదికలో పేర్కొంది. సిస్కో విడుదల చేసిన ‘రిలెంట్‌లెస్ డిఫెన్స్ రిపోర్ట్’ ప్రకారం.. గత ఏడాది కాలంలో దేశంలోని 96% సంస్థలు వ్యాపార కార్యకలాపాలకు విఘాతం కలిగించే సైబర్ దాడులకు గురయ్యాయని తెలిపింది. 30 మార్కెట్లలోని 8000 మంది నిపుణుల (భారత్ నుంచి 1000 మంది) అభిప్రాయాల ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. నివేదికలోని పలు అంశాలు ఇలా..

సైబర్ బెదిరింపులను అడ్డుకోవడం, రక్షణ కల్పించడంలో భారత సగటు స్కోరు 100కి 66గా నమోదైంది. అంతర్జాతీయ సగటు 64 కంటే ఇది స్వల్పంగా ఎక్కువ. అయినప్పటికీ బెస్ట్-పెర్ఫార్మింగ్ విభాగంలో భారత్ నుంచి 8% సంస్థలే చోటు దక్కించుకున్నాయి. అంతర్జాతీయంగా కూడా ఇది 8 శాతంగానే ఉంది.

సాంకేతిక సమస్యల కంటే సంస్థల అంతర్గత సమన్వయ లోపాలు, బ్యూరోక్రాటిక్ అనుమతుల జాప్యం, అసంపూర్ణమైన డేటా వ్యవస్థలే సైబర్ భద్రతను బలహీనపరుస్తున్నాయి. దేశంలో కేవలం 40% కంపెనీల్లోనే భద్రత, నెట్‌వర్కింగ్, ఐటీ విభాగాలు కలిసికట్టుగా, ఉమ్మడి టూల్స్‌తో పనిచేస్తున్నాయి.




సైబర్ భద్రతా బృందాలు పర్యవేక్షించే సాంకేతిక ప్రమాణాలు, కంపెనీ ఎగ్జిక్యూటివ్‌లకు అర్థం కావడానికి చాలా సంక్లిష్టంగా ఉన్నాయని 49% మంది నిపుణులు తెలిపారు. సైబర్ భద్రతా డేటాను వ్యాపార నిర్ణయాలుగా మార్చడంలో 34% మంది ఇబ్బంది పడుతుండగా, సెక్యూరిటీ పనితీరును అంచనా వేయడానికి సరైన నియమావళి లేదని 26% సంస్థలు పేర్కొన్నాయి.

సైబర్ దాడులను తిప్పికొట్టడం కంటే.. వివిధ వ్యవస్థల నుంచి డేటాను సేకరించి విశ్లేషించడానికే ఎక్కువ సమయం వృథా అవుతోందని 44% సంస్థలు తెలిపాయి. విభజించిన డేటా అందుబాటులో లేకపోవడం వల్ల కీలక సమాచారాన్ని కోల్పోతున్నామని 43% మంది వెల్లడించారు.

సైబర్ దాడులను గుర్తించడం, తిప్పికొట్టే సామర్థ్యం కృత్రిమ మేధ (ఏఐ) వల్ల కనీసం 25% పెరిగిందని.. 10 మందిలో తొమ్మిది మందికి పైగా సెక్యూరిటీ నిపుణులు అంగీకరించారు. దాదాపు మూడింట ఒక వంతు మంది ఏఐ వల్ల నిర్వహణ భారం తగ్గిందన్నారు.

ఏఐతో ప్రయోజనాలు ఉన్నప్పటికీ.. వ్యవస్థల భద్రత, డేటా బయటకు వెళ్లడం, థర్డ్-పార్టీ రిస్క్ వంటి భయాలతో, దేశంలో 40% సంస్థలే భద్రతా కార్యకలాపాల్లో ఏఐ ఏజెంట్లను వినియోగిస్తున్నాయి.

# ఆదర్శ కుటుంబం.. అలాంటి అనుమానాలేవీ వద్దు: నాగవంశీ



ఆదర్శ కుటుంబం – హౌస్ నెం.47'.. అంటూ కుటుంబ కథాచిత్రంతో ప్రేక్షకులను పలకరించనున్నారు అగ్రకథానాయకుడు వెంకటేశ్. త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందిన ఈ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్ అక్టోబరు 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా అనుకున్న సమయానికి వస్తుందా అనే సందేహాలు వ్యక్తమవుతోన్న వేళ.. నిర్మాత నాగవంశీ స్పందించారు. విడుదల తేదీ విషయంలో ఎలాంటి అనుమానాలు వద్దన్నారు. ప్రణాళిక ప్రకారమే రిలీజ్ అవుతుందని స్పష్టం చేశారు."మా బ్యానర్ మీద మీకు అనుమానం ఉండొచ్చు.. కానీ, ఈసారి ఎలాంటి డౌట్ వద్దు. ఆదర్శ కుటుంబం విడుదల తేదీ అక్టోబర్ 9లో ఎలాంటి మార్పు ఉండదు . 6వ తేదీ ట్రైలర్ లాంచ్ ఉంటుంది. మరుసటి రోజు నుంచే రెండు తెలుగు రాష్ట్రాల్లో టికెట్స్ బుకింగ్స్ ఓపెన్ అవుతాయి. ఈ దసరాను మా సినిమాతో ప్రారంభించండి" అని నాగవంశీ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ప్రీమియర్స్ ఉండవని వెల్లడించారు. వెంకటేశ్‌కు జోడీగా శ్రీనిధిశెట్టి నటించిన ఈ సినిమాలో నారా రోహిత్ కీలకపాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే ఈ చిత్రంలో 'నారాయణమ్మ' పాటను విడుదల చేయగా అది సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది.

# ఓటీటీలో 'మహేంద్రగిరి వారాహి'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే?




సుమంత్ కథానాయకుడిగా సంతోశ్ జాగర్లపూడి తెరకెక్కించిన సోషియో ఫాంటసీ చిత్రం 'మహేంద్రగిరి వారాహి'. గత నెలలో థియేటర్‌లో విడుదలైన ఈ మూవీ ప్రేక్షకులకు చక్కటి థ్రిల్ పంచింది. సుమంత్ నటన, విరామ ఘట్టాలు, క్లైమాక్స్ సినిమాలో హైలైట్‌గా నిలిచాయి. ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీ ప్రేక్షకులకు అలరించడానికి సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ వేదికగా అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా అక్టోబరు 2వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతో పాటు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లోనూ ఈ మూవీ అందుబాటులోకి రానుంది. ఈ చిత్రంలో ఐశ్వర్య రాజేశ్, మాళవికా నాయర్ కీలక పాత్రలు పోషించగా, సిద్ధూ జొన్నలగడ్డ అతిథిగా మెరిశారు.

**ఇంతకీ కథేంటంటే..**

సిద్ధార్థ్ (సుమంత్) ఓ యూట్యూబర్. పూజల నిమిత్తం తన సోదరుడితో కలిసి విజయనగరం సమీపంలోని మహేంద్రగిరిలోని వారాహి ఆలయానికి వెళ్తాడు. అనుకోకుండా తన సోదరుడు రాజీవ్ (కమల్ కామరాజు)తో పాటు ఆ మహేంద్రగిరి రాజ వంశీకుడు నాగేంద్రవర్మ (వంశీ చాగంటి) కన్నుమూస్తారు. సరిగ్గా అప్పుడే సిద్ధార్థ్‌కి మహేంద్రగిరి రాజ వంశానికి సంబంధించి ఓ ఆసక్తికర విషయం తెలుస్తుంది. గత 150ఏళ్లుగా ఆ కుటుంబంలో పుట్టిన ప్రతి మగబిడ్డ సరిగ్గా వాళ్ల 33వ పుట్టినరోజునే ప్రమాదవశాత్తూ కన్నుమూస్తుంటారు. అది ఆ కుటుంబానికి వారాహి అమ్మవారిచ్చిన శాపమని ఊరి వాళ్లంతా నమ్ముతుంటారు. దీంతో ఆ చావుల వెనకున్న రహస్యాన్ని ఛేదించేందుకు సిద్ధార్థ్ రంగంలోకి దిగుతాడు. మరి ఆ తర్వాత ఏం జరిగింది? నిజంగా రాజ వంశాన్ని అమ్మవారు శపించిందా? అసలు సిద్ధు అన్న చావుకి.. మహేంద్రగిరి వంశానికి ఉన్న సంబంధం ఏంటి? అన్నది మిగిలిన



# తమన్నా సినిమాకు థియేటర్లలో ప్రసాదాలు

థియేటర్లో సినిమా చూస్తున్నప్పుడు నచ్చిన పాటలకు డ్యాన్స్ చేయడం, డైలాగులకు విజిల్స్ వేయడం మామూలే. అయితే ఓ బాలీవుడ్ సినిమాకు మాత్రం థియేటర్లో ప్రసాదాలు పంచి పెడుతున్నారట. తమన్నా , సిద్ధార్థ్ మల్హోత్రా ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ది వన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్'. ఇందులో బిహార్‌తో పాటు ఉత్తరాది ప్రజలు జరుపుకొనే ఛఠ్ పూజ నేపథ్యంలో తమన్నాపై ఓ పాటను చిత్రీకరించారు. దివంగత గాయని శారదా సిన్హా ఆలపించిన ఓ గీతం ఆధారంగా తెరకెక్కించిన 'ఛఠీ మైయా..' అనే ఆ పాటకు ప్రేక్షకులు, ముఖ్యంగా మహిళల నుంచి మంచి స్పందన వస్తోంది. తమ సంస్కృతిని ఆవిష్కరించిన ఈ పాట తమకెంతో నచ్చిందని వారు చెబుతున్నారు. ఛఠ్ వేడుకల సమయంలో ప్రసాదంగా స్వీకరించే ఠెకువా అనే స్వీట్ కుకీలను వారు థియేటర్లలోకి తీసుకెళ్తున్నారు. 'ఛఠీ మైయా..' పాట వచ్చిన సమయంలో ఠెకువాను తోటి ప్రేక్షకులకు పంచిపెడుతున్నారు. బిహార్‌లోని ఓ థియేటర్‌కు ఛఠ్ పూజ సమయంలో ధరించే సంప్రదాయ వస్త్రధారణతో వచ్చిన ఓ ప్రేక్షకురాలు ఠెకువాను పంచుతున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.




# సైఫ్ సరసన ప్రియాంక?

కథానాయికగా ఓ వైపు రాణిస్తూనే.. నిర్మాతగానూ ఓటీటీ వేదికగా పలు ప్రాజెక్ట్‌లతో వీక్షకులకు వినోదాన్ని పంచుతున్నారు ప్రియాంక చోప్రా. ఓటీటీలో ఈ మధ్యే విడుదలైన 'హుంక్కార్' సిరీస్‌కు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు ప్రియాంక. ప్రస్తుతం ఆమె రాజమౌళి 'వారణాసి' చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. దీని తర్వాత మరో కొత్త చిత్రానికి సన్నాహాలు చేస్తున్నట్టు.. అందులో హీరో సైఫ్ అలీఖాన్‌తో కలిసి నటించనున్నట్లు తెలుస్తోంది. "ది లంచ్‌బాక్స్' దర్శకుడు రితేశ్ బాత్రా రూపొందించనున్న ఒక ఇంటర్నేషనల్ ప్రాజెక్ట్‌లో ప్రధాన పాత్రలు పోషించడం కోసం సైఫ్ అలీఖాన్, ప్రియాంక చోప్రాలతో చర్చలు చేస్తున్నారు. పలు భారతీయ, అంతర్జాతీయ అనుబంధ చిత్రాలను రూపొందించిన బాత్రాకు ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకం"అని బాలీవుడ్ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. సైఫ్ ఒక అద్భుతమైన నటుడని, తాము రెండు మూడు చిత్రాలలో కలిసి నటించే అవకాశాలు వచ్చినప్పటికీ షెడ్యూళ్ల సమస్య కారణంగా ఆ ప్రాజెక్ట్‌లు కార్యరూపం దాల్చలేదని గతంలో వెల్లడించారు ప్రియాంక.

# గర్ల్‌ఫ్రెండ్‌తో హృతిక్ లవ్ యానివర్సరీ.. కామెంట్ చేసిన మాజీ భార్య



ప్రముఖ బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్ తన గర్ల్‌ఫ్రెండ్ సబా ఆజాద్ తో ప్రేమలో ఉన్న సంగతి తెలిసిందే. తమ ప్రేమకు ఐదేళ్లు పూర్తయినట్లు ఆయన ఇన్‌స్టా వేదికగా ప్రకటించారు. ఈ ఆనందకర సందర్భంలో సబాతో కలసి ఉన్న ఫొటోలను హృతిక్ పోస్ట్ చేశారు. 'ఇది మా ప్రేమ పుట్టినరోజు. ఐదో వార్షికోత్సవ శుభాకాంక్షలు మై లవ్..' అనే వ్యాఖ్యను జోడించారు. ఈ పోస్ట్‌కు హృతిక్ అభిమానుల నుంచి పెద్ద ఎత్తున స్పందన వస్తోంది. పలువురు నెటిజన్లు, ప్రముఖులు ఆ జంటకు శుభాకాంక్షలు చెబుతున్నారు. వారిలో హృతిక్ మాజీ భార్య సుసానే ఖాన్ కూడా ఉండటం విశేషం. 'సో స్వీట్.. హ్యాపీ యానివర్సరీ' అని ఆమె కామెంట్ చేశారు. హృతిక్, సుసానేలకు 2000లో వివాహం కాగా, 2014లో వారు విడిపోయారు. వారికి హృదాన్, హ్రిహాన్ అనే ఇద్దరు కుమారులున్నారు. ఆ తరువాత సబాతో హృతిక్‌కు పరిచయమైంది. వారిద్దరూ సన్నిహితంగా మెలుగుతున్నట్లు ప్రచారం జరిగింది. హృతిక్, సబా 2022లో తమ ప్రేమబంధాన్ని అధికారికంగా వెల్లడించారు. హృతిక్ కుటుంబ కార్యక్రమాల్లో సబా తరచూ కనిపిస్తుంటారు. ఆయన ఇద్దరు కుమారులతోనూ సబాకు మంచి అనుబంధం ఉంది.

# షూటింగ్‌లో జారిపడ్డ అమితాబ్.. మోకాలికి గాయం



బాలీవుడ్ అగ్ర కథానాయకుడు అమితాబ్ బచ్చన్ కౌన్ బనేగా కరోడ్‌పతి షూటింగ్‌లో గాయపడ్డారు. ప్రస్తుతం ఆయన హోస్ట్‌గా వ్యవహరిస్తోన్న ఈ షో 18వ సీజన్ నడుస్తోంది. ఈ కార్యక్రమం షూటింగ్ సమయంలో తాను జారి పడ్డానని బిగ్‌బీ వెల్లడించారు. సాధారణంగా కేబీసీ ప్రారంభంలో స్టేజ్ మధ్యలో నిల్చొని కంటెస్టెంట్‌లకు ఆయన వెల్‌కమ్ చెబుతారు. ఈసారి మాత్రం కూర్చొనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. తన మోకాలికి గాయం కావడంతో నిలబడటంలో కొంత ఇబ్బంది ఉందని ప్రేక్షకులకు వివరణ ఇచ్చారు.అయితే అభిమానులు ఎవరూ తన గాయం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అమితాబ్ భరోసా ఇచ్చారు. పోటీదారులను ఆహ్వానించడానికి తాను సీట్ వద్దే నిలబడతానని.. కానీ, ప్రారంభ ప్రసంగం సమయంలో కంటెస్టెంట్‌ల వద్దకు వెళ్లి నిలబడటానికి కొంచెం ఇబ్బందిగా ఉందని తెలిపారు. దీంతో ఆయన త్వరగా కోలుకోవాలని అభిమానులు పోస్ట్‌లు పెడుతున్నారు. 83 ఏళ్ల వయసులోనూ వరుస ప్రాజెక్ట్‌లు చేస్తూ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు అమితాబ్. 'సెక్షన్ 84'తో ప్రేక్షకులను పలకరించారు. ప్రస్తుతం నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'కల్కి' సీక్వెల్‌తో బిజీగా ఉన్నారు. వచ్చే ఏడాది జూన్ నాటికి ఈ షూటింగ్ పూర్తి చేయనున్నారు.

# శ్రీకాంత్ ఓదెల నన్ను మోసం చేశాడు: మోహన్‌బాబు




నాని కథానాయకుడిగా శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించిన చిత్రం 'ప్యారడైజ్' . ప్రముఖ నటుడు మోహన్‌బాబు ఇందులో శిఖంజా మాలిక్‌గా ప్రతినాయకుడి పాత్రలో నటించారు. ప్రస్తుతం ఈ చిత్రం థియేటర్లలో ప్రదర్శితమవుతున్న నేపథ్యంలో నాని, మోహన్‌బాబు, శ్రీకాంత్ ఓదెల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఇందులో మోహన్‌బాబు మాట్లాడుతూ.. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తనను మోసం చేశాడన్నారు. తనకు జోడీగా ఓ హీరోయిన్ ఉంటుందని చెప్పి, షూటింగ్ మొదలయ్యాక మాట మార్చాడని సరదాగాచెప్పారు."శ్రీకాంత్ నా దగ్గరకు కథ చెప్పడానికి వచ్చినప్పుడు, నాకు భార్య పాత్ర ఉంటుందని చెప్పాడు. మా ఇద్దరి మీద వచ్చే సీన్లు కూడా వివరించాడు. ఆ పాత్రలో పాత హీరోయిన్లు వద్దని, కొత్తవాళ్లను తీసుకోవాలని నేను సూచించా. అతడు కూడా అదే అభిప్రాయం వ్యక్తం చేశాడు. ఆ తరువాత షూటింగ్ మొదలై ఓ షెడ్యూల్ కూడా పూర్తయింది. కానీ నా భార్య పాత్రకు సంబంధించిన సీన్లేవీ తీయలేదు. అప్పుడు శ్రీకాంత్‌ను పిలిచి అడిగితే.. చావుకబురు చల్లగా చెప్పినట్లు అసలు విషయం బయటపెట్టాడు. ముందు అనుకున్న సీన్లు మారిపోయాయని, అందుకే ఇందులో భార్య పాత్ర ఉండదని చెప్పాడు" అని మోహన్‌బాబు వివరించారు. ఆయన మాటలకు శ్రీకాంత్, నాని నవ్వేశారు.

# యూపీఎస్సీ పరీక్షల్లో విఫలమైనా..

## జీవితంలో సఫలమైంది!

సివిల్స్ సాధించాలన్నది చాలామంది కల. ఇందుకోసం ఏళ్ల తరబడి శ్రమిస్తుంటారు. వరుస ప్రయత్నాలు చేస్తుంటారు. బాల్యం నుంచి ఇదే లక్ష్యం పెట్టుకున్న శృతి శ్రీవాస్తవ కూడా ఆరుసార్లు యూపీఎస్సీ పరీక్ష రాసింది.. అందులో నాలుగుసార్లు ప్రిలిమ్స్ దాటింది.. ఓసారి ఇంటర్వ్యూ దాకా వెళ్లి బాగానే పూర్తిచేసింది.. ఈసారి ర్యాంకు ఖాయం అనుకుంది.. కానీ తుది జాబితాలో ఆమె పేరు లేకపోవడంతో తీవ్ర నిరాశలోకి కూరుకుపోయింది. తల్లిదండ్రుల మద్దతు, నిపుణుల థెరపీ సహాయంతో ఈ మానసిక పరిస్థితి నుంచి బయటపడిన ఆమె.. ఒకానొక దశలో 'పరీక్షలో గెలుపు కంటే సమాజానికి ఉపయోగపడే పని చేయడంలోనే అసలైన సంతృప్తి దాగుంద'ని తెలుసుకుంది. ఇదే ఆమెను ఓ స్వచ్ఛంద సంస్థను నడిపించేలా ప్రోత్సహించింది. ప్రస్తుతం అటు పేద చిన్నారులకు చదువు చెప్పడంతో పాటు.. ఇటు గ్రామీణ మహిళలకు ఉపాధి మార్గాలు చూపుతోంది. 'మరొకరి జీవితంలో సానుకూల మార్పులు తీసుకురావడంలో ఉన్నంత సంతృప్తి మరెందులోనూ దొరకదం'టోన్న శృతి స్ఫూర్తి ప్రయాణం గురించి తెలుసుకుందాం..



### వాళ్ల మాటలు బాధపెట్టేవి!

మధ్యప్రదేశ్‌లో పుట్టిపెరిగింది శృతి. ఆమె తల్లిదండ్రులిద్దరూ ప్రభుత్వోద్యోగులే. వీళ్ల స్ఫూర్తితోనే తానూ పెద్దయ్యాక ప్రభుత్వ రంగంలో స్థిరపడాలనుకుంది. ఈ క్రమంలోనే సివిల్స్‌పై మక్కువ పెంచుకుంది. అయితే స్కూల్లో చదువుకొనే రోజుల్లో తన రూపం, చర్మ ఛాయ కారణంగా తోటి విద్యార్థులు, బంధువుల నుంచి విమర్శలు ఎదుర్కొన్న ఆమె.. వాళ్ల మాటలు తన ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీశాయని చెబుతోంది.

'అందంగా లేవు అనేవారు కొందరు. మరికొందరు నా చర్మ రంగుపై ఎగతాళి చేసేవారు. ఇవన్నీ విని ఆత్మన్యూనతా భావానికి లోనయ్యేదాన్ని. కానీ పైచదువుల కోసం దిల్లీ వెళ్లాక కోల్పోయిన ఆత్మవిశ్వాసాన్ని తిరిగి పొందా. లేడీ శ్రీరాం కాలేజీలో సీటొచ్చింది. అక్కడ వివిధ రాష్ట్రాలకు చెందిన అమ్మాయిల్ని కలుసుకున్నా. వాళ్ల ఆలోచనా విధానాన్ని అర్థం చేసుకున్నా. ఈ క్రమంలోనే రంగు, రూపం కంటే తెలివితేటలే ముఖ్యమన్న విషయం నాకు అర్థమైంది. అంతేకాదు.. ఆ కాలేజీ విద్యార్థులు నడుపుతోన్న 'చాహల్' అనే స్వచ్ఛంద సంస్థలో వలంటీర్‌గా చేరా. అప్పుడే సమాజ సేవలోని గొప్పతనమేంటో నాకు అర్థమైంది..' అంటూ తనను ప్రభావితం చేసిన కొన్ని సంఘటనల్ని గుర్తు చేసుకుంది శృతి.

### ఆ కల ఫలించలేదు!

తాను కలెక్టరైతే మరింత మందికి సమాజ సేవ చేయచ్చని భావించిన శృతి.. తన చిన్ననాటి యూపీఎస్సీ కలను నెరవేర్చుకోవాలనుకుంది. ఈ క్రమంలోనే డిగ్రీ పూర్తయ్యాక సివిల్స్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఏడేళ్ల పాటు దీనిపైనే పూర్తి దృష్టి పెట్టానంటోంది.

'2016లో యూపీఎస్సీ ప్రయత్నాలు మొదలుపెట్టా. ఆరుసార్లు సివిల్స్ రాశా.. నాలుగు సార్లు ప్రిలిమ్స్ పూర్తిచేశా. 2023లో ప్రిలిమ్స్, మెయిన్స్ దాటడంతో ఇంటర్వ్యూకు పిలుపొచ్చింది. ఈసారైనా సక్సెసవుతానా? అన్న భయాలు నా మనసును మెలిపెట్టేవి. అయినా వాటిని వెనక్కి నెట్టి పూర్తి ఆత్మవిశ్వాసంతో ఇంటర్వ్యూనూ విజయవంతంగా పూర్తిచేశా. తీరా తుది జాబితాలో నా పేరు లేదు. ఆ క్షణం నా మనసులో శూన్యం ఆవహించింది. ఎంత నిరాశలో కూరుకుపోయానో మాటల్లో చెప్పలేను. కొన్ని రోజుల పాటు నా గది దాటి బయటికి రాలేకపోయా. నా పరిస్థితి చూసి అమ్మానాన్నలు భయపడ్డారు. వాళ్ల మాటలతో నాలో ధైర్యం నింపారు. థెరపీ ఇప్పించారు. దాంతో నా మనసులో సానుకూల ఆలోచనలు మొదలయ్యాయి. గెలుపోటములు జీవితాన్ని నిర్ణయించలేవన్న విషయం తెలుసుకున్నా. దాంతో నాలో ఆత్మవిశ్వాసం చిగురించింది..' అంటోంది శృతి.

### అదే సిసలైన విజయం!

ఈ పాజిటివిటీతోనే తిరిగి సమాజ సేవపై దృష్టి పెట్టాలనుకుంది శృతి. ఈ ఆలోచనతోనే తన స్నేహితురాలు ప్రారంభించిన 'సశక్తికరణ్ ఫౌండేషన్' అనే స్వచ్ఛంద సంస్థలో చేరింది. పేద చిన్నారులకు ఉచితంగా విద్యనందించడం,



గ్రామీణ మహిళలకు ఆయా నైపుణ్యాల్లో శిక్షణ ఇప్పించి.. ఉపాధి మార్గాలు చూపించడం ఈ సంస్థ ముఖ్యోద్దేశం.

'ఈ సంస్థ ప్రారంభించిన నా స్నేహితురాలు కొన్నాళ్లకు యూపీఎస్సీకి ఎంపికైంది. దాంతో దీని బాధ్యతలు నాకు అప్పగించింది. ప్రస్తుతం ఈ వేదికగా చిన్నారుల కోసం 'ప్రాజెక్ట్ నీవ్', 'శిక్షా సాథీ'.. పేరుతో విభిన్న విద్యా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. వాళ్లకు ఉచితంగా విద్యనందించడంతో పాటు, ప్రభుత్వ హాస్టళ్లలోని పిల్లలకు డిజిటల్ పాఠాలు చెబుతున్నాం. మరోవైపు హిందీ, ఇంగ్లిష్, మ్యాథ్స్ సబ్జెక్టుల్లో ప్రత్యేక ట్యూషన్లు ఏర్పాటుచేస్తున్నాం. ప్రస్తుతం మా ఫౌండేషన్ ద్వారా దాదాపు 800 మంది పేద పిల్లలు నాణ్యమైన విద్యా సదుపాయాలు పొందుతున్నారు. ఇక గ్రామీణ మహిళలకు వివిధ నైపుణ్యాల్లో శిక్షణ ఇస్తూ.. ఉపాధి మార్గాలు చూపిస్తున్నాం.. 'ఈ రోజు ఒక మంచి పని చేశా.. దాంతో మరొకరి జీవితంలో సానుకూల మార్పు తీసుకురాగలిగా' అని మనసుకు అనిపిస్తే చాలు.. అదే మనం సాధించిన గొప్ప విజయమవుతుంది..' అంటూ తన మాటలతోనూ నేటి యువతలో స్ఫూర్తి నింపుతోంది శృతి.

# అడవిని కాచే అమ్మలు..!



చేతుల్లో విల్లు... లాఠీలు... కళ్లల్లో కొండంత ధైర్యంతో పొద్దుపొడవక ముందే దట్టమైన అడవిలో వాళ్ల ప్రయాణం మొదలవుతోంది. వినగానే వేటగాళ్లు వేటకోసం వెళుతున్నట్లు అనిపిస్తోంది కదా! కానీ, తమ ఉనికి తెలిపే అడవిని స్మగ్లర్ల నుంచి రక్షించుకునేందుకు గిరిజన మహిళలు చేసే ప్రయత్నం ఇది. వాళ్లని నడిపిస్తున్నది మాత్రం ఓ సాధారణ హోంగార్డ్ కందోని సోరెన్. దీని వెనకున్న కథ తెలియాలంటే...

ఝార్ఖండ్‌లోని సింహ్‌భూమ్ జిల్లా సరకాఘాట్ గ్రామం అది. 2011 సంవత్సరం నాటికి దాదాపు ఆ జిల్లా సరిహద్దు ప్రాంతంలో ఉండే 250 ఎకరాల అడవి కనుమరుగైపోవడం గమనించారు కందోని సోరెన్. కాంట్రాక్టర్లు, స్మగ్లర్లు అడవిని విచ్చలవిడిగా నరికేయడం చూడలేకపోయారామె. ఇదిఇలాగే కొనసాగితే... నీటి వనరులు, తిండి, ఉపాధి దొరకడం కూడా కష్టం అనుకున్నారామె. అదే జరిగితే ఊరు ఖాళీ చేయాల్సిన పరిస్థితి. ఇదే విషయాన్ని ఊళ్లో మహిళలకి వివరించారు. పరిస్థితిని అర్థం చేసుకున్న వాళ్లంతా ఏకం అయ్యారు. మొదట నలుగురైదుగురితో మొదలైనా... కొంతకాలానికే 'హరియాళి సకామ్' (పచ్చని ఆకు) పేరుతో మహిళా సైన్యంగా వృద్ధి చెందింది. వీళ్లంతా అడవిని కాపలా కాసేందుకు నాలుగు జట్లుగా విడిపోయి, 24 గంటలూ వంతులు వారీగా రాత్రింబవళ్లూ పెట్రోలింగ్ చేస్తారు. అక్రమంగా చెట్లు నరికే వాళ్లను పట్టుకుని అటవీ అధికారులకు అప్పగిస్తారు.

### పచ్చని భవిష్యత్ ఇవ్వాలని...

2018లో కందోనికి జమ్‌షెడ్‌పూర్ పోలీసు శాఖలో హోంగార్డ్‌గా ఉద్యోగం వచ్చింది. పగలు విధులు నిర్వహిస్తూ రాత్రి అడవి బాట పడతారు. అడవిలో ఎక్కడైనా అక్రమం జరుగుతోందని తెలిస్తే చాలు చిరుతలా పరుగెడుతూ వాళ్లను అడ్డుకుంటారు. ఆమె వేగం, ధైర్యసాహసాలకు మెచ్చిన ఊరి జనం 'జంగల్ కీ షేర్నీ' అని ముద్దుగా పిలుస్తుంటారు. 'పర్యావరణ పరిరక్షణ అంటే ఉపన్యాసాలు ఇవ్వడమే కాదు. మన ఉనికికి మూలమైన ప్రకృతినీ, అడవి తల్లినీ ప్రాణాలకు తెగించి కాపాడటం. రాబోయే తరాలకు పచ్చని భవిష్యత్తు ఇవ్వాలనుకున్నాం. అందుకే మేము ఆయుధాలు పట్టుకున్నాం. మేము ఉన్నంత వరకూ అడవిని కాపాలా కాస్తూనే ఉంటాం' అంటారు కందోని.




# బనానా బొటాక్స్... ప్రయత్నించారా?

ఇదో కొత్తరకం బొటాక్స్ అనుకునేరు! మిగల పండిన అరటిపండు తొక్క లోపలి భాగాన్ని ముఖానికి రుద్దడమే. ఇది పాత విధానమే కదా మరి బొటాక్స్ అన్నారెందుకు? అనుకుంటున్నారా! సోషల్ మీడియాలో అలాగే ట్రెండ్ అవుతోంది మరి. పైగా ఇలా కొంచెంసేపు ముఖానికి బాగా రుద్ది, ఓ పది నిమిషాలు వదిలేయండి చాలు. చర్మం మృదువుగా, ముడతల్లేకుండా బిగుతుగా తయారవుతుందనీ చెబుతున్నారు. 'బొటాక్స్‌కి తక్కువ ఖర్చు ప్రత్యామ్నాయం' అనీ వైరల్ చేస్తున్నారు. స్కిన్ కేర్‌కి అమ్మాయిలు ఎంత ప్రాధాన్యమిస్తున్నారో తెలిసిందే! కానీ బోలెడు రకాలు... ఒకదాని తరవాత ఒకటి వరుసగా రాసే క్రీములు ఈ తరాలకి విసుగు తెప్పిస్తున్నాయి. కాబట్టే, బామ్మ చిట్కాలవైపు మొగ్గు చూపుతున్నారు. అలా తెరమీదకు వచ్చిందే ఈ ట్రెండ్.

అయితే నిజంగా ఇది ముడతల్ని చిటికెలో మాయం చేస్తుందా అంటే... కాదనే అంటారు నిపుణులు. అరటిపండు తొక్కలో న్యూట్రియంట్లు, యాంటి ఆక్సిడెంట్లతోపాటు వృక్ష ఆధారిత పోషకాలు చాలానే ఉంటాయి. ఇవి చర్మానికీ మేలు చేసేవే.



అయితే బొటాక్స్ మాదిరిగానో, మంత్రం వేసినట్లుగానో ముడతల్ని మాత్రం మాయ చేయవు. సున్నిత చర్మం ఉన్నవారికి అలర్జీలకీ దారి తీయొచ్చు. కాబట్టి, సహజమైనవి మంచిదే అయినా... ప్యాచ్ టెస్ట్ మాత్రం తప్పనిసరి అంటున్నారు నిపుణులు. అందుకని, ప్రయత్నించేముందు గమనించుకోండి మరి.

# జుట్టు పెరిగేందుకు మర్దన!



ఒత్తుగా, పొడవుగా, ఆరోగ్యంగా ఉండే జుట్టును కోరుకోనివారంటూ ఉండరు. అయితే, ఇది కేవలం మంచి షాంపూలు, ఆయిల్స్.. వంటివి వాడటం వల్లే సాధ్యం కాదు. కుదుళ్లకు తగిన పోషణ అందాలి. అందుకోసం మాడుకు మర్దన అవసరం.

కొబ్బరి, బాదం, ఆలివ్... వంటి పోషక విలువలున్న నూనెలను తలకు పట్టించి వేళ్లతో సున్నితంగా మసాజ్ చేయాలి. దీనివల్ల కుదుళ్లకు నేరుగా పోషణ అందుతుంది. మాడులోని రక్తనాళాలు ఉత్తేజితమవ్వడంతో పాటు హెయిర్ ఫాలికల్స్ బలపడతాయి. దీంతో కొత్త జుట్టు త్వరగా వస్తుంది.

మానసిక ఒత్తిడి జుట్టు రాలడానికి ఒక ప్రధాన కారణం. హెయిర్ మసాజ్ వల్ల నాడీ వ్యవస్థ శాంతించి, శరీరంలో కార్టిసాల్ స్థాయులు తగ్గుతాయి. మనసు ప్రశాంతంగా ఉన్నప్పుడు హార్మోన్ల సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుంది, ఇది పరోక్షంగా జుట్టు ఆరోగ్యానికి, పెరుగుదలకు తోడ్పడుతుంది.

మసాజ్ చేయడం వల్ల తలలోని సెబాషియస్ గ్రంథులు ఉత్తేజితమై సహజమైన నూనెలను ఉత్పత్తి చేస్తాయి. దీనివల్ల స్కాల్ప్ పొడిబారకుండా కాపాడుతుంది. తద్వారా చుండ్రు సమస్య తగ్గి, జుట్టు ఆరోగ్య కరంగా పెరుగుతుంది. త్వరగా ఊడిపోవడం లేదా చిట్లిపోవడం వంటి సమస్యలు రావు. అందుకే, వారానికి కనీసం 2-3 సార్లు... నూనెతో తలకు మసాజ్ చేసుకోమంటున్నారు నిపుణులు.

# మెరిపించే లిప్‌మాస్క్

అందంగా కనిపించాలని యువతరం ఎంచుకునే దారులెన్నో. వాటిల్లో పెదవుల అందం కోసం లిప్‌స్టిక్ వేసుకోవడం, లిప్‌బామ్ రాసుకోవడం వంటివన్నీ పాతపద్ధతులు. ఇప్పుడు ముఖానికి ప్యాక్‌లు వేసినట్లే... అధరాలకూ వేస్తున్నారు. వీటినే లిప్ మాస్క్‌లుగా పిలుస్తున్నారు. విటమిన్లు, నాణ్యమైన నూనెలు, యాంటీ ఆక్సిడెంట్లతో వీటిని తయారు చేస్తారు. ఇవి చూడ్డానికి సాధారణ లిప్‌బామ్‌ల మాదిరిగా కాకుండా మందమైన పొరలుగా ఉంటాయి. వీటిని పెదవులపై వేస్తే సరి. ఇందులోని పోషకాలు లోపలి వరకూ చొచ్చుకుని వెళ్లి తేమను, పోషణను అందిస్తాయి. మృదువుగా మెరిపిస్తాయి. వీటిల్లో స్లీపింగ్ లిప్ మాస్క్‌లు ప్రత్యేకం. వీటిని రాత్రంతా ఉంచుకోవచ్చు. పగటి పూట దెబ్బతిన్న పెదాలను తిరిగి ఆరోగ్యంగా మార్చడానికి ఇవి భలేగా పనిచేస్తున్నాయి. ముఖంలాగే పెదవులకు కూడా ప్రత్యేక పోషణ అవసరమనే భావన అమ్మాయిల్లో పెరిగింది. దీంతో సెరమైడ్లు, పెప్టైడ్‌లు, హైలురోనిక్ యాసిడ్ వంటి రకాలెన్నో వాడుతున్నారు. వీటిని వేసుకోవడం వల్ల పెదవులు లేత గులాబీ రంగు ఛాయల్లో మెరిసిపోతున్నాయని మురిసిపోతున్నారు.



# జిగేల్‌మనిపించే జాలీ డిజైన్ నగలు!

నగల్లో ఎన్ని డిజైన్లు వచ్చినా... కొత్తరకం కోసం వేచి చూస్తూనే ఉంటారు మహిళలు. వారిని మెప్పించడానికి ఎప్పటికప్పుడు కొత్త ట్రెండ్‌లు ఎన్నో పుట్టుకొస్తాయి. అలాంటిదే ఈ జాలీ చెయిన్ జ్యుయెలరీ కూడా. సంప్రదాయ రత్నాల హారాల ఆడంబరాన్నీ, ఆధునిక సొబగుల సోయగాన్నీ తనలో ఇముడ్చుకుని అలంకార ప్రియుల మనసు దోచేస్తోంది. సన్నని బంగారు తీగలను గుండ్రంగా మలిచి ఒకదానితో ఒకటి లింక్ చేస్తూ అల్లుతారు దీన్ని. మెడను పట్టి ఉంచే చోకర్ల నుంచి పొడవాటి హారాల వరకూ అన్నింటా తనదైన ముద్ర వేస్తోంది. సున్నితంగా కనిపిస్తూనే, దృఢంగా ఉంటుంది. బరువు తక్కువే అయినా మెడ నిండుగా కనిపిస్తూ కనికట్టు చేస్తుంది. ఈ గొలుసులకు జత చేసిన స్టేట్‌మెంట్ పెండెంట్లు, అంచుల వెంట వేలాడే హంగులు ఈ నగల్ని మెరిసిపోయేలా చేస్తున్నాయి. అందుకే, ఈతరం పట్టు చీరలమీదకే కాదు... ఫ్యూజన్ స్టైల్ దుస్తుల మీదకూ ఎంచుకుంటూ సరికొత్త ఫ్యాషన్‌ని సృష్టిస్తున్నారు. వాటినోసారి మీరూ చూసేయండి.



# వర్షాభావ పరిస్థితులపై రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని, కరువు మండలాల ప్రతిపాదనలకు అవసరమైన సమాచారాన్ని అందించాలి:

**మంత్రి తుమ్మల**
**ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో మద్దతు ధర ప్రకటించిన పంటలన్నింటినీ మద్దతు ధరకు 100 శాతం కేంద్రం కొనుగోలు చేయాలి**
**ప్రకటించిన మద్దతు ధర ప్రతి రైతుకు అందేలా కేంద్రం చిత్తశుద్ధి చూపించాలి: మంత్రి తుమ్మల**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్: అక్టోబర్ 1:**
రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న ప్రాంతాలను గుర్తించి, రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని మండలం యూనిట్‌గా కరువు మండలాల ప్రతిపాదనలకు డిపార్ట్ మెంట్ సేకరించిన సమాచారాన్ని వారికి అందచేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. కేంద్ర వ్యవసాయ శాఖ రూపొందించిన కరువు నిర్వహణ మార్గదర్శకాల ప్రకారం కేవలం వర్షపాతం లోటును మాత్రమే పరిగణనలోకి తీసుకోకుండా, వర్షపాతం వ్యత్యాసం, ఎస్పీఐ
పొడి కాలం, విత్తిన విస్తీర్ణం, ఎన్డీవీ /ఎన్డీడబ్ల్యూవీ , వీసీఐ , నేల తేమ, రిజర్వాయర్ నిల్వలు, భూగర్భజల పరిస్థితులు, ప్రవాహ జలాలు, పశుగ్రాసం, తాగునీరు, ఉపాధి, వలసలు తదితర అంశాలను సమగ్రంగా పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, దీనికి గాను వ్యవసాయశాఖ ద్వారా అందించాల్సిన నివేదికలను వారికి ఇవ్వాల్సిందిగా మంత్రి ఆదేశించారు. కరువు తీవ్రతను బహుళ సూచికల ఆధారంగా అంచనా వేసి, అవసరమైన చోట క్షేత్రస్థాయి పరిశీలనతో పంట నష్టాన్ని నిర్ధారించాలని పేర్కొన్నారు.
సాధారణ వర్షపాతంతో పోలిస్తే 20 నుంచి 59 శాతం లోటు ఉంటే లోటు వర్షపాతంగా, 60 నుంచి 99 శాతం లోటు ఉంటే భారీ లోటుగా, వర్షం పూర్తిగా లేకపోతే అత్యంత తీవ్రమైన పరిస్థితిగా పరిగణించాలని కరువు నిర్వహణ మార్గదర్శకాలు పేర్కొంటున్నాయి. అదే విధంగా, సాగు విస్తీర్ణం సాధారణంతో పోలిస్తే 85 శాతం కంటే తక్కువగా ఉండటం కరువు పరిస్థితికి, 75 శాతం లేదా అంతకంటే తక్కువగా ఉండటం తీవ్రమైన కరువు పరిస్థితికి సూచికగా పరిగణించాలని పేర్కొన్నట్లు మంత్రి తెలిపారు.
మద్దతు ధర ప్రకటించిన పంటలన్నింటినీ 100 శాతం కొనుగోలు చేయాలి -- కేంద్రానికి మంత్రి తుమ్మల సూచన
మద్దతు ధర ప్రకటించడంతో కేంద్రం బాధ్యత అయిపోదని, ఆ మద్దతు ధర ప్రతి రైతుకు అందేలా చూడటం కూడా కేంద్ర ప్రభుత్వం యొక్క బాధ్యతే అని మంత్రి తుమ్మల అన్నారు. నిన్న కేంద్ర కేబినెట్ రబీ మార్కెటింగ్ సీజన్ 2027-28కు సంబంధించి కనీస మద్దతు ధరలను పెంచింది. ఇందులో కుసుమ పంటకు క్వింటాల్‌కు రూ.675, రేప్‌సీడ్--ఆవాలకు రూ.413, మసూర్‌కు రూ.390, బార్లీకి రూ.136, శనగకు రూ.83, గోధుమకు రూ.25 చొప్పున పెంపు ప్రకటించింది.
ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పిఎస్ఎస్ లో ఆయా రాష్ట్రాలలో సాగవుతున్న పప్పుధాన్యాలు, నూనెగింజల మొత్తం ఉత్పత్తిలో నాఫెడ్ ద్వారా కేవలం 25 శాతం మాత్రమే సేకరిస్తుందని, అలా కాకుండా ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులు, వాతావరణ మార్పుల నేపథ్యంలో మద్దతు ధర ప్రకటించిన పంటలన్నింటినీ మద్దతు ధరకు కేంద్ర ప్రభుత్వం 100 శాతం కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. మద్దతు ధర ప్రకటించడం మాత్రమే కాకుండా, రైతు పండించిన పంటను ఆ ధరకు విక్రయించుకునే అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.
కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రతి రైతుకు అందేలా చిత్తశుద్ధితో కేంద్రం చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల కోరారు. ప్రకటించిన మద్దతు ధరకు 100 శాతం పంటల సేకరణ జరిగినప్పుడే రైతులకు కలుగుతుందని ఆయన అన్నారు.

# ఎన్నికల కమిషన్ వైఖరి మార్చుకోవాలి

**ఎన్నికల కమిషన్ తక్షణమే తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలి**
**-మాజీ మంత్రి దానం నాగేందర్**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 01:**
ఓట్ల తొలగింపులో ఎన్నికల కమిషన్ వైఖరి మార్చుకోకపోతే , ఎన్నికల కమిషన్ కార్యాలయంతో పాటు హైదరాబాద్ నగరం తగలబడి పోతుందని మాజీ మంత్రి దానం నాగేందర్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల కమిషన్ అధికారులు బీజేపీ తో అనుబంధంగా పని చేస్తున్నారని ఆయన ఆరోపించారు. హిమాయత్ నగర్ డివిజన్ లో సీసీ రోడ్ పనుల ప్రారంభోత్సవంలో దానం పాల్గొన్నారు. ఈ సందర్భంగా దానం మాట్లాడుతూ, కేవలం హిమాయత్ నగర్ డివిజన్ లోనే 20 వేల ఓట్ల వరకు తొలగించారని... బీజేపీ నాయకులు ఢిల్లీ కేంద్రంగా ఓట్ చోరీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. తన నియోజకవర్గంలో ప్రతి ఒక్కరి ఓటును కాపాడుకునే బాధ్యత తనపై ఉందన్నారు. ఎన్నికల కమిషన్ తక్షణమే తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని దానం డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ పోరాటాలు ఉధృతంగా ఉంటాయని దానం స్పష్టం చేశారు.

# ఎక్సైజ్ కమీషనరుకు వంత పాడటం ఆపండి

**అవినీతిని నిలదీయడానికి పదవే అవసరం లేదు.**
**ఏసీబీకి పట్టుబడి.. మీరే డిపార్ట్ మెంట్ పరువు తీశారు**
**బదిలీలు సక్రమంగా జరిగితే 100 మందికి పైగా మ్యూచువల్ ఎందుకు పెట్టుకున్నరు..?**
**ఉద్యోగులకు బదిలీలు, ప్రమోషన్లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రిదే**
**డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ , అక్టోబర్ 01 :**
ఎక్సైజ్ శాఖ కమీషనరుకు వంత పాడటం ఆపాలని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ఘాటుగా హెచ్చరించారు. గురువారం హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల ఎక్సైజ్ శాఖలో ఎస్సై, సీఐల బదిలీల వ్యవహారంలో జరిగిన అవినీతి అక్రమాలను బీసీ పొలిటికల్ జేఏసీ నిలదీయటమే కాకుండా ఎక్సైజ్ కమిషనర్ అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని విజిలెన్స్ మరియు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు కూడా చేయడం జరిగిందన్నారు. దీంతో తన వందిమాగదులతో కౌంటర్ ఇప్పిస్తూ కమిషనర్ తన కుచ్చితబుద్ధిని ప్రదర్శించాడని మండిపడ్డారు. అవినీతిని నిలదీయడానికి పదవులే ఉండాల్సిన అవసరం లేదనే విషయాన్ని గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర నాయకులకు తెలియకపోవడం సిగ్గుచేటని, బార్ అండ్ రెస్టారెంట్ యూనియన్ నాయకులు కూడా తెలుసుకోవాలని హితవుపలికారు. తమ శాఖకు సంబంధించిన వ్యవహారాలపై బయట వ్యక్తులు ఎలా మాట్లాడుతున్నారని అవగాహన లేని నాయకుల్లా మాట్లాడడం మీకు తగదని పేర్కొన్నారు. తప్పులు, అవినీతిని నిలదీయడానికి ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి హక్కు ఉందనే విషయాన్ని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏసీబీకి పట్టుబడి డిపార్ట్ మెంట్ పరువు మీరే తీశారని, ఎక్సైజ్ శాఖలో జరిగిన బదిలీల అవకతవకలపై ప్రశ్నిస్తే మీకెందుకు అంత ఉలికిపాటు అని, తాను చేసిన ఆరోపణలలో ఏదైనా తప్పు ఉంటే చర్చించడానికి రావాలని సవాల్ విసిరారు.
కమీషనరును కాపాడే ప్రయత్నంలో గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు, బార్ అండ్ రెస్టారెంట్ యూనియన్ నాయకులు ఎక్సైజ్ శాఖను గుత్తకు తీసుకున్నట్లుగా వ్యవహరించడం సబబు కాదన్నారు. ఏసీబీకి పట్టుబడ్డ వ్యక్తికి ఫోకల్ పోస్ట్ ఎలా ఇస్తారో వివరించాలని నిలదీశారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన వ్యక్తులు అక్రమ స్పౌజ్ చూపించి ఇక్కడే కొనసాగడం ఎంతవరకు సమంజసమని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో వారితో అంటకాగిన మీరు అప్పుడు ఎందుకు 143 జీవోను ఇంప్లిమెంటేషన్ చేయలేదని గుర్తు చేశారు.
ఉద్యోగులకు నెలనెలా జీతాలు, ప్రమోషన్లు, బదిలీలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే అని అన్నారు. టీడీఎస్ క్లెయిమ్ కోసం కమీషనర్ ప్రతి షాపు నుంచి రూ.35 వేలు వసూలు చేస్తున్న విషయం బయట పెడతాం అన్నందుకే ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆన్లైన్ చేశాడని, దీంతో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 4 వేలు బార్స్ మరియు వైన్ షాపులు అంటే సుమారు రూ. 14 కోట్ల అవినీతిని ఆపగలిగామని వివరించారు.బదిలీలు సక్రమంగా జరిగితే మరి దాదాపు 100 మందికి పైగా సీఐ, ఎస్ఐలు మ్యూచువల్ కు ఎందుకు దరఖాస్తు చేసుకున్నారని ప్రశ్నించారు.
భద్రాచలం గంజాయి ఫోర్జరీ కేసులో న్యాయస్థానాన్ని సైతం తప్పుదోవ పట్టించిన వారికి గెజిటెడ్ అధికారుల సంఘం నాయకుడు మద్దతుగా మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.
ఎక్సైజ్ శాఖలో జరిగిన అక్రమ బదిలీలపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.
ఈ సమావేశంలో జెఎసి నాయకులు వివి గౌడ్, కృష్ణప్రసాద్, శ్రీధర్, సిద్ధార్థ్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు

# పరిశుభ్రత, ఈ-వ్యర్థాల తొలగింపే లక్ష్యం

**'ప్రత్యేక ప్రచారం 6.0'కు సిద్ధమైన కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ**
**దేశవ్యాప్తంగా పరిశుభ్రత కార్యక్రమాలకు 595 ప్రాంతాల గుర్తింపు**
**31,515 భౌతిక దస్త్రాలు, 323 ఈ-ఫైళ్ల సమీక్ష**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):**
కేంద్ర పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం (డీఏఆర్‌పీజీ) ప్రారంభించిన 'ప్రత్యేక ప్రచారం 6.0'లో కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ చురుగ్గా పాల్గొంటోంది. పరిశుభ్రత, ఈ-వ్యర్థాల తొలగింపు, పెండింగ్ సమస్యల పరిష్కారం, దస్త్రాల నిర్వహణపై ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా దృష్టి



సారించనున్నారు.మంత్రిత్వ శాఖకు అనుబంధంగా దేశవ్యాప్తంగా పనిచేస్తున్న సంస్థలు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టేందుకు సన్నద్ధమయ్యాయి. సెప్టెంబర్ 16 నుంచి 30 వరకు నిర్వహించిన సన్నాహక దశలో పరిష్కరించాల్సిన అంశాలు, పరిశుభ్రత కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశించారు. అమలు దశ అక్టోబర్ 2న ప్రారంభమై 31 వరకు కొనసాగనుంది.సన్నాహక దశలో పరిశుభ్రత కార్యక్రమాల కోసం దేశవ్యాప్తంగా 595 ప్రాంతాలను గుర్తించారు. పెండింగ్‌లో ఉన్న 80 మంది ఎంపీల సూచనలు, 46 పార్లమెంటరీ హామీలు, 26 ప్రధానమంత్రి కార్యాలయ సూచనలు, 28 రాష్ట్ర ప్రభుత్వాల సూచనలు, 92 ప్రజా ఫిర్యాదులు, 44 ప్రజా ఫిర్యాదుల అప్పీళ్లను పరిష్కరించాలని నిర్ణయించారు. అలాగే 31,515 భౌతిక దస్త్రాలు, 323 ఈ-ఫైళ్లను సమీక్షకు ఎంపిక చేశారు.పరిశుభ్రతపై విస్తృత కార్యక్రమాలు'స్వచ్ఛతా హీ సేవ--2026'లో భాగంగా సెప్టెంబర్ 18న మంత్రిత్వ శాఖ అధికారులు, సిబ్బందికి 'స్వచ్ఛతా మే సహభాగ్' అంశంపై నినాదాల రచన పోటీ నిర్వహించారు. సెప్టెంబర్ 22న 'స్వచ్ఛ భారత్--వికసిత భారత్' అంశంపై పోస్టర్ల రూపకల్పన పోటీ చేపట్టారు.నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా సహకారంతో పరిశుభ్రత, వారసత్వం, సంస్కృతికి సంబంధించిన అంశాలపై సెప్టెంబర్ 23న కర్తవ్య భవన్--2 ప్రాంగణంలో వీధి నాటకాన్ని ప్రదర్శించారు. వివిధ మంత్రిత్వ శాఖల అధికారులు, సిబ్బంది ఇందులో పాల్గొన్నారు.నేషనల్ ఆర్కైవ్స్ ఆఫ్ ఇండియా సమన్వయంతో సెప్టెంబర్ 29న శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రికార్డు గదిని పరిశీలించి, నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం దస్త్రాలను సమీక్షించారు. తొలగించాల్సిన అనేక పాత దస్త్రాలను గుర్తించారు.అక్టోబర్ 2న భారత పురావస్తు సర్వేక్షణ విభాగం సహకారంతో ఢిల్లీలోని పురానా ఖిలా వద్ద 'ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాథ్' పేరుతో శ్రమదానం, మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సాంస్కృతిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

# పరిశుభ్ర భారతావని కోసం అందరూ భాగస్వాములు కావాలి

**స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**
**పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయం**
**'ఏక్ పేడ్ మా కే నామ్'లో భాగంగా మొక్కలు నాటిన మంత్రి**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):**
పరిశుభ్రత ప్రతి ఒక్కరి సమష్టి బాధ్యత అని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. పరిశుభ్రమైన భారతదేశ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.గాంధీ జయంతిని పురస్కరించుకొని 'స్వచ్ఛతా హీ సేవ--2026'లో భాగంగా ఢిల్లీలోని చాణక్యపురి యశ్వంత్ ప్యాలెస్ మార్కెట్‌లో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమంలో కేంద్ర గనుల శాఖ కార్యదర్శి కేశవ్ చంద్ర, మంత్రిత్వ శాఖ, ఎన్డీఎంసీ ఉన్నతాధికారులతో కలిసి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన పారిశుధ్య కార్మికులతో మాట్లాడి, బహిరంగ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచేందుకు వారు చేస్తున్న సేవలను అభినందించారు. ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతోపాటు పరిశుభ్రత కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని కోరారు.రోడ్లు, మురుగు కాలువలు, బహిరంగ ప్రదేశాలు, జల వనరుల్లో చెత్త వేయవద్దని మంత్రి సూచించారు. భవనాలు, ఇతర ప్రాంతాల నుంచి వ్యర్థాలను బయటకు విసిరే అలవాటును మానుకోవాలన్నారు. నిరంతర ప్రజా భాగస్వామ్యం, సమష్టి అవగాహనతోనే పరిశుభ్రత సాధ్యమని పేర్కొన్నారు.ప్రజల కోసం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య కార్మికులు తెల్లవారుజాము నుంచే విధులు నిర్వర్తిస్తారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. వారి సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించి గౌరవించాలని కోరారు. పరిశుభ్రతను నిత్యజీవితంలో భాగంగా మార్చుకోవాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమం కింద కిషన్‌రెడ్డి, గనుల శాఖ కార్యదర్శి కేశవ్ చంద్ర, ఉన్నతాధికారులు మొక్కలు నాటారు. పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన పరిసరాలను నిర్మించుకోవాల్సిన బాధ్యతను ఈ కార్యక్రమం చాటిచెప్పిందని మంత్రి పేర్కొన్నారు.

# విద్యార్థుల ప్రతిభ వెలికితీసేందు కు క్విజ్ పోటీలు దోహదం :

**- బీసీ సంక్షేమ శాఖ సలహాదారుడు వి.హనుమంతరావు**

**ట్రైనెట్ న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 01 :**
విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా పాటవాలను వెలికితీసేందుకు క్విజ్ పోటీలు ఎంతగానో దోహద పడతాయని బీసీ సంక్షేమ శాఖ సలహాదారులు వి.హనుమంతరావు అన్నారు. మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా రవీంద్ర భారతిలో రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు జితేందర్ ఆధ్వర్యం లో ఖైరతాబాద్ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు







ఇఫ్తాకర్ బాయ్ అధ్యక్షతన మహాత్మా గాంధీ జీవిత చరిత్ర పైన విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహిం చారు. పిసిసి వైస్ ప్రెసిడెంట్ అఫ్సర్ యూసుఫ్ జాహీ, పిసిసి జనరల్ సెక్రెటరీ ఆర్ లక్ష్మణ్ యా దవ్ లతో కలిసి ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమా నికి వి.హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు బహుమతులు అందజేసి మాట్లా డారు. మహాత్మా గాంధీ అహింస, సత్యం అనే మార్గాలతో భారత దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టి న గొప్ప మహనీయుడు అన్నా రు. అలాంటి గొప్ప వ్యక్తి జయం తి పురస్కరించుకొని విద్యార్థు లకు క్విజ్ పోటీలు నిర్వహించ డం అభినందనీయమని అన్నా రు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేతిరెడ్డి శకుం తల, సేవాదళ్ రాష్ట్ర, జిల్లా కమి టీ సభ్యులు పాల్గొన్నారు.

# బీజేపీ దివ్యాంగుల విభాగం జిల్లా కో-కన్వీనర్‌గా ముంత మల్లేష్ యాదవ్ నియామకం.

**నల్లగొండ , ట్రైనెట్ న్యూస్ అక్టోబర్ 1 :** బీజేపీ నల్గొండ దివ్యాంగుల విభాగం జిల్లా కో కన్వీనర్ గా డిండి మండలం కందుకూరు గ్రామానికి చెందిన ముంత మల్లేష్ యాదవ్ ను నియమిస్తూ ఉత్తరువు కాఫీ ని బీజేపీ దివ్యాంగుల జిల్లా కన్వీనర్ రాపోలు సంతోష్, దివ్యాంగుల విభాగం రాష్ట్ర కో కన్వీనర్ గోలి ప్రభాకర్ గారలు ముంత మల్లేష్ యాదవ్ కు అందచేశారు



ఈ సందర్భంగా గోలి ప్రభాకర్ మాట్లాడుతూ
రాష్ట్ర ప్రభుత్వం
గత ఎన్నికల ముందు దివ్యాంగులకు కాంగ్రెస్ మ్యానిఫెస్టో లో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేసారు ఈ విషయంలో బీజేపీ దివ్యాంగుల విభాగం ఆధ్వర్యంలో దశల వారీ ఉద్యమం చేపట్టనున్నట్టు తెలిపారు ఈ సందర్భంగా బీజేపీ నాయకులు పిండి పాపిరెడ్డి, దాసరి వెంకటయ్య.తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు ఈ బాధ్యత అప్పచెప్పిన రాపోలు సంతోష్ గారికి గోలి ప్రభాకర్ గారికి కృతజ్ఞతలు తెలియ చేసారు

# ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్

**దసరాకు రెండు డీఏలు**
**2500 కోట్లు ప్రభుత్వం పై అదనపు భారం**
**క్యాబినెట్ ఆమోదం**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 01:**
దసరా పండుగ సమీపిస్తున్న వేళ ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కారు శుభవార్త చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు 2024 నుంచి పెండింగ్లో ఉన్న డీఏల్లో రెండింటికి సీఎం రేవంత్రెడ్డి అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ ఆమోదం తెలిపింది.



డీఏల వల్ల రాష్ట్రప్రభుత్వంపై రూ.2,500 కోట్ల అదనపు భారం పడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కేబినెట్ భేటీ ముగిసిన తర్వాత మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ .. మంత్రి వర్గ నిర్ణయాలను మీడియా సమావేశంలో వివరించారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..





శుక్రవారం అక్టోబర్ 02, 2026
www.trinetnews.com


# వృద్ధుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**33 జిల్లాల్లో దశలవారీగా వృద్ధాశ్రమాలు**
**చేయూత పింఛన్ ద్వారా 15.60 లక్షల మందికి లబ్ధి**
**వృద్ధాప్యంలో ఆర్థిక భారం పడకుండా పది లక్షల వరకు నగదు రహిత వైద్యం**
**వృద్ధుల సంరక్షణ కోసం 1700 మందికి జెరియాట్రిక్ కేర్ వింగ్ లో శిక్షణ**
**30 డే కేర్ కేంద్రాల్లో ఉచిత సేవలు**
**ట్రిబ్యునళ్లలో కేసుల దాఖలు ప్రక్రియ సులభతరం**
**ట్రిబ్యునళ్లలో 2,505 భరణం కేసులు దాఖలు కాగా 1,346 కేసులు పరిష్కారం**
**సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,**





**రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 1:** వృద్ధుల గౌరవం, భద్రత, ఆరోగ్యం, ఆర్థిక భరోసాకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పష్టం చేశారు. వృద్ధులు తమ సమస్యలను సులభంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా ప్రతి జిల్లాలో ప్రత్యేక అధికారిని నియమించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వృద్ధుల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాల అమలు, వారి హక్కుల పరిరక్షణ, ఫిర్యాదుల పరిష్కారాన్ని జిల్లా స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం రవీంద్రభారతిలో రవీంద్ర భారతిలో తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగులు, వయో వృద్ధులు ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రస్థాయి కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ముఖ్య అతిథిగా అలాగే సహచర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ, ఐక్యరాజ్యసమితి 1990 డిసెంబర్ 14న తీర్మానం 45/106 ద్వారా అక్టోబర్ 1ను అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంగా ప్రకటించిందని గుర్తు చేశారు. వృద్ధుల సేవలను గుర్తించడం, వారి జీవనాన్ని ప్రభావితం చేస్తున్న సమస్యలపై సమాజంలో అవగాహన కల్పించడం ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశమన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 3.53 కోట్ల జనాభాలో 32.69 లక్షల మంది వృద్ధులు ఉన్నారని, వృద్ధుల సంక్షేమంపై అవగాహన పెంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 1 వరకు వారోత్సవాలు నిర్వహించారని, ఇందులో భాగంగా జిల్లాల వారీగా వివిధ అవగాహన, వైద్య, సామాజిక కార్యక్రమాలు చేపట్టారని మంత్రి తెలిపారు

తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయకుండా పిల్లల్లో బాధ్యత పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. తల్లిదండ్రుల పోషణ, సంరక్షణకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలను సమర్థంగా అమలు చేస్తూ వృద్ధులకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

### 30 డే కేర్ కేంద్రాల్లో ఉచిత సేవలులి

వృద్ధుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా 30 డే కేర్ కేంద్రాలను ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. ఆయా కేంద్రాల్లో పౌష్టికాహారం, వైద్య సేవలు, ఆటలు, వినోద కార్యక్రమాలను ఉచితంగా అందిస్తున్నారనీ వివరించారు. వృద్ధుల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు నిర్వహణ ట్రిబ్యునళ్లలో కేసుల దాఖలు ప్రక్రియను సులభతరం చేశారు. గత ఏడాది నిర్వహణ ట్రిబ్యునళ్లలో 2,505 భరణం కేసులు దాఖలు కాగా 1,346 కేసులు పరిష్కారమయ్యాయన్నారు. అప్పిలేట్ ట్రిబ్యునల్‌లో దాఖలైన 409 అప్పీళ్లలో 234 పరిష్కరించారనీ తెలిపారు.

తల్లిదండ్రులను నిరాదరించిన పిల్లల నుంచి ఆస్తిని తిరిగి తల్లిదండ్రుల పేరున బదలాయించేందుకు కలెక్టర్ల ఆధ్వర్యంలోని అథారిటీల వద్ద 209 కేసులు నమోదుకాగా 135 పరిష్కరించారనీ అప్పిలేట్ అథారిటీ వద్ద నమోదైన 18 అప్పీళ్లలో 15 పరిష్కరించడం జరిగిందని వివరించారులి

### 14567కు ఫోన్ చేస్తే చేయూత

వృద్ధులకు అత్యవసర సమయంలో సహాయం అందించేందుకు 14567 టోల్‌ఫ్రీ ఎల్డర్ లైన్ అందుబాటులో ఉందనీ మంత్రి తెలిపారు. వేధింపులు, నిరాదరణ, ఒంటరితనం, ఆశ్రయం వంటి సమస్యలపై వృద్ధులు ఈ సేవలను వినియోగించుకోవచ్చన్నారు. అవసరమైన సందర్భాల్లో క్షేత్రస్థాయిలో సహాయక బృందాలు స్పందించి వారికి అండగా నిలుస్తున్నాయన్నారు.

రాష్ట్రంలో సామాజిక భద్రతకు చేయూత పింఛన్లు కీలకంగా నిలుస్తున్నాయనీ అర్హులైన 15.60 లక్షల మంది వృద్ధులకు నెలకు రూ.2,016 చొప్పున పింఛన్‌లి అందిస్తూ ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. వృద్ధాప్యంలో ఎదురయ్యే తీవ్రమైన అనారోగ్య సమస్యలతో కుటుంబాలపై ఆర్థిక భారం పడకుండా ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షల వరకు నగదు రహిత వైద్య చికిత్సలి అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

నిరాదరణకు గురైన, నిరాశ్రయులైన వృద్ధులకు సురక్షితమైన ఆశ్రయం, దుస్తులు, పౌష్టికాహారం, ప్రాథమిక సౌకర్యాలు కల్పించేందుకు 33 జిల్లాల్లో దశలవారీగా వృద్ధాశ్రమాలను ఏర్పాటు చేస్తున్నమన్నారులి.

ప్రస్తుతం 10 వృద్ధాశ్రమాలు నిర్వహణలో ఉన్నాయన్నారు.

వృద్ధుల సంరక్షణలో నైపుణ్యం కలిగిన సిబ్బందిని తీర్చిదిద్దేందుకు 1,700 మందికి జెరియాట్రిక్ కేర్‌గివింగ్‌లో శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, వయోవృద్ధులు కాదు.. నవ సమాజ నిర్మితులు అని మంత్రి పొన్నం తెలిపారు. వయోవృద్ధుల అనుభవం, ఆలోచనలు సమాజ అభివృద్ధికి ఎంతో కీలకం అని మంత్రి అన్నారు. వయోవృద్ధులను సమాజానికి మార్గదర్శకులుగా, బ్రాండ్ అంబాసిడర్లుగా గౌరవించాలన్నారు. తల్లిదండ్రులకు సేవ చేసుకోవడం పూర్వజన్మ సుకృతం అని మంత్రి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలు వయోవృద్ధ తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వయోవృద్ధుల రక్షణ, గౌరవం, సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

అవసరమైతే చట్టాల్లో నిబంధనలు మార్చి అయినా వయోవృద్ధులకు రక్షణ కల్పిస్తాం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం సంక్షేమం, సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి వివరించారు. వయోవృద్ధులకు సీనియర్ సిటిజన్ బస్ పాస్‌లు ఇవ్వాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. ఆర్టీసీని తిరిగి గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులకు రూ.1,000 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని వివరించారు. సీసీఎస్ ,పీఎఫ్ తదితర బకాయిల చెల్లింపులు చేస్తున్నామన్నారు. రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల బకాయిల పరిష్కారంపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చించాం అన్నారు.

త్వరలోనే రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల చెల్లింపులకు కార్యాచరణ ప్రకటిస్తాం అని తెలిపారు. వయోవృద్ధుల అనుభవం కుటుంబ అభివృద్ధికి, ప్రభుత్వ అభివృద్ధికి ఉపయోగపడాలని మంత్రి పొన్నం సూచించారు

ఈ సందర్భంగా వృద్ధుల సంక్షేమం, సేవా కార్యక్రమాలకు విశేషంగా కృషి చేసిన పలువురు ప్రముఖులను మంత్రులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి విజేంద్ర బోయి, దివ్యాంగుల సంక్షేమ శాఖ సంచాలకులు సర్వేశ్వర్‌రెడ్డి, పలువురు అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, వృద్ధులు పాల్గొన్నారు.

# తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

**తిరుమల, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 01:**
**తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది.**

భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నారు. క్యూలైన్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరాయంగా అధికారులు పర్యవేక్షణ చేపట్టారు. పెరటాసి మాసంతో పాటు వరుస సెలవులు నేపథ్యంలో తిరుమలకు భక్తులు పోటెత్తారు. ఈ నేపథ్యంలో టీటీడీ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరాయంగా సేవలు అందిస్తోంది. వైకుంఠ క్యూ కాంప్లెక్స్ -1,2, నారాయణగిరి షెడ్లు, అక్టోపస్ సర్కిల్ వరకు బయట క్యూలైన్లలో భక్తులకు అందుతున్న సౌకర్యాలను వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో అనునిత్యం పర్యవేక్షిస్తూ భక్తులకు మెరుగైన సేవలు అందిస్తున్నారు. అన్న ప్రసాదం విభాగం, ఆరోగ్య విభాగం, శ్రీవారి సేవా విభాగం, విజిలెన్స్ సిబ్బంది క్యూలైన్లలో భక్తులకు అందుతున్న సౌకర్యాలను నిరంతరాయంగా పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు టీటీడీ ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో క్యూలైన్లలో మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ పరిశుభ్రతకు పెద్ద పీట వేస్తున్నారు. అదేవిధంగా చెత్త పేరుకుపోకుండా నిమిషాల వ్యవధిలో చెత్తను తొలగించి పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు పారిశుద్ధ్య సిబ్బంది విశేష కృషి చేస్తున్నారు.





కాగా, శ్రీవారి సేవకులు భక్తుల రద్దీ క్రమబద్ధీకరణకు, టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలను భక్తులకు నిరంతరాయంగా అందిస్తున్నారు. క్యూలైన్లలో భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా అన్న ప్రసాదాలు, టీ, కాఫీ, పాలు, మజ్జిగ, తాగునీరు పంపిణీ చేస్తున్నారు. అన్న ప్రసాద విభాగం సిబ్బంది అన్న ప్రసాదాలను ఎప్పటికప్పుడు వాహనాల్లో క్యూలైన్ల వద్దకు తరలించడం జరుగుతోంది.

టీటీడీ విజిలెన్స్ విభాగం ఎప్పటికప్పుడు భక్తుల రద్దీని అంచనా వేస్తూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా భక్తులు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు చర్యలు చేపడుతున్నారు.

అదేవిధంగా వైద్య విభాగం ఆధ్వర్యంలో మొబైల్ క్లీనిక్ నిరంతరాయంగా తిరుగుతూ అవసరమైన భక్తులకు వైద్య సహాయం అందించడం జరుగుతోంది. ఇదివరకే భక్తుల అధిక రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎక్కువ మంది సర్వదర్శనం భక్తులకు శ్రీవారి దర్శనం కల్పించేందుకు అక్టోబర్ 1వ తేదిన వీఐపీ బ్రేక్ దర్శనాలను కూడా టీటీడీ రద్దు చేసిన విషయం విదితమే. టీటీడీ అధికారులు, సిబ్బంది, దర్శన క్యూలైన్లను నిరంతరాయంగా పర్యవేక్షిస్తూ రాత్రింబవళ్లు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా శ్రమిస్తున్నారు.

# యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు రూ.2 కోట్ల చేయూతలి

**- విద్యకు చేసే సాయం తరతరాలకు ఉపయోగం: డిజిపి సి.వి.ఆనంద్**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ అక్టోబరు 1:**



యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ (యిప్స్) నిర్మాణానికి కార్పొరేట్ సంస్థలు, దాతలు ముందుకు రావడం అభినందనీయమని డిజిపి సి.వి. అన్నారు. విద్య కోసం అందించే సహాయం సమాజంపై శాశ్వత ప్రభావం చూపుతుందని, దాని ప్రయోజనాలు భవిష్యత్ తరాలకు కూడా అందుతాయని పేర్కొన్నారు.

మంచిరేవులలోని యిప్స్ అకడమిక్ బ్లాక్ నిర్మాణానికి ఎంవైకే లాటిక్రెట్ (ఎంవైకే ఫౌండేషన్) రూ.2 కోట్ల కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) లో భాగంగా ఈ విరాళాన్ని అందించింది. ఎంవైకే లాటిక్రెట్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, వైస్ చైర్మన్ మురళీ యాదమ గురువారం డిజిపి కార్యాలయంలో సి.వి. ఆనంద్‌కు రూ.2 కోట్ల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ పోలీసు సిబ్బంది పిల్లలతో పాటు సాధారణ ప్రజల పిల్లలకు నాణ్యమైన విద్య, మెరుగైన అవకాశాలు కల్పించడమే యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ లక్ష్యమన్నారు. విద్యా సంస్థల నిర్మాణానికి కార్పొరేట్ సంస్థలు, దాతలు, ఇతర భాగస్వాములు అందిస్తున్న సహకారం ప్రాజెక్టుకు మరింత బలాన్నిస్తుందని చెప్పారు.

విద్యారంగానికి ఇచ్చే విరాళం, చేయూత ఎప్పటికీ విలువైనదేనని, సమాజ అభివృద్ధికి దీర్ఘకాలిక ప్రయోజనాలను అందిస్తుందని డిజిపి పేర్కొన్నారు.

# ఏ రోగికీ చికిత్స ఆలస్యం అవకూడదు

**-ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 01:**



రక్తం అందుబాటులో లేక ఏ రోగికీ చికిత్స ఆలస్యం అవకూడదని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. ఆరోగ్యవంతులు క్రమం తప్పకుండా స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. జాతీయ వాలంటరీ బ్లడ్ డొనేషన్ డే సందర్భంగా డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, సనత్‌నగర్‌లో నిర్వహించిన మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపును జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదాతలను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రమాదాల్లో గాయపడిన వారు, ప్రసవ సమయంలో అత్యవసర పరిస్థితులు ఎదుర్కొనే తల్లులు, తలసేమియా చిన్నారులు, కేన్సర్ రోగులు, శస్త్రచికిత్స అవసరమైన వారికి రక్తం ఎంతో కీలకమని మంత్రి తెలిపారు. యువత, విద్యాసంస్థలు, పరిశ్రమలు, ఎన్జీవోలు, వివిధ సంస్థలు రెగ్యులర్‌గా బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహించాలని కోరారు. స్వచ్ఛంద రక్త దానానికి యువత ముందుకొస్తే,

అత్యవసర సమయంలో రక్తం కోసం కుటుంబాలు ఇబ్బందులు పడే పరిస్థితి ఉండదని మంత్రి పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన అవగాహన కార్యక్రమాలను, బ్లడ్ డొనేషన్ క్యాంపులను విస్తృతంగా నిర్వహించాలని అధికారులకు మంత్రి సూచించారు. మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించిన తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, డాక్టర్ ఎంసీఆర్ టిమ్స్ బృందాన్ని మంత్రి అభినందించారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. రక్తదానం ఒక ప్రాణాన్ని కాపాడే గొప్ప మానవతా కార్యక్రమమని మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు.

# హైదరాబాద్ సిటీ పోలీస్ పరిధిలో భారీ పునర్వ్యవస్థీకరణ

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 01:**




హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం భారీ స్థాయిలో పునర్వ్యవస్థీకరణ చేపట్టింది. పోలీస్ జోన్లు, డివిజన్లు, పోలీస్‌స్టేషన్ల పరిధులను పునర్వ్యవస్థీకరిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మొత్తం 76 ప్రాంతాలకు సంబంధించి పరిధుల్లో మార్పులు చేసింది. పరిపాలనా సౌలభ్యం, పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు పలు పోలీస్‌స్టేషన్ల పరిధులను ఇతర జోన్లు, డివిజన్లకు అధికారులు బదిలీ చేశారు. ముఖ్యంగా మార్కెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న పలు ప్రాంతాలను మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోకి తెచ్చారు.

శంషాబాద్ డివిజన్‌లోనూ పోలీస్‌స్టేషన్ల పరిధులను అధికారులు పునర్వ్యవస్థీకరించారు. ఆర్జీఐఏ పోలీస్‌స్టేషన్ పేరును శంషాబాద్ పోలీస్‌స్టేషన్‌గా మార్చడంతో పాటు మహేశ్వరం, శంషాబాద్, సైబరాబాద్ పరిధుల్లోనూ మార్పులు చేశారు. శంషాబాద్ డివిజన్‌లోని ఆర్జీఐఏ పీఎస్, శంషాబాద్ పీఎస్‌లను పునర్వ్యవస్థీకరించారు. అలాగే రాజేంద్రనగర్ పీఎస్ పరిధిలోని పలు ప్రాంతాల్లోనూ మార్పులు చేశారు. అబ్దుల్లాపూర్‌మెట్, మీర్‌పేట్ ప్రాంతాల పోలీస్ పరిధుల్లో మార్పులు జరిగాయి. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, సనత్‌నగర్ ప్రాంతాల్లోనూ పరిధుల పునర్విభజన జరిగింది. ట్రాఫిక్ పోలీస్ పరిధిలోనూ జోన్లు, డివిజన్లను పునర్వ్యవస్థీకరించారు. ఉమెన్ సేఫ్టీ వింగ్ పరిధిలోనూ కొత్తగా జోన్లు కేటాయించారు. జోనల్ సైబర్ సెల్ పరిధులనూ పునర్వ్యవస్థీకరించారు. ఈ మేరకు +.రా.వీం.చీశీ.84 ద్వారా పునర్వ్యవస్థీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

# బెర్లిన్‌లో తెలంగాణ లెజిస్లేచర్ ప్రతినిధులకు ఘన స్వాగతం

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 01 :** కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సీపీఏ ) ఆధ్వర్యంలో స్టడీ టూర్‌లో భాగంగా జర్మనీ రాజధాని బెర్లిన్ నగరానికి చేరుకున్న తెలంగాణ లెజిస్లేచర్ ప్రతినిధులకు బెర్లిన్ విమానాశ్రయంలో తెలంగాణ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ కుమార్ కు తెలంగాణ విద్యార్థులు పుష్పగుచ్ఛాలు అందజేసి సాదరంగా ఆహ్వానించారు. కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సీపీఏ ) ఆధ్వర్యంలో తెలంగాణ లెజిస్లేచర్ తరపున చేపట్టిన స్టడీ టూర్‌లో భాగంగా ప్రతినిధి బృందం నేడు బెర్లిన్ నగరానికి చేరుకుంది. ఈ పర్యటనలో భాగంగా పార్లమెంటరీ వ్యవస్థలు, శాసనసభల పనితీరు, ప్రజాస్వామ్య ప్రక్రియలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం వంటి వివిధ అంశాలపై అధ్యయనం చేయనున్నారు. అలాగే అక్కడి పార్లమెంటరీ వ్యవస్థలు, ప్రజాప్రతినిధుల విధులు, శాసన ప్రక్రియలకు సంబంధించిన అనేక అంశాలను పరిశీలించి, పరస్పర అనుభవాలను పంచుకోనున్నారు. అంతకుముందు.. బెర్లిన్ విమానాశ్రయంలో తెలంగాణకు చెందిన విద్యార్థులు, ప్రవాస తెలంగాణవాసులు ప్రతినిధి బృందానికి ఆత్మీయ స్వాగతం పలికారు.




edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136